

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



సంపుటి11 | సంచిక 99
శనివారం | 3 ఫిబ్రవరి 2018 | విజయవాడ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర ఋతువు, మాఘ మాసం, బహళ పక్ష తిథి : తదియ మ.2.29, పుబ్బ మ.3.12, వర్జ్యం రా.10.15 నుంచి 11.48 వరకు, రాహుకాలం: ఉ.9.00 నుంచి 10.30 వరకు; దుర్ముహూర్తం: ఉ.6.00 నుంచి 7.36 వరకు, సూర్యోదయం : ఉ.6.51 గం; సూర్యాస్తమయం: సా. 6.08 గం.

పునర్విభజన హుళక్కే!

ఇద్దరు చంద్రుల ఆశలపై కేంద్రం నీళ్లు





- పుకార్లకు తెర దించిన కేంద్రం • 2026 లోనే పరిశీలించాలని యోచన • రెండు రాష్ట్రాల్లోని అధికారపార్టీలోకి ఫిరాయించిన నేతలకు కళ్లెం • తెలుగు రాష్ట్రాల బీజేపీ కోర్ కమిటీలో అమిత్‌షా స్పష్టం • 2019 ఎన్నికలు ప్రస్తుత నియోజకవర్గాలవారీగానే జరుగుతాయని వెల్లడి • టీఆర్ఎస్, టీడీపీకి ఇబ్బందికర పరిస్థితి • పునర్విభజన వల్ల రాజకీయంగా పార్టీకి వచ్చే లాభనష్టాలపై ఆరా • తెలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలకే మేలు జరుగుతుందన్న నేతలు • లబోదిబోమంటున్న ఫిరాయింపుదారులు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలుగు రాష్ట్రాలలో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని ఇద్దరు 'చంద్రుల' ఆశలపై కేంద్ర ప్రభుత్వం నీళ్లు చల్లింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి నియోజకవర్గ పునర్విభజన జరుగుతుందని, రెండు తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాలు పెరుగుతాయని వస్తున్న పుకార్లపై బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా తెర దించారు. నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని రెండు రాష్ట్రాల్లోని అధికారపార్టీలోకి ఫిరాయించిన నేతలకు అమిత్‌షా కళ్లెం వేశారు. దీంతో 2019 ఎన్నికలు ప్రస్తుత నియోజకవర్గాలవారీగానే జరుగుతాయని, అందుకు సిద్ధమై ఎన్నికల యుద్ధంలో పాల్గొనాలని గురువారంనాడు జరిగిన తెలుగు రాష్ట్రాల బీజేపీ కోర్ కమిటీలో పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా స్పష్టం చేసినట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. 2019 ఎన్నికల్లో నియోజకవర్గ పునర్విభజన జరుగుతుందని అటు

మిగతా 6లో

'సూర్య' చైర్మన్‌తో లక్ష్మణ్ భేటీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: బడుగు నేత, సూర్యపత్రిక అధినేత నూకారపు సూర్యప్రకాశ్‌రావును బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు దాదాపు రెండు గంటల పాటు పలు అంశాలపై చర్చించారు. బడుగుల అభ్యున్నతితో పాటు రాజ్యాధికారంపై విస్తృతంగా చర్చించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బడుగు, బలహీనవర్గాలు కలిసికట్టుగా రాజ్యాధికారాన్ని సాధించే అంశంపై చర్చించారు.



ఏపీలో శాంసంగ్ గ్లోబల్ ఈ కామర్స్

- అమెజాన్, శాంసంగ్, బిల్‌మిలిండా గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులతో లోకేష్ సమావేశం • ఏపీలో ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని వినతి • విశాఖ, అండమాన్, సింగపూర్‌ను కలుపుతూ ఇంటర్నెట్ ల్యాండింగ్ పాయింట్ • భవిష్యత్‌లో క్లౌడ్ సర్వీసెస్, ఐఓటికు పెద్ద ఎత్తున డిమాండ్ • గడిచిన మూడు ఏళ్లలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి • ఎన్నారైలు ఏపీకి అంబాసడర్లుగా మారాలి • ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : అమెజాన్, శాంసంగ్, బిల్‌మిలిండా గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఏపీలో ఫుల్ ఫిల్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చెయ్యాలని కోరామని, విశాఖ, అండమాన్, సింగపూర్‌ను కలుపుతూ ఇంటర్నెట్ ల్యాండింగ్ పాయింట్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. భవిష్యత్‌లో క్లౌడ్ సర్వీసెస్, ఐఓటికు పెద్ద ఎత్తున డిమాండ్ పెరిగిందని ఆయన తెలిపారు. ఏపీలో శాంసంగ్ గ్లోబల్ ఈ కామర్స్ సెంటర్ ఏర్పాటు చేస్తామని లోకేష్ చెప్పారు. ఎన్నారైలు ఆంధ్రప్రదేశ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. అమెరికా పర్యటనలో ఉన్న

మిగతా 6లో

సకల జన శ్రేయస్సే బడ్జెట్ లక్ష్యం



- వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఆరోగ్య బీమా • అతిపెద్ద జాతీయ ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేస్తున్నాం • ఎంపిక చేసిన ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ అందుబాటు • ఇది పూర్తిగా నగదు రహిత పథకం • ఏ నమూనాలో నిర్వహించాలా అనేది పరిశీలిస్తున్నాం • వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి తీసుకొస్తాం • 10 కోట్ల కుటుంబాలకు దీని వల్ల ప్రయోజనం • కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ

న్యూఢిల్లీ: బడ్జెట్‌లో ప్రకటించిన ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ ఆరోగ్య బీమా పథకాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేస్తామని, సకల జన శ్రేయస్సే బడ్జెట్ లక్ష్యమని కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరోగ్య బీమా అమలుకు సంబంధించిన విషయాలు వెల్లడించారు. ఈ పథకం రాష్ట్రాల్లోని పలు ఆసుపత్రులు, ఎంపిక చేసిన ప్రైవేటు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. ఇది నగదు రహిత పథకమని ఆయన పేర్కొన్నారు. ట్రస్టు నమూనాలో నడపాలా? బీమా నమూనాలో నిర్వహించాలా అనేది పరిశీలిస్తున్నామని, పథకం తీరు తెన్నులపై పూర్తి స్థాయిలో కసరత్తు చేశాక వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి తీసుకొస్తామని జైట్లీ వెల్లడించారు. పేదల కోసం ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకాన్ని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. 10కోట్ల కుటుంబాలకు దీని వల్ల

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్



మరోమారు తెరపైకి బోఫోర్స్

- సుప్రీం కోర్టును ఆశ్రయించిన సీబీఐ • ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులపై సవాల్ • 12 ఏళ్ల జాప్యం తరువాత బోఫోర్స్ కేసుపై అప్పీలు • అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ విముఖత • ఈ కేసులో హిందుజా సోదరులపై 1990లో ఎఫ్ఐఆర్ నమోదు

జాగ్రత్తగా ఉండండి

- రాజస్థాన్ ఫలితాలపై మంత్రులకు హెచ్చరిక • రాష్ట్ర విభజన అన్యాయంగా జరిగిందని విమర్శ • రెండు రాష్ట్రాలకు సమన్యాయం చేయాలని కోరా • ఏపీని ఆదుకోవడానికి కేంద్రం ఏం ఇచ్చింది • పరిపాలన నచ్చకపోతే ప్రజలు తిరస్కరిస్తారు • సమన్వయ కమిటీ సమావేశంలో చంద్రబాబు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజస్తాన్‌లో మూడు బీజేపీ సిట్టింగ్ సీట్లను కాంగ్రెస్ గెలుచుకుందని, మనం కూడా జాగ్రత్తగా ఉండకపోతే ఇబ్బందులు తప్పవని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎవ్వరూ ధీమాకు పోవద్దని సూచించారు. శుక్రవారం చంద్రబాబు నివాసంలో సమన్వయ కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్ర విభజన అన్యాయంగా జరిగిందన్నారు. విభజన సమయంలో కేసీఆర్ స్పష్టంగా తన అభిప్రాయం చెప్పారని, తాను మాత్రం రెండు రాష్ట్రాలకు సమన్యాయం చేయాలని కోరానని గుర్తు చేశారు. విభజన విషయంలో జగన్ స్పష్టమైన వైఖరి చెప్పకుండా తప్పించుకున్నారని చంద్రబాబు విమర్శించారు. విభజన సమయంలో బీజేపీ ముఖ్య నేతలందరిని కలిశానన్నారు. తనతో చర్చించారే


మిగతా 6లో



కాస్‌గంజ్ అల్లర్లపై రాజ్యసభలో రభస

- కాస్‌గంజ్‌లో జరిగిన హింసపై దుమారం • పోలీసుల సహకారంతో అల్పసంఖ్యాక వర్గీయులపై దాడులు • ఎస్పీ సభ్యుడు రామ్‌గోపాల్ యాదవ్ తీవ్ర విమర్శలు • కాస్‌గంజ్ వ్యవహారంపై నోటీసులు ఇవ్వాలన్న కురియన్ • ఢిల్లీలో సీలింగ్ డ్రైవ్‌పై ఆప్ సభ్యుల నిరసన

అంతే ఇంతే!



ఆయనకు మనం నచ్చాలంటే అమరావతి, పోలవరం పూర్తి చేయాలంటున్నాడు

దేశం దృష్టి మేడారంపై పడాలి

సమ్మక్క-సారక్కలను దర్శించుకున్న వెంకయ్యనాయుడు



- పూర్వీకుల ఆచారాలను కొనసాగించాలి • వనదేవతల మార్గంలో నడుచుకుందాం • ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భారీగా వస్తున్న జనం • ఏర్పాట్ల తీరు పట్ల ఉపరాష్ట్రపతి వెంకయ్య హర్షం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : ఆదివాసీ కుంభమేళ మేడారం జాతరకు చేసిన ఏర్పాట్ల తీరు పట్ల ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మేడారంలోని సమ్మక్క-సారక్కలను దర్శించుకున్నారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ జాతరకు రావడం సంతోషంగా ఉందన్నారు. మేడారానికి వచ్చి అవతార మూర్తులను దర్శించకోవడం గౌరవంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆది, వేద కాలం నుంచి వస్తున్న ఆచారాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం జాతరపై యావత్ దేశం దృష్టి పడాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. మేడారానికి రావడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు వెంకయ్య చెప్పారు. ఇంత పెద్ద ఎత్తున జనసమీకరణ చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందన్నారు. తెలంగాణ, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భారీ స్థాయిలో జనం జాతరకు వస్తున్న తీరు అద్భుతమన్నారు. తెలంగాణ ప్రభుత్వం జాతర కోసం ఏర్పాట్ల పట్ల సంతోషంగా ఫీలవుతున్నట్లు ఆయన తెలిపారు. 1986లో మేడారం జాతరను రాష్ట్ర పండుగా ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. జాతరకు వచ్చిన జనం తమ భక్తిని ప్రదర్శిస్తున్న తీరు ఆకట్టుకున్నదని ఆయన అన్నారు. కొన్ని పండుగలకు ప్రజలు గుర్తింపు ఇస్తారని, కొన్ని ఉత్సవాలకు రాష్ట్రాలు గుర్తింపు ఇస్తాయని, మేడారం వన జాతరకు కేంద్ర ప్రభుత్వ గుర్తింపు రావాల్సి ఉందన్నారు. జాతరలు, పండుగలు నిర్వహించి, సన్మార్గంలో ముందుకు వెళ్లడం మంచిదన్నారు. పూర్వీకులు ఏర్పాటు చేసిన ఆచారాలను కొనసాగించడం

మిగతా 6లో



మెట్రో ఇక డౌటే!

- బడ్జెట్‌లో కేంద్రం కేటాయింపులు నిల్ • విభజన చట్టం హామీకే ఎసరు • గతంలో కేటాయించిన రూ.300 కోట్లు హుష్ కాకి • రాష్ట్ర ప్రభుత్వంపై మోయలేని భారం • ఇక పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ దిశగా అడుగులు • అమరావతికి రైల్వే ట్రాక్ ఊసే లేదు • సర్క్యూట్ రైళ్లు ఎటుపోయాయో • ఎయిర్‌పోర్టు శాశ్వత టెర్మినల్‌కు విదల్చని నిధులు

పోరాటానికి సమయం ఆసన్నమైంది : టీడీపీ ఎంపీ టీజీ వెంకటేష్



న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : బీజేపీపై టీడీపీ ఎంపీ టీజీ వెంకటేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్రంలో బీజేపీకి సొంతంగా మెజార్టీ ఉందన్న పొగరుతో ఇలా వ్యవహరిస్తోందని విమర్శించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబును ఎవరూ తక్కువ అంచనావేయొద్దన్నారు. బీజేపీపై టీడీపీ అంచెలంచెలుగా పోరాటం చేస్తుందని, పోరాటాల్లో చివరి అస్త్రంగా తెగదెంపులు ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇన్నాళ్లు స్నేహంగా ఉన్నామని తెలిపారు. ఆదివారం జరుగనున్న పార్లమెంటరీ పార్టీ సమావేశం అనంతరం తమ కార్యాచర్యణను చంద్రబాబు ప్రకటిస్తారని టీజీ తెలిపారు. హోదా అడిగితే ప్రత్యేక ప్యాకేజీ అన్నారు కానీ దానిపై కూడా స్పష్టత లేదన్నారు. మరోసారి తాము ప్రత్యేక హోదా కోసం పోరాటం చేస్తామని టీజీ అన్నారు. ఇప్పటికే నాలుగేళ్లయిందని, ఇక సహించేది లేదన్నారు. హామీలు అమలు చేసేది బీజేపీనే అని చెప్పడానికి తాము వెనకాడబోమని ఆయన వ్యాఖ్యానించారు. ఇక పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జీఎస్టీ అమలు చేసిన దేశాల్లో ప్రభుత్వాలు కూలిపోయాయని గుర్తుచేశారు. గతంలో చంద్రబాబు దేశ రాజకీయాల్లో చక్రం తిప్పారని, మళ్లీ ఆ రోజులు వస్తాయని ఎంపీ టీజీ ధీమా వ్యక్తం చేశారు. హోదా ఇస్తే బీజేపీతో కలుస్తామన్న జగన్ వ్యాఖ్యల వల్లే కేంద్రం నుంచి రాష్ట్రానికి సహకారం అందడం లేదని ఆరోపించారు.

మిత్రబంధం తెగతెంపులేనా?

- నాలుగేళ్లు సమయమిచ్చినా న్యాయం చేయరా ?
- కేంద్రంపై మండిపడుతున్న ప్రజా ప్రతినిధులు
- నేడు చంద్రబాబుతో టీడీపీ ఎంపీల భేటీ
- ఇక ఒంటరి పోరు దిశగానే అడుగులు

(అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : 'నవ్యాంధ్రలో అధికార పార్టీ బీజేపీతో మిత్రబంధం తెగతెంపులు చేసుకునే దిశగానే అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే టీడీపీ ఎంపీలు బహిరంగంగా పొత్తు ధర్మంపై వ్యాఖ్యలు చేసినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రం కేంద్రంపై ఒత్తిడి తీసుకువద్దామని వారిని వారిస్తున్నా లోపల మాత్రం రగిలిపోతున్నారు. ఇన్నాళ్లు మౌనంగా ఉన్నా కేంద్రం తమకు అన్యాయం చేయడంపై ఆవేదన చెందుతున్నారు. మరోవైపు బీజేపీ నేతలతో పార్టీ జాతీయ అధ్యక్షులు అమిత్‌షా నిర్వహించిన సమావేశంలో కూడా టీడీపీ ఎంపీల అసంతృప్తి గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదని చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన పలు సంఘటనలు కూడా పొత్తుపై నమ్మకం సడలుతున్నట్లు కనిపిస్తోంది. బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయంపై ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంపీలతో ఓ సమావేశాన్ని ఏర్పాటు చేసిన అందులో చర్చించేందుకు సిద్ధమయ్యారు...' కేంద్ర ప్రభుత్వం ప్రవేశ ెపెట్టిన 2018-19 బడ్జెట్‌పై తెలుగు రాష్ట్రాల నేతల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలపై కేంద్రం వరాలు కురిపిస్తుందనకుంటే చివరికి తీవ్ర నిరాశే మిగిల్చింది. టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు బడ్జెట్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం జరిగే ప్రత్యేక భేటీలో తదుపరి కార్యాచరణ నిర్ణయిస్తామని ఆయన చెప్పారు. బడ్జెట్‌లో ఏపీకి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. జాతీయప్రాజెక్టు పోలవరం ప్రస్తావనే లేకపోవడం దారుణమన్నారు. అడిగినదానికి, ఇచ్చినదానికి పొంతనే లేదని ఎంపీ చెప్పుకొచ్చారు. గత నాలుగేళ్లుగా మిత్రధర్మాన్ని పాటిస్తున్నామనీ ఈ విషయం అందరికీ తెలుసు. మిత్రపక్ష ధర్మంతోనే ఇన్నిరోజులు పోరాడామని, ఆరోజు ఇచ్చినటువంటి హామీలుగానీ, ప్రజల సమస్యల మనోభావాలు తెలుసుకుని ఇదే ఎన్డీఏలో ఉన్నటువంటి నాయకులందరూ కూడా హామీలిచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఆ ధర్మాన్ని గుర్తించి ఇవాళ కలిసికట్టుగా పోరాడుతున్నాం కాబట్టి శాంతియుతంగా రెండు పార్టీలు కలిసి మాట్లాడాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చర్చలద్వారా సమస్యలు పరిష్కరించాలని నాలుగేళ్లుగా సమయమిచ్చామని, అయితే ప్రతీ సమస్యకు ఏదో ఒక కారణం చెబుతుంటే ఆ కారణాలన్నింటికీ తిరిగి కౌంటర్లిచ్చుకుంటూ నాలుగేళ్లుగా చేస్తున్న పోరాటాలకు ఇవాళ ప్రధానంగా ఉన్నటువంటి అంశాలు ఇంకా మిగిలిపోయాయని టీడీపీ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏపీని పట్టించుకోకపోతే ఎలా?...

చాలాసార్లు తాము కేంద్ర మంత్రులతో భేటీ అయ్యామని, చంద్రబాబు నాయుడు చాలా సార్లు ఢిల్లీకి వచ్చారు. అయినప్పటికీ ఏపీ గురించి పట్టించుకోకపోతే ఎలా?. విశాఖ రైల్వేజోన్, పోలవరం, రాష్ట్ర రాజధానికి ఆర్థిక సాయం, రెవెన్యూ డెఫిసెట్ మొదటి ఏడాది నుంచీ పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఇటువంటి ప్రధాన అంశాలపైన ఈ రోజు వరకూ సరైన నిర్ణయం తీసుకోకపోతే ప్రజలు ఏ రకంగా నిరాశపడతారో అన్నది ఇవాళ మనందరమూ చూస్తూనే ఉన్నాం అని ఆయన చెప్పుకొచ్చారు.

రాజీనామాకు సైతం నేతల సిద్ధం...

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూస్తుంటే చాలా బాధేస్తోంది. ఎక్కడా న్యాయం జరగలేదు. పోలవరం కేంద్ర ప్రాజెక్టు అయినప్పటికీ బాధ్యత తీసుకుని



డబ్బులు కేటాయించలేదు. అసలు కేంద్రం ఏం నిర్ణయాలు తీసుకుంటోందో అర్థం కావట్లేదు. కొత్త రాజధానిని ఏ రాష్ట్రమూ నిర్మించడం లేదని, లోటు బడ్జెట్‌తో రాష్ట్ర పాలనను ప్రారంభించామని, దేశంలో ఏపీ తప్ప లోటు బడ్జెట్ ఏ రాష్ట్రంలోనూ లేదని టీడీపీ ఎంపీలు వాపోతున్నారు. ఏపీ విభజన తరువాత నష్టపోయిందని, వెనకబడి ఉన్న ఈ రాష్ట్రంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రత్యేకంగా ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రంపై ఎంతైనా ఉందని చెబుతున్నారు. చంద్రబాబు నాయుడు ఏ నిర్ణయం తీసుకున్నా ఆయన వెనకే ఉంటామని, అవసరమైతే రాజీనామా చేయమన్నా చేస్తామని టీడీపీ ఎంపీలు తేల్చిచెబుతున్నారు. మొత్తానికి చూస్తే ఆదివారం జరగనున్న ప్రత్యేక భేటీలో అసలు కేంద్రంతో ఉండాలా? విడిపోవాలా? లేకుంటే మరో దారేమైనా చూసుకోవాలా? అనేది టీడీపీ తేల్చేయనుందని స్పష్టంగా అర్థమవుతోంది. అయితే ఆదివారం జరగనున్న సమావేశంపై నేతల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

ఇమిగ్రేషన్‌కు రాజముద్ర



- అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు నుంచి విదేశీయానం
- కాంపిటెంట్ అధికారిగా గజరావు భూపాల్ నియామకం
- సిబ్బందిని ఎంత త్వరగా భర్తీ చేస్తే అంత త్వరగా విమానం
- ఇమిగ్రేషన్ సివిల్ పనులు పూర్తి, ఎలక్ట్రికల్ వర్క్స్ బ్యాలెన్స్

(అమరావతి-సూర్య ప్రత్యేక ప్రతినిధి) : నవ్యాంధ్ర అమరావతి రాజధానికి రాచఠీవిగా నిలుస్తున్న విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం ఇమిగ్రేషన్ హోదాకు రాజముద్ర పడింది. కేంద్ర మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ వెలురించిన నేపథ్యంలో, రాష్ట్ర హోం మంత్రిత్వ శాఖ ద్వారా గజిట్ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం వెలువరించింది. ఇమ్మిగ్రేషన్ కాంపిటెంట్ అధికారిగా డీసీపీ-1 గజరావు భూపాల్ వ్యవహరించనున్నారు.

ఇమ్మిగ్రేషన్‌కు రాజముద్ర పడటంతో ఇమిగ్రేషన్ హోదాకు అధికారిక ముద్ర పడింది. విజయవాడ ఎయిర్‌పోర్టు ఇమిగ్రేషన్ స్థాయిని అందుకుంది. ఎయిర్‌పోర్టు కేంద్రంగా పనిచేయనున్న ఇమిగ్రేషన్‌కు కాంపిటెంట్ అధికారిని నియమించిన సందర్భంలో సిబ్బందిని తక్షణం నియమించాల్సి ఉంది.

ఇంతకు ముందు కేంద్ర ఇమిగ్రేషన్ ఉన్నతాధికారులు విజయవాడ వచ్చి ఎయిర్‌పోర్టును పరిశీలించిన తర్వాత అప్పటి డీజీపీ ఎన్.సాంబశివరావును కలిశారు. అప్పుడు ఆయన 55 మంది సిబ్బందిని కేటాయిస్తామని, వారికి శిక్షణ కల్పిస్తామని చెప్పారు. ప్రస్తుతం రాజముద్ర పడిన నేపథ్యంలో, తక్షణం సిబ్బందిని భర్తీ చేయాల్సి ఉంది. మరోవైపు అంతర్జాతీయ టెర్మినల్ బిల్డింగ్ పనులు పూర్తయ్యాయి. ఇమిగ్రేషన్ శాఖకు సంబంధించి సివిల్ నిర్మాణాలన్నీ పూర్తయ్యాయి. ఎలక్ట్రికల్ వర్క్ జరుగుతోంది. ఢిల్లీ నుంచి ఎలక్ట్రానిక్ పరికరాలు, యూపీఎస్‌లు వచ్చాయి. వీటిని బిగించాల్సి ఉంది. ఈ ఏర్పాటంతా ఎంత త్వరగా జరిగితే అంత త్వరగా అంతర్జాతీయ విమానాలు ప్రారంభించటానికి అవకాశం ఉంటుంది.


ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానయాన సంస్థ ఇప్పటికే అంతర్జాతీయ సర్వీసును నడపటానికి ముందుకు వచ్చింది. విజయవాడ నుంచి ముంబాయికి అక్కడి నుంచి దుబాయి, షార్జాలకు వెళ్ళి తిరిగి ముంబాయి, ఆ తర్వాత విజయవాడ వచ్చేలా రూట్‌మ్యాప్‌ను నిర్దేశించుకోవటం జరిగింది. ఇంకా ఇమిగ్రేషన్ ఏర్పాటు కాకపోవటం వల్ల ప్రస్తుతానికి పక్షం రోజుల నుంచి ముంబాయికి మాత్రమే విమాన సర్వీసులు నడువుతోంది. ఎంతత్వరగా సిబ్బంది ఏర్పాటు జరిగితే అంత త్వరగా అంతర్జాతీయ సర్వీసులు ప్రారంభించటం సాధ్యమౌతుంది. రాష్ట్ర ప్రభుత్వం సింగపూర్‌కు విమాన సర్వీసును నడపాలన్న ఉద్దేశంతో ఉంది. దీనికోసం ఆ దేశ విమానయాన సంస్థతో సంప్రదింపులు చేస్తోంది. ఇమిగ్రేషన్ ఏర్పాటుతోటే కస్టమ్స్‌కు కూడా లైన్ క్లియర్ అవుతోంది. కస్టమ్స్ కూడా ఇక్కడ నుంచి పనిచేయటానికి సర్వంసిద్ధంగా ఉన్నట్టు సమాచారం. రెండు వారాల్లో దీనికి సంబంధించి కూడా తీపి క బురు వచ్చే అవకాశం ఉంది.

ప్రధాని మట్టి ఇచ్చినప్పుడే మేల్కోవాలని చెప్పా



విజయవాడ, సూర్య బ్యూరో : బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని ఏపీ కాంగ్రెస్ చీఫ్ రఘువీరా రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బడ్జెట్‌లో ప్రత్యేక హోదా, రాజధాని, పోలవరానికి నిధులు, రైల్వేజోన్, రెవెన్యూ లోటుభర్తీ ప్రస్తావన లేదని మండిపడ్డారు. బీజేపీతో పాటు టీడీపీ, వైసీపీలు కూడా నైతిక బాధ్యత వహించాలని రఘువీరా డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా చీల్చారని ఇంకెన్నాళ్లు చెబుతారని ఆయన ప్రశ్నించారు. ప్రధాని మోదీ మట్టి ఇచ్చినప్పుడే ప్రభుత్వం మేల్కోవాలని ఆనాడు చెబితే వినలేదని రఘువీరా అన్నారు. టీడీపీ, వైసీపీల బలహీనతలే ఏపీకి శాపంగా మారాయని, ఏపీ ఎంపీలు తక్షణం రాజీనామా చేయాలని రఘువీరా రెడ్డి డిమాండ్ చేశారు.

అరకొర అంశాలతో అస్పష్ట బడ్జెట్ ఇది



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అరకొర అంశాలతో అసంపూర్తిగా, అస్పష్టంగా ఉందని టీఆర్ఎస్ ఎంపీ వినోద్‌కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశ ప్రజల ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన ఆయూష్మన్ పథాకానికి విధివిధానలపై కనీస వివరణ కూడా లేదన్నారు. దేశం అంటే రాష్ట్రాల సముదాయమని అన్న వినోద్‌కుమార్, ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వాలను ఎందుకు సంప్రదించలేదంటూ ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా సుమారు 40శాతం మందికి కేవలం రూ.2 వేల కోట్లతో చికిత్స ఎలా అందిస్తారో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ మోడల్‌లో స్కీమ్ ప్రధానంగా రూపొందితే పాలసీదారులు పెరిగేకొద్దీ ప్రీమియం తగ్గుతుందన్న వినోద్‌కుమార్ అన్నారు. కేవలం రూ.2వేల కోట్ల ప్రారంభ నిధితో ఈ ప్రతిష్టాత్మక పథకాన్ని ఎలా చేపడతారంటూ ప్రశ్నించారు. అలాగే వరి తదితర ఖరీఫ్ పంటలకు ఉత్పత్తి వ్యయం కన్నా 50 శాతం అధికంగా మద్దతు ధర కల్పిస్తామని బడ్జెట్‌లో చెప్పిన కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ, ఎలా కల్పిస్తారన్న దానిపైస్పష్టత ఇవలేదని విమర్శించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.11 లక్షల కోట్లు పంట రుణాలు ఇస్తామని వెల్లడించిన జైట్లీ, విధి విధానాలు ప్రకటించడంలో మాత్రం విఫలమయ్యారని మండిపడ్డారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీ, టీఆర్ఎస్‌లకు బుద్ధిచెప్పనున్న ప్రజలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణలో కాంగ్రెస్ కంటే బీజేపీ కే ఎక్కువ విజయావకాశాలున్నాయన్న జాతీయాధ్యక్షుడు అమిత్ షా వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయమని ఏఐసీసీ కార్యదర్శి వీ.హన్మంతరావు విమర్శించారు. ఢిల్లీ నాయకులు వచ్చి ముందు టీఆర్ఎస్ సర్కార్ ను పొగడకుండా ఉండేలా అమిత్‌షా చర్యలు తీసుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు భవిష్యత్తే లేదని కవితమ్మ అంటున్నారని, ఇదంతా చూస్తుంటే, నవ్వాల్లో ఏడువాలో అర్థంకావడంలేదన్నారు.

ఉపాధి పనులు భేష్

- క్షేత్ర స్థాయిలో కేంద్ర బృందం పర్యటన
- రాష్ట్ర ప్రభుత్వానికి ప్రశంసలు
- డీఆర్డీఓలు, కేంద్ర బృందంతో మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్రంలో ఉపాధి హామీ అమలు ప్రశంసనీయంగా ఉందని... హరితహారం, వైకుంఠదామాల నిర్మాణాల్లో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని కేంద్ర అధికారుల బృందం ప్రశంసించింది. వికారాబాద్, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో జరుగుతున్న ఉపాధి పనులను బుధ, గురువారాల్లో పరిశీలించిన కేంద్ర బృందం... క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేసింది. టీ సిపార్డులో డీఆర్డీఓలు, కేంద్ర బృందం సభ్యులతో ఉపాధి హామీ పథకం అమలుపై శుక్రవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉపాధి హామీని పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామని... ఉపాధి కోరిన ప్రతి కూలీకి పని కల్పిస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఉపాధి నిధులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం కూడా డబ్బును వెచ్చిస్తూ హరితహారం కార్యక్రమాన్ని గత మూడేళ్లుగా విజయవంతంగా ముందుకు తీసుకుపోతుందన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామంలోనూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో నర్సరీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతో పాటు... అందరినీ అభివృద్ధిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో కొత్తగా పంచాయతీరాజ్ చట్టానికి రూపకల్పన చేస్తున్నామన్నారు. ఉపాధి హామీ కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి అపరాజిత సారంగి మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలోని మూడు మండలాలతో పాటు వికారాబాద్, కామారెడ్డి జిల్లాల్లోనూ రెండు రోజుల పాటు తొమ్మిది మంది సభ్యుల కేంద్ర బృందం ఉపాధి హామీ పనులను పరిశీలించడం జరిగిందన్నారు. ప్రధానంగా వైకుంఠదామాలు, క్యాటిల్ షెడ్ల నిర్మాణంలో రాష్ట్రం పనితీరు ఆదర్శంగా ఉందని ప్రశంసించారు. హరితహారం ద్వారా మొక్కలు నాటడంతో పాటు...వాటి సంరక్షణకోసం కూడా ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. అలాగే ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో వర్క్ బోర్డుల ఏర్పాటు, జాబ్ కార్డుల నమోదు లాంటి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఉపాధి హామీని మరింత పెద్ద ఎత్తున ముందుకు తీసుకుపోవాలని కోరారు. సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్, డీఆర్డీఓలు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్...

మంత్రి జూపల్లి కృష్ణారావును రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ రాజేశం గౌడ్, సభ్యుడు చెన్నయ్యలు సచివాలయంలో కలిశారు. ఈ నెల 11న రవీంద్రభారతిలో జరుగనున్న ఫైనాన్స్ కమిషన్ పరిచయ, సన్మాన కార్యక్రమానికి మంత్రిని ఆహ్వానించారు.

నేతల అభిప్రాయ సేకరణతో కుంతియా బిజీ.. బిజీ

- ముగిసిన రెండు రోజుల పర్యటన
- రెండు రోజుల పాటు పార్టీ ముఖ్య నేతలతో వరుస భేటీలు
- రెండు రోజుల్లో 50 మంది నేతతో సమావేశమైన కుంతియా
- నేతల అభిప్రాయాలను అధిష్ఠానానికి దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణలో రెండు రోజులపాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి ఆర్సీ కుంతియా పర్యటన ముగిసింది. పార్టీ ముఖ్యనేతలతోపాటు, కలిసి వచ్చే ప్రజాసంఘాల నేతలతో ఆయన సమావేశమై సమాలోచనలు చేశారు. రానున్నా ఎన్నికల్లో విపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకురావాలని భావిస్తోన్న కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం, గుజరాత్ తరహాలో దళిత, బీసీ ప్రజా సంఘాలను కూడా కలుపుకువెళ్లాలని భావిస్తోంది. దానిలో భాగంగానే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగతో కుంతియా సమాలోచనలు చేసినట్లుగా తెలుస్తోంది. మహాకూటమి ఏర్పాటుకు ఒకవైపు ప్రయత్నాలు చేస్తూనే, మరొకవైపు పార్టీని మరింత పటిష్టం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పార్టీ ముఖ్యనేతలతో కుంతియా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పార్టీ కీలకనేతల అభిప్రాయాలను తెలుసుకున్న ఆయన, వాటన్నింటినీ క్రోడికరించి అధిష్టానానికి నివేదికను అందజేయనున్నట్లు సమాచారం.



కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనేతల మధ్య సమన్వయం, భవిష్యత్తు కార్యచరణపై చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ కీలకనేతలంతా ఏకతాటిపైకి వచ్చి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.

సీబీఐ కోర్టుకు హాజరైన జగన్




హైదరాబాద్, సూర్య ప్రత్యేక ప్రతినిధి : అక్రమాస్తుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ అధినేత జగన్ శుక్రవారం సీబీఐ కోర్టుకు హాజరయ్యారు. ప్రతి శుక్రవారం కోర్టుకు హాజరుకావాలని జగన్‌ను సీబీఐ కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాల ప్రకారం జగన్ ప్రతి శుక్రవారం కోర్టుకు హాజరవుతున్నారు. ఈ కేసులో జగన్‌తో పాటుగా వైసీపీ నేత విజయ్ సాయిరెడ్డి విచారణ ఎదుర్కొంటున్నారు. జగన్ సంస్థల్లో రాంకీ పెట్టుబడులకు సంబంధించిన చార్జిషీట్‌లో తన పేరును తొలగించాలని విజయసాయిరెడ్డి దాఖలు చేసుకున్న డిశ్చార్జ్ పిటిషన్‌పై ఆయన తరపు న్యాయవాది శ్రీరామ్ జనవరి 20న కోర్టులో వాదనలు వినిపించారు. జనవరి 26 వతేది రిపబ్లిక్ డే సందర్భంగా కోర్టుకు సెలవుకు కావడంతో జగన్ కోర్టుకు రాలేదు. తిరిగి ఈ రోజు కోర్టుకు హాజరయ్యారు. ప్రస్తుతం జగన్ ప్రజాసంకల్ప యాత్ర పేరుతో ఏపీలో పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పాదయాత్ర నెల్లూరు జిల్లాలో పాదయాత్ర కొనసాగుతోంది. నెల్లూరు జిల్లాలో 77వ రోజు పొదలకూరు నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. సీబీఐ కోర్టుకు హాజరుకావాల్సిఉన్నందున పాదయాత్రకు జగన్ విరామం ప్రకటించారు. తిరిగి శనివారం మరుపూరు నుంచి ప్రారంభిస్తారు.

బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయింపులు బాగున్నాయి



విశాఖపట్నం,సూర్యప్రతినిధి: ఈ ఏడాది మత్స్య, పాడి పరిశ్రమ కోసం మరో 10 వేల కోట్లు అదనంగా కేటాయించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై టీడీపీ నేతలు మండిపడుతోన్న విషయం తెలిసిందే. ఈ విషయంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ భార్య, హెరిటేజ్ పుడ్స్ ఈడీ నారా బ్రాహ్మణి స్పందించారు. శుక్రవారం విశాఖపట్నంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మీడియాతో మాట్లాడుతూ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయింపులు బాగున్నాయని కితాబిచ్చారు. ఆక్వా, మత్స్య, పాడి పరిశ్రమలకు పెద్ద పీట వేయడం శుభ పరిణామమని తెలిపారు. కిసాన్ కార్డులు వ్యవసాయదారులకే కాకుండా ఆక్వా, మత్స్య, పాడి పరిశ్రమలకు ఇవ్వడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. అలాగే, ఈ ఏడాది మత్స్య, పాడి పరిశ్రమ కోసం మరో 10 వేల కోట్లు అదనంగా కేటాయించారని చెప్పారు.

టీఆర్ఎస్ పాలనలో మహిళలకు రక్షణ కరవు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః మహిళలపై అత్యా చారాలకు పాల్పడే వారికి జైలు శిక్ష కాదు.. ఉరిశిక్ష వేయాలని మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో మహిళలకు రక్షణ కల్పించ డంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో నిత్యం ఏదో ఒక చోట హింసాత్మక ఘటన లు వెలుగు చూడటం సర్వ సాధారణమైందన్నారు. కొండాపూర్‌లో ఓ మహి ళను హతమార్చి ముక్కలు ముక్కలుగా చేసి గోనె సంచిలో కుక్కి రోడ్డుపై పడేసి న ఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. నేరాలను అరికట్టేందుకు పోలీసు యంత్రాంగాన్ని పటిష్టం చేయాలని ఆయన సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌పై స్పందిస్తూ.. మహిళా పొదుపు సంఘాలకు రూ.75వేల కోట్లు కేటాయించిన ఘనత ప్రధాని మోదీదే అని దత్తాత్రేయ కొనియాడారు.

బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

పీసీసీ సీనియర్ నేత శశిధర్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ సీనియర్‌నేత మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. ప్రాణహిత చేవెళ్ల కు జాతీయ హోదాను కల్పించాలని టీఆరెస్ ఎంపీలు ,మంత్రులు కోరిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు కాళేశ్వరానికి ఎందు కు జాతీయ హోదా కోరడం లేదన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో శశిధర్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సొమ్ము తినడానికే కాళేశ్వరాన్ని కేసీఆర్ సర్కార్ రీడిజైన్ చేసిందన్నారు. జాతీయ హోదా వస్తే కేంద్ర ప్రభుత్వం 90 నిధులు ఇస్తుందన్నారు. జాతీయహోదాను కొరకపోవడం వల్ల ఈ రోజు తెలంగాణ ప్రజలపై పెద్ద ఎత్తున భారం పడుతుందన్నారు. ఇప్పటికైనా కాళేశ్వరానికి జాతీయ హోదా కల్పించాలన్నారు. దీనికోసం రాష్ట్రం ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. తెలంగాణపై కేంద్రానికి చిన్న చూపు తగదన్నారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష పదవి ఖాళీగా ఉండడం పార్టీ కి మంచిది కాదన్నారు. దానం కొనసాగిన పర్వాలేదు కానీ ఇది పీసీసీ స్పష్టం చేయాలన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చే వరకు పోరాటం : డాక్టర్ కె.లక్ష్మణ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో ఏరులై పారు తున్న మద్యాన్ని నియంత్రించి, మహిళలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, వడ్డీలేని రుణాలు ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ఎన్నికలల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేంత వరకు తమ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తమ పార్టీ అనుబంధ సంస్థలతో ప్రజా చైతన్య యాత్రలను చేపట్టిందని, అందులో భాగంగానే ఆర్టీసీ కళ్యాణ మండపంలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహిళా యుద్ధభేరి నిర్వహించిందని చెప్పారు. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే మొదటి ముఖ్యమంత్రిని దళితుడినే చేస్తామని హామీ ఇచ్చిన కేసీఆరే ఆ సామాజిక వర్గాన్ని మోసం చేసి సీఎం పీఠాన్ని అధిష్టించారని ఆయన విమర్శించారు. దళితులకు మూడెకరాల భూ పంపిణి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు. టీఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేక పోయిందని ఆయన విమర్శించారు. దళితులపై మూడెకరాల భూమి ఇవ్వలేదని, దళితులపై అత్యాచారాలు, దాడులు పెరిగిపోతున్నాయని త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా దళిత అదాలత్‌లు నిర్వహిస్తామని లక్ష్మణ్ తెలిపారు.



కర్నూలులో స్టేట్ కేన్సర్ సెంటర్ త్వరలో శంకుస్థాపన చేస్తాం

అమరావతి,సూర్యబ్యూరో: కర్నూలులో స్టేట్ కేన్సర్ సెంటర్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేసి, టెండర్లు నిర్వహిస్తామని ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఏపీ సచివాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖా పరంగా పెండింగ్ లో ఉన్న అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ, స్టేట్ కేన్సర్ సెంటర్ నిర్మాణానికి త్వరలో టెండర్లు పిలుస్తామని అన్నారు. ఆయుష్ శాఖలో ఉన్న ఆసుపత్రులను తక్షణమే బలోపేతం చేయాలని, తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. నకిలీ ఆయుర్వేద మందులను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని, యోగ, న్యాచురోపతిపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి, అనంతపురం జిల్లా హిందూపురం, చిత్తూరు జిల్లా మదనపల్లి, నెల్లూరు జిల్లా ఆత్మకూరు, ప్రకాశం జిల్లా మార్కాపురం ఆసుపత్రులను జిల్లా ఆసుపత్రులుగా మార్చాలని కోరుతూ ఆర్థిక శాఖకు నివేదిక పంపించామని, నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో ఎస్సార్ లుగా పని చేస్తున్న వైద్యులకు జీతాలు చెల్లింపు విషయమై ట్రెజరి డైరక్టర్ తో కామినేని మాట్లాడారు. ఆ డాక్టర్లకు వెంటనే జీతాలు చెల్లించాలని డీఎమ్ఈ ని ఆదేశించారు.

కొనబోతే కొరివే

- మేడారంలో భక్తుల నిలువు దోపిడీ
- పట్టించుకోని అధికారులు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః సమ్మక్క సారలమ్మ జాతర ఓ పెద్ద వ్యాపార కేంద్రంగా మారిపోయింది. వ్యాపారం కోట్ల రూపాయల్లో సాగుతోంది. ఆసియాలోనే అతిపెద్దదయిన గిరిజన జాతరకు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా పొరుగున ఉన్న ఛత్తీసగడ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలనుంచి కోటి మందికిపైగా భక్తులు తరలివచ్చారు. కుంభమేళా తర్వాత ఇంత భారీ ఎత్తున భక్తులు ఒక దగ్గర చేరే జాతర ఇదొక్కటే కావడంతో సహజంగానే చిరువ్యాపారులు మొదలుకొని కార్పొరేట్ సంస్థలు సైతం మేడారంపై కన్నేశాయి. దట్టమైన అడవిలో జాతర సాగుతున్నా ఇక్కడ దొరకని వస్తువంటూ లేకుండా పోయింది. గుండుసూది మొదలుకొని వేలాది రూపాయల విలువైన వస్తువులను సైతం ఇక్కడ విక్రయించడం మొదలు పెట్టారు. జాతరకు నెల రోజుల ముందే ఇక్కడకు చేరుకొని దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. చిరు, సంచార వ్యాపారులంతా ఇక్కడ వాలిపోయారు. ఆదివాసీలతో పాటు ఆదివాసేతర వ్యాపారులు గుడారాలు వేసుకొని అమ్మకాలను సాగిస్తున్నారు.

బెల్లం, కొబ్బరికాయలు...

మేడారంలో బెల్లం, కొబ్బరికాయల అమ్మకాల వ్యాపారం జోరుగా సాగుతోంది. అమ్మవారికి బెల్లమే ప్రధాన నైవేద్యం. బంగారంగా పిలిచే బెల్లాన్ని భక్తులు తమ ఆర్థిక సహాయాన్ని బట్టి వనదేవతలకు సమర్పిస్తారు. దేవతల గద్దెల సమీపంలో, జాతరలోని పలుచోట్ల తులాభారం ద్వారా నిలువెత్తు బెల్లాన్ని అమ్మవార్లకు సమర్పించుకోవడం ఆనవాయితీ కావడంతో బెల్లంకు భలే గిరాకి ఏర్పడింది. దీనితో బెల్లం ధరలు ఆకాశాన్నంటాయి. బయట మామూలు రోజుల్లో బుట్ట బెల్లం (10కిలోలు) రూ.350లు పలుకగా జాతరలో రూ.700లకు అమ్ముతున్నారు. కొబ్బరి కాయల అమ్మకాలు కూడా జోరుగా సాగుతున్నాయి. జాతరకు వచ్చే భక్తులు బెల్లం సమర్పించడంతో పాటు తప్పని సరిగా కొబ్బరికాయలు కొడతారు. దీనితో వాటి ధరను కూడా వ్యాపారులు విపరీతంగా పెంచేశారు. ఒక కొబ్బరికాయ ధర రూ.30లకు అమ్ముతున్నారు.

కోళ్ళుకు...

కోళ్ళ వ్యాపారానికైతే ఇక అంతే లేదు. జాతరలో జంపన్నవాగుకు వెళ్ళేదారిలో కోళ్ళ అమ్మకం దుకాణాలను ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చిన వారు తల్లుల పేరుతో కోళ్ళు, మేకలను బలి ఇవ్వడం ఆనవాయితీ. జాతరకు వచ్చిన భక్తులు గరిష్టంగా మూడు నాలుగు కోళ్ళను కోస్తారు. సాధారణంగా కోడి ధర రూ.100 నుంచి రూ.120లు ఉండగా వ్యాపారులు డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని బరువుతో నిమిత్తం లేకుండా ఒక కోడిని రూ.250కి విక్రయిస్తున్నారు. మేకలు, గొర్రెల ధరలను కూడా పెంచేశారు. వాటి ధర బరువును బట్టి రూ.3500ల నుంచి రూ.5వేల వరకు అమ్మకం చేస్తున్నారు.

ప్రియమైన తాగునీరు



జాతరలో భక్తుల సౌకర్యార్థం తాగునీటి సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేసినా చాలా మంది భక్తులు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నల్లా నీళ్ళ జోలికి వెళ్లడం లేదు. అందరూ క్యాన్‌వాటర్‌పైనే అధారపడుతున్నారు. మినరల్ వాటర్ బాటిళ్ళ కోసం ఎగబడుతున్నారు. దీనితో వ్యాపారులు కూడా ఇదే అదనుగా వాటి ధరలను రెట్టింపు చేశారు. రూ.20లకు అమ్మాల్సిన 10 లీటర్ల వాటర్ క్యాన్‌ను రూ.40 నుంచి రూ.45లకు అమ్ముతున్నారు. రూ.20లకు ఒకటి చొప్పున అమ్మాల్సిన లీటర్ మినరల్ వాటర్ బాటిళ్ళును రూ.30కి విక్రయిస్తున్నారు.

భగ్గుమన్న నిత్యావసరాలు

నిత్యావసరవస్తువులు, తినుబండారాల ధరలు కూడా భగ్గుమంటున్నాయి. వేటిని ముట్టుకున్నా ధరలు చురుక్కుమంటున్నాయి. బియ్యం, ఉప్పు పప్పులు, కూరగాయల ధరలు మండిపోతున్నాయి. హోటళ్ళలో టిఫిన్ల ధరలు కూడా అదే స్థాయిలో భారీగా ఉన్నాయి.

టీడీపీ అరుపులను ప్రజలు నమ్మరు

వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి



న్యూఢిల్లీ,సూర్యబ్యూరో: కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని టీడీపీ నేతలు అరిచినా ప్రజలు నమ్మరని వైసీపీ ఎంపీ విజయ సాయిరెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా ఎన్డీయేలో భాగస్వామిగా ఉండి. ఇలా ఆరోపించడం దురదృష్టకరమని అన్నా రు. ఎన్నికలకు ఏడాది సమయం ఉన్నందునే ఇలా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రానికి సంబంధించిన నేతలు కేంద్రంలో ఉన్న పార్టీ రాష్ట్రంలోనూ భాగస్వామిగా ఉండి వారి మధ్య అవగా హన లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. నాలుగేళ్లుగా లేనిది రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని ఇప్పుడు గుర్తుకు వచ్చిందా? అని విజయసాయి ప్రశ్నించారు.

బడ్జెట్ బ్రహ్మాండంగా ఉంది



అమరావతి,సూర్యబ్యూరో: ఏపీకి అన్యాయం జరిగిందన్న వాదన మిత్ర పక్షంలోని కొందరిది మాత్రమేకేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తోన్న విషయం తెలిసిందే.శుక్రవారం ఏపీ మంత్రి, బీజేపీ నేత మాణిక్యాల రావు మాత్రం కేంద్ర బడ్జెట్ బ్రహ్మాండంగా ఉందంటూ కితాబిచ్చారు. దేశంలోని అన్ని రాష్ట్రాల తో పాటు ఏపీని సమానంగా చూస్తామని చెప్పారు. దేశంలోని ఇతర రాష్ట్రాలు వేరు, ఏపీ వేరు అనడం సరికాదని చెప్పుకొచ్చారు. బడ్జెట్ బాగుందని తాము ప్రజల్లోకి వెళ్లి చెప్పగలమని అన్నారు. డీపీఆర్ లేకపోవడంతోనే ఏపీ రాజధానికి నిధులు కేటాయించలేదని అన్నారు. ఏపీకి అన్యాయం జరిగిందన్న వాదన తమ మిత్ర పక్షంలోని కొందరు మాత్రమే చెబుతున్నారని పేర్కొన్నారు.

ఓడరేవు ఆశలపై నీళ్లు



- బడ్జెట్‌లో దుగరాజపట్నం ఊసెక్కడ?
- ఇప్పటికే 824 ఎకరాల భూమి సిద్ధం
- రూ. 500 కోట్ల అంచనాల రైల్వే లైన్ ఎక్కడ

(అమరావతి-సూర్య ప్రత్యేక ప్రతినిధి) : నెల్లూరు జిల్లాలోని గూడూరు నియోజకవర్గం పరిధిలోని వాకాడు మండలం దుగరాజపట్నం ప్రభుత్వ ఓడరేవుపై మళ్లీ ప్రజల ఆశలపై కేంద్రం నీళ్లు పోసినట్లయింది. గత నాలుగేళ్లుగా కేంద్ర బడ్జెట్‌లో దుగరాజపట్నం ఓడరేవుపై నిధులను కేటాయిస్తారని ప్రజలు ఎదురుచూస్తూనే ఉన్నారు. చివరకు ప్రకటన లేకపోవడంతో నిరాశ చెందుతున్నారు. కేంద్రం ప్రవేశ పెట్టిన ఆర్థిక చివరి బడ్జెట్‌లో కచ్చితంగా దుగరాజపట్నం ఓడరేవును ప్రస్తావిస్తారని ప్రజలు ఈ ప్రాంతీయులు ఎదురుచూశారు. చివరకు ఆ ఊసేలేకపోవడంతో నిరాశ చెందారు. అదే విధంగా దుగరాజపట్నం రైల్వే లైనుపై కూడా గత నాలుగేళ్లుగా ఎలాంటి ప్రస్తావన చేయకపోగా, చివరకు చివరి బడ్జెట్‌లో కూడా ఎలాంటి ప్రస్తావన చేయక పోవడంతో ఈ ప్రాంతీయులకు బీజేపీ ప్రభుత్వం మొండి చేయి చూపించిందన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. 2014 ఎన్నికలకు ముందుగా దుగరాజపట్నం ఓడరేవు ప్రతిపాదిత ప్రాంతం అయిన తూపిలిపాలెం సముద్ర తీరం వద్ద అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో దిమ్మెను ఏర్పాటు చేశారు. అయితే వెంటనే ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో భూమి పూజ కార్యక్రమాన్ని నిలిపి వేశారు. అయితే ఇక దుగరాజపట్నం ఓడరేవు ఎన్నికలు జరిగేంత వరకు కేంద్రం ప్రస్తావించదని ఈ ప్రాంతీయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాకాడు మండలం తూపిలిపాలెం సముద్ర తీరం వద్ద దుగరాజపట్నం ఓడరేవు కొరకు గత మూడేళ్ల కిందట రెవెన్యూ అధికారులు 824 ఎకరాలను గుర్తించారు. అందులో ప్రభుత్వ, ప్రైవేటు భూములు ఉన్నాయి. ఓడరేవు కోసం వాకాడు మండలంలో 14 గ్రామాలు ఎత్తివేత జరుగుతుందని అప్పట్లో అధికారులు సర్వే చేయడం జరిగింది. ఓడరేవు కొరకు ప్రతిపాదించి గుర్తించిన భూముల ఫైళ్లను గూడూరు ఆర్డీవో కార్యాలయంలో భద్రపర్చి ఉంచారు. ఇంత హడావుడి చేయడంతో ఓడరేవు వస్తుందని ఆశపడ్డ ఈ ప్రాంతీయులకు చివరకు చిట్టచివరి కేంద్ర ఆర్థిక బడ్జెట్ నిరాశ మిగిల్చింది. వాకాడు మండలం దుగరాజపట్నం నుంచి గూడూరు వరకు రూ.500 కోట్ల ప్రతిపాదనలతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైల్వే లైనును ప్రతిపాదించారు. గత నాలుగేళ్లుగా ప్రతి బడ్జెట్‌లోనూ దుగరాజపట్నం రైల్వే లైను ప్రస్తావిస్తారని ఎదురుచూడటం, చివరకు ప్రకటించకపోవడం జరుగుతోంది. చివరకు చివరి ఆర్థిక బడ్జెట్‌లోనూ రైల్వే లైను ఊసేలేకపోవడంతో ఈ ప్రాంతీయుల్లో తీవ్ర నిరాశ మిగిలింది. అటు దుగరాజపట్నం ఓడరేవు, ఇటు రైల్వే లైను ప్రస్తావన లేకపోవడంతో ఇక ఎన్నికలయ్యేంత వరకు ఆశ లేదని ప్రజలు అంటున్నారు.

రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోంది

టీ-పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ కనుసన్నల్లో నడుస్తోందని టీ-పీసీసీ ఉపా, ధ్యక్షుడు మల్లురవి విమర్శించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేతలపై దాడులు పెరిగాయన్నారు. నల్గొండ మున్సిపల్ చైర్మన్ భర్త శ్రీనివాస్‌ది ముమ్మాటికీ రాజకీయ హత్యేనన్న ఆయన, ఈనెల నాల్గవతేదీన పట్టణకేంద్రంలో సంతాపసభ నిర్వహిస్తున్నట్లు తెలి పారు. సంతాపసభకు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి ఆర్సీ కుంతియా, టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి, టీ-పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లు భట్టి విక్రమార్క, సీఎల్పీనేత జానారెడ్డి, మండలి విపక్షనేత షబ్బీర్‌అలీతో పాటు పార్టీ ముఖ్య నేతలు పాల్గొంటారని చెప్పారు. శ్రీనివాస్ హత్య కేస్ దర్యాప్తు చేస్తున్న నల్గొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఒత్తిడి తోనే అజ్ఞా తంలోకి వెళ్లారని మల్లురవి అన్నారు. వెంకటేశ్వర్లు అజ్ఞాతంలోకి ఎందుకు వెళ్లారో రాష్ట్ర ప్రభుత్వం , జిల్లా ఎస్పీ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీనివాస్ సంతాపసభలో రాష్ట్ర ప్రభుత్వ హత్య రాజకీయాలను ఎండగడుతామని మల్లురవి చెప్పారు.

సేవ్ ఆంధ్రప్రదేశ్
రాజ్యసభలో కేవీపీ నినాదాలు



ఢిల్లీ,సూర్యబ్యూరో: బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ, శుక్రవారం రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యులు పోడియంలోకి దూసుకెళ్లి నిరసన తెలియజేయడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావు సేవ్ ఆంధ్రప్రదేశ్ సేవ్ ఆంధ్రప్రదేశ్' అంటూ పోడియంలో నినాదాలు చేశారు. ప్లకార్డును ప్రదర్శించారు. తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు పలువురు ఎంపీలు గొంతెత్తడంతో, డిప్యూటీ చైర్మన్ కురియన్ సభలో ప్రశాంతంగా ఉండాలని పదేపదే కోరాల్సి వచ్చింది. పరిస్థితి ఎంతకీ అదుపులోకి రాకపోవడంతో సభను వాయిదా వేస్తున్నట్టు ఆయన ప్రకటించారు.

శ్రీవారి ఆర్జిత సేవా టిక్కెట్ల విడుదల

తిరుపతి, సూర్య బ్యూరో : శ్రీవారి ఆర్జిత సేవా టిక్కెట్లను టీటీడీ విడుదల చేసింది. మే నెలకు 61,858 టిక్కెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచింది. సాధారణ పద్ధతిలో 50,945 టిక్కెట్లు, డిప్ పద్ధతిలో 10,913 టిక్కెట్లను విడుదల చేసింది. డిప్ పద్ధతిలోనే సుప్రభాత సేవకు 8,013 టిక్కెట్లను ప్రకటించింది. తోమాల సేవకు 150, అర్చనకు 150, నిజపాద సేవకు 2,300, అష్టాదళ పాదపద్మారధాన సేవకు 300, విశేష పూజకు 1500, కల్యాణోత్సవానికి 11,628, ఐంజల్ సేవకు 3,100, ఆర్జిత బ్రహ్మోత్సవానికి 6,665, సహస్రదీపాలంకరణ సేవకు 14,725, వసంతోత్సవానికి 13,330 టిక్కెట్లను టీటీడీ విడుదల చేసింది.

బడ్జెట్లో చేనేతకు అన్యాయం

- కోత విధించడం దారుణం
- చేనేత కార్మికుల ఆశపై నీళ్లు
- ఓట్ ఆన్ అకౌంట్‌లో నిధులు పెంచాలి
- వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్

అమరావతి, సూర్య బ్యూరో : కేంద్ర బడ్జెట్లో చేనేత రంగానికి అన్యాయం జరిగిందని వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో చేనేతకు కేవలం రూ. 396 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయమని ధ్వజమెత్తారు. దేశ వారసత్వ సంపదైన చేనేతకు ఈ బడ్జెట్ లో న్యాయం జరుగుతుందని చేనేత కార్మికులు ఆశగా ఎదురు చూశారని, కానీ వారి ఆశలపై కేంద్రం నీళ్లు జల్లిందని వాపోయారు. 2016-17 బడ్జెట్ లో రూ. 710 కోట్లు కేటాయించగా, 2017-18 బడ్జెట్ లో రూ.106 కోట్లు కోత విధించి కేవలం రూ 604 కోట్లే కేటాయించారని, వచ్చే ఏడాదికి కొత్త బడ్జెట్ లో కేటాయింపులు మరీ దిగజారిపోయాయని, ఇది చాలా దారుణమని ఆయన పేర్కొన్నారు. చేనేత రంగంపైన, చేనేత కార్మికులపైన ఇంత వివక్ష తగదన్నారు. దిగజారుడు కేటాయింపులతో కేంద్రం చేనేత రంగం నడ్డి విరిచిందన్నారు. దేశంలో వ్యవసాయం రంగం తర్వాత ఉపాధి ఎక్కువగా పొందే రంగం చేనేతని, ఈ రంగంలో సుమారు 4 కోట్ల మంది ప్రత్యక్షంగా, 15 కోట్ల మంది పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో 3 లక్షల మంది ప్రత్యక్షంగా, 8 లక్షల మంది పరోక్షంగా ఉపాధి పొందుతున్నారన్నారు. గత సంవత్సరం చేనేత రంగంపై జీఎస్టీ విధించడం వల్ల చేనేత ఉత్పత్తులు, అమ్మకాలు తగ్గి నేతకార్మికులకు ఉపాధి కరువయిందన్నారు. ఇప్పుడు కేంద్ర బడ్జెట్లో చేనేతకు అరకొర నిధులు కేటాయించడం వల్ల చేనేత రంగం కుంటుపడడం ఖాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధాన పరమైన లోపాలవల్ల చేనేత రంగానికి తీవ్ర నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి సహకారం లేకపోవడం, నేసిన వస్త్రాలకు గిట్టుబాటు ధర లభించకపోవడం వల్ల చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలను గుర్తు చేశారు. త్వరలో జరుగే ఓట్ ఆన్ అకౌంట్‌లో



చేనేతకు కేంద్రం సరిపడ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చేనేతకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి కేటాయింపులు పెంచి ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. బడ్జెట్లో చేనేతకు జరిగిన అన్యాయంపై త్వరలో జరిగే వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ సమావేశంలో లోతుగా చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామని విశ్వనాథ్ తెలిపారు.

కోట్లకు పడగలెత్తిన హెచ్ఎండీఏ ఉద్యోగి

పరారైన పురుషోత్తంరెడ్డి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ) ప్రణాళిక సంచాలకుడు పురుషోత్తమ్‌రెడ్డి నివాసంలో శుక్రవారం ఉదయం నుంచి ఏసీబీ సోదాలు కొనసాగుతోన్నాయి. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలపై సోదాలు చేస్తున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. జూబ్లీహిల్స్ సాగర్ సొసైటీలోని పురుషోత్తమ్‌రెడ్డి ఇంటిని అధికారులు సీజ్ చేశారు. ఆయన ఇంట్లో లేకపోవడంతో ఇంటిని సీజ్ చేసినట్లు అధికారులు ప్రకటించారు. అధికారులు వస్తున్నారనే సమాచారంతో పురుషోత్తమ్‌రెడ్డి పరారైయ్యాడు. దీంతో నగరంలోని పురుషోత్తమ్‌రెడ్డి కార్యాలయం, కుమార్తె ఇంట్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. కూకట్‌పల్లి, మియాపూర్, తార్నాకలో పురుషోత్తమ్‌రెడ్డి బంధువుల నివాసాలలో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు పురుషోత్తమ్‌రెడ్డికి చెందిన రూ. 30 కోట్లకు పైగా ఆస్తులు గుర్తించారు. మంచిర్యాలలోని 6 ఎకరాల్లో విల్లాల నిర్మాణానికి చేసుకున్న ఒప్పంద పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఏపీ గ్రూప్-1 రాత పరీక్ష

ఫలితాలు విడుదల

విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ గ్రూప్-1 రాత పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మొత్తం 78 పోస్టులకు గానూ గతేడాది ఆగస్టు 17 నుంచి 28 వరకు రాత పరీక్షలు జరిగాయి. మొత్తం 151 మంది ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు.

కేవలం ఒట్టి మాటలతోనే కాలయాపన చేశారు

- హోదా విషయంలో కూడా ఇలాగే చేశారు
- రాష్ట్ర ప్రభుత్వం వల్ల బడ్జెట్‌లో ఏ మాత్రం లాభం కలగలేదు
- వైసీపీ నేత బొత్స సత్యనారాయణ

హైదరాబాద్,సూర్యబ్యూరో: చంద్రబాబు స్వార్థ పూరిత ఆలోచనల వల్ల, అవినీతి వల్ల రాష్ట్రం నష్టపోతోంది,కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఏపీకి అన్యాయం జరిగి ఒదంటూ వైసీపీ నేత బొత్స సత్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు.శుక్రవారం హైదరాబాద్‌లోని వైసీపీ కేంద్ర కార్యాల యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం ఒట్టి మాటలతోనే ఇన్నాళ్లూ రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేసిందని, ఏపీకి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించకపోవడంపై టీడీపీ మొసలి కన్నీరు కార్చుతోందని ఆరోపిం చారు. ప్రత్యేక హోదా విషయంలో కూడా ఇలాగే చేశారని, ఇప్పుడు రాష్ట్రప్రభుత్వంవల్ల బడ్జెట్‌లో ఏ మాత్రం లాభం కలగలేదని అన్నారు. చంద్రబాబు స్వార్థ పూరిత ఆలోచనల వల్ల, అవినీతి వల్ల రాష్ట్రం నష్టపోతోందని బొత్స సత్యనారాయణ అన్నారు. చంద్రబాబు స్వప్రయోజనాల కోసమే పాటుపడుతున్నారని, కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోన్నా రాష్ట్ర ప్రభుత్వం నోరు విప్పడం లేదని అన్నారు. టీడీపీ కేసుల భయంతో ఉందని ఆరోపించారు. రాష్ట్రం నష్టపోతోందని తాము ఎప్పటి నుంచో చెబుతున్నామని అన్నారు. రాష్ట్రానికి నష్టం జరుగుతోందని, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడుకోవాలని చెప్పామని, ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్ కోసం తమ పార్టీ ఉద్యమాలు చేసిందని, వాటిని అణగదొక్కడానికి చూశారని తెలిపారు. 'అమ్మ పెట్టదు, అడుక్కు తిననివ్వదు' అనేలా రాష్ట్ర ప్రభుత్వం తీరు ఉందని తెలిపారు.



విజయవాడలో రైల్వే ఉద్యోగుల ధర్నా

విజయవాడ, సూర్యబ్యూరో : కేంద్ర ప్రభుత్వం తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విజయవాడలోని డీఆర్ఎం కార్యాలయం ఎదుట రైల్వే ఉద్యోగులు మహాధర్నా చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రధాన రైల్వే కేంద్రాలకు చెందిన ఉద్యోగులు ఈ మహాధర్నాలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైల్వే ఉద్యోగులకు ఎటువంటి ప్రాధాన్యత లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని అన్నారు.

సంపాదకీయం

editpage@suryaa.com

“ఆఫ్ఘనిస్థాన్ శరణార్థులు దేశంలో వుండే కాలపరిమితిని పాకిస్తాన్ ప్రభు త్వం 60రోజుల వరకూ పొడిగించింది. దీంతో వేలాదిమంది శరణార్థుల ను హింసాకాండతో అట్టుడుకుతున్న ఆఫ్ఘన్‌కు తిప్పి పంపేందుకు పాక్ ప్రభు త్వం సమాయత్తమవుతుందనే భయాందోళనలు వెల్లువెత్తుతున్నాయి. కొద్ది రోజుల క్రితం లెస్బాస్ తీరంలో పడవ బోల్తాపడి అయిదేళ్ల బాలికతో సహా 13 మంది సముద్రంలో మునిగిపోయారు. ఇటీవల 26 మంది శరణార్థులు టర్కీ నుంచి గ్రీస్‌కు పడవలో వెళ్తూ ప్రమాదానికి గురై చనిపోయారు. మధ్యధరా సముద్రంలో ప్రమాదాలు, కిక్కిరిసిన వాహనాల్లో ప్రయాణం వల్ల ఊపిరాడక అనేక మంది శరణార్థులు చనిపోయారు. దీనికి తోడు యూరప్ దేశాల ప్రభుత్వాలు సరిహద్దుల్లో ఇనుప కంచెలు ఏర్పాటు చేయడం, నియంత్రణ పేరుతో గస్తీ దళాలను పెద్దయెత్తున మోహరించడం, దేశంలోకి ప్రవేశించే ప్రధాన రహదారులన్నిటినీ మూసివేయడం, శరణా ర్థులను ఉగ్రవాదుల్లా చూడడం, నిర్బంధ శిబిరాల్లో బంధించడం, లాంటి చర్యలు వీరిని క్షోభకు గురిచేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్ (యుఎన్‌హెచ్‌సిఆర్) గణాంకాల ప్రకారం ఈ ఏడాది జులై చివరి నాటికి 4,38,000 మంది ఆశ్రయం కోసం వివిధ యూరప్ దేశాల్లో దరఖాస్తు చేసుకున్నారు. గత సంవత్సరంతో పోల్చి చూస్తే (5,71,000) ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశముంది. ఈ దరఖాస్తుల్లో ఎక్కువ జర్మనీలో ఆశ్రయం కోరుతూ దాఖలయ్యాయి. అయితే, స్థానిక జనాభా, శరణార్థుల నిష్పత్తిని బట్టి చూస్తే స్వీడన్ ప్రథమ స్థానంలో ఉంది.”

కరుణకు నోచని శరణార్థులు

ఆఫ్ఘనిస్థాన్ శరణార్థులు దేశంలో వుండే కాలపరిమితిని పాకిస్తాన్ ప్రభుత్వం 60రోజుల వరకూ పొడిగించింది. దీంతో వేలాదిమంది శరణార్థులను హింసాకాండతో అట్టుడుకుతున్న ఆఫ్ఘన్‌కు తిప్పి పంపేందుకు పాక్ ప్రభుత్వం సమాయత్తమవుతుందనే భయాందోళనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రసుతం పాకిస్తాన్‌లో 25లక్షలమంది ఆఫ్ఘన్ శరణార్థులు నివసిస్తున్నారు. వీరిలో కొంతమంది 1979లో ఆఫ్ఘనిస్తాన్‌పై సోవియట్ యూనియన్ దాడి చేసినప్పటి వున్నవారున్నారు. వారికి రిజిస్ట్రేషన్ కార్డులు జారీ చేశారు. అంటే చట్టబద్ధమైన హోదా వచ్చినట్లే. అయితే ఇటీవల కాలంలో పాక్, ఆఫ్ఘన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొనడంతో ఆఫ్ఘన్ శరణార్థులను తిప్పి పంపేయాలనే ఆలోచన చేస్తోంది. ఈ పరిణామాల పట్ల ఆందోళనలు కూడా నెలకొన్నాయి. కొత్త ఏడాది ప్రారంభంలో తొలుత 30 రోజులే కాలపరిమితిని నిర్ణయించినప్పటికీ ఇప్పుడు దాన్ని 60రోజులకు పొడిగించారు. ఐదు నెలల పాటు కాలపరిమితిని పొడిగించాలని పాక్ విదేశాంగ శాఖ సిఫార్సు చేసినా కేబినెట్ దానితో ఏకీభవించ లేదు. ఇదిలా ఉండగా వలస వస్తున్న శరణార్థుల్లో ఎక్కువ మంది యుద్ధ పీడిత సిరియా నుంచి వచ్చినవారే. అమెరికా, నాటో సేనల యుద్ధంతో సర్వనాశనమైన ఆఫ్ఘనిస్తాన్ నుంచి కూడా పెద్ద సంఖ్యలో శరణార్థులు వస్తున్నారు. పేదరికం, అరాచకం రాజ్యమేలుతున్న కొసావో, ఎరిత్రియాల నుంచి కూడా వలసలు జోరందుకున్నాయి. ఈ సంక్షోభాన్ని ఎలా ఎదుర్కోవాలనే దానిపై ఏకాభిప్రాయానికి రావడంలో యూరప్ దేశాలు విఫలమయ్యాయి. ఐరోపా యూనియన్ నిర్దేశించిన కోటాలను ప్రధాన దేశాలే తిరస్కరించడంతో వీటి మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. కొన్ని దేశాల ప్రభుత్వాలు దీన్ని భారంగా చూడడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది. సిరియాపై యుద్ధానికి ముందుండే బ్రిటన్ అక్కడి నుంచి వచ్చే శరణార్థులను ఆదుకోవడానికి వచ్చేసరికి వెనకాడుతోంది. 28 సభ్య దేశాలున్న ఇయులో జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్, స్వీడన్, స్పెయిన్, నెదర్లాండ్స్ వంటి ప్రధాన దేశాలకు లక్షా 20 వేల మంది శరణార్థులను కోటాలవారీగా కేటాయించింది. దీంట్లో 60 శాతం దాకా కోటా ఇటలీ, గ్రీస్, హంగరీ, జర్మనీ, ఫ్రాన్స్, స్పెయిన్ దేశాలే నెరవేర్చాలి. దీనికి ఇయు విదేశాంగ మంత్రులు సూత్రప్రాయంగా అంగీకరించారు. ఆచరణకొచ్చేసరికి ఎవరికివారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. బ్రిటన్ అయితే పూర్తిగా అడ్డం తిరిగింది. వచ్చే అయిదేళ్లలో కేవలం 20 వేల మంది శరణార్థులనే తాము అనుమతిస్తామని ప్రధాని డేవిడ్ కేమరాన్ బాహాటంగా చెప్పాడు. బ్రిటన్‌ను చూసి మిగతా యూరప్ దేశాలు కూడా మడత పేచీకి దిగాయి. హంగరీ కూడా బ్రిటన్ వైఖరినే అనుసరించింది. సెర్బియాతో 175 కిలోమీటర్ల పొడవున గల తన సరిహద్దు వెంబడి శరణార్థులను అడ్డుకునేందుకు ముళ్ల కంచెలు వేసింది. డబ్లిన్ రెగ్యులేషన్‌గా పేరొందిన ఇయు చట్టం ప్రకారం ఇయు దేశాల్లో ఆశ్రయం కావాలనుకునే శరణార్థులు దేశంలోకి వచ్చి మొదట తమ పేర్లను నమోదు చేసుకోవాలి. వారు చేసిన దరఖాస్తును పరిశీలించిన మీదట వారిని శరణార్థులుగా అనుమతించాలా, లేదా అన్నది ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఇది సాధారణ సమయాల్లో అనుసరించే ప్రక్రియ. కానీ, పెద్దయెత్తున శరణార్థులు తరలి వచ్చినప్పుడు ఈ నిబంధనలన్నీ పక్కన పెట్టి సరిహద్దులను తెరచి వారిని అనుమతించాలని ఈ చట్టం స్పష్టం చేస్తోంది. తాము తెచ్చిన చట్టాన్నే యూరప్ దేశాలు నేడు ఉల్లంఘిస్తున్నాయి. 2014లో 5.70 లక్షల మంది శరణార్థులు దరఖాస్తు చేసుకుంటే కేవలం 1,84,665 మందికి మాత్రమే అనుమతి ఇచ్చాయి. కాగా శరణార్థుల సంక్షోభానికి ఐఎస్, అసద్ దురాగతాలే కారణమని ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలు ఆరోపిస్తున్నాయి. ఇందులో ఏమాత్రం నిజం లేదు. నాటో కూటమి అనుసరిస్తున్న దురాక్రమణ పూరిత యుద్ధాలే అసలు కారణం. ఈ యుద్ధాల్లో ఇళ్లు, మంచి నీరు, విద్యుత్, పారిశుధ్యం, ఆసుపత్రులు ఇలా ప్రతి ఒక్కటీ ధ్వంసం కావడంతో ప్రజలు గత్యంతరం లేని స్థితిలో వలస వెళ్తున్నారు. అమెరికా, నాటో యుద్ధాల్లో సర్వనాశనమైన ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌ల నుంచేకాక, ఘర్షణలు, అంతర్యుద్ధాలు, పేదరికం కోరల్లో చిక్కుకున్న మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా, బాల్కన్ ప్రాంతాల నుంచి కూడా వలసలు పెరుగుతున్నాయి. యూరప్ దేశాల ప్రభుత్వాలు సరిహద్దులను మూసేసి శరణార్థులకు అనుమతి నిరాకరిస్తున్నా ఆయా దేశాల్లో ప్రజలు మాత్రం శరణార్థులకు పూర్తి సంఘీభావం ప్రకటించారు. గత వారం బాన్, లండన్, బుడాపెస్ట్, పారిస్, వార్సా, రోమ్ ఇలా ముఖ్యమైన ఐరోపా నగరాలన్నిటా పెద్దయెత్తున ప్రజలు వీధుల్లోకి వచ్చి శరణార్థులకు తమ సంఘీభావం ప్రకటించారు. మూడేళ్ల సిరియన్ పసి బాలుడు ప్రమాదానికి గురై టర్కీ బీచ్‌లో ఇసుకలో కూరుకుపోయిన ఫొటో యావత్ ప్రపంచాన్ని కలచి వేసింది. ఇది జరిగిన కొద్ది రోజులకే పన్నెండేళ్ల కుర్రాడు తన తల్లి, అయిదేళ్ల తన సోదరునితో కలిసి గ్రీస్ దిశగా వెళ్తుండగా సముద్రంలో జలసమాధి అయ్యారు. కొద్ది రోజుల క్రితం లెస్బాస్ తీరంలో పడవ బోల్తాపడి అయిదేళ్ల బాలికతో సహా 13 మంది సముద్రంలో మునిగిపోయారు. ఇటీవల 26 మంది శరణార్థులు టర్కీ నుంచి గ్రీస్‌కు పడవలో వెళ్తూ ప్రమాదానికి గురై చనిపోయారు. మధ్యధరా సముద్రంలో ప్రమాదాలు, కిక్కిరిసిన వాహనాల్లో ప్రయాణం వల్ల ఊపిరాడక అనేక మంది శరణార్థులు చనిపోయారు. దీనికి తోడు యూరప్ దేశాల ప్రభుత్వాలు సరిహద్దుల్లో ఇనుప కంచెలు ఏర్పాటు చేయడం, నియంత్రణ పేరుతో గస్తీ దళాలను పెద్దయెత్తున మోహరించడం, దేశంలోకి ప్రవేశించే ప్రధాన రహదారులన్నిటినీ మూసివేయడం, శరణార్థులను ఉగ్రవాదుల్లా చూడడం, నిర్బంధ శిబిరాల్లో బంధించడం, లాంటి చర్యలు వీరిని క్షోభకు గురిచేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్ (యుఎన్‌హెచ్‌సిఆర్) గణాంకాల ప్రకారం ఈ ఏడాది జులై చివరి నాటికి 4,38,000 మంది ఆశ్రయం కోసం వివిధ యూరప్ దేశాల్లో దరఖాస్తు చేసుకున్నారు. గత సంవత్సరంతో పోల్చి చూస్తే (5,71,000) ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశముంది. ఈ దరఖాస్తుల్లో ఎక్కువ జర్మనీలో ఆశ్రయం కోరుతూ దాఖలయ్యాయి. అయితే, స్థానిక జనాభా, శరణార్థుల నిష్పత్తిని బట్టి చూస్తే స్వీడన్ ప్రథమ స్థానంలో ఉంది.

విడాకుల దిశగా దేశం, కమలం?

ఎం.రామ్‌గోపాల్ – హైదరాబాద్ 9032340123

- కేంద్ర బడ్జెట్‌పై తీవ్ర అసంతృప్తితో ఉన్న దేశం నేతలు
- కేటాయింపుల విదిలింపులపై తీవ్ర ఆగ్రహం
- నియోజకవర్గాల పెంపు లేదంటూ కథనాలు
- విభజన హామీలు గాలికొదిలేయటంపై సందేహాలు
- కమలనాథులు జగన్‌తో కలసి నడిచే సంకేతాలు



బీజేపీపై టీడీపీ అంచెలంచెలుగా పోరాటం చేసే దిశగా కదులుతున్నట్లే కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఎన్డీయే మిత్రపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీ భవిష్యత్ కార్యాచరణ దిశగా కదులుతోంది. పోరాటాల్లో చివరి అస్త్రంగా తెగదెంపులు ఉండే వీలుంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇన్నాళ్లు స్నేహంగా ఉన్నాం. ఇక మీదట అలా ఉండేది లేదని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఈవిషయంలో కేంద్రాన్ని నిలదీసేందుకు సిద్ధంగా ఉండాలని, ఆదివారం జరగనున్న సమావేశం అనంతరం పార్టీ నిర్ణయాల మేరకు వేచి చూడాలని ఎంపిలకు చంద్రబాబు ఆదేశాలిచ్చినట్లు కనిపిస్తోంది.

ఇప్పటికే టీడీపీ నేతలతో సమన్వయ కమిటీ సమావేశం జరగ్గా, రాష్ట్రమంత్రు లతో అంతా ఆంధ్రప్రదేశ్ విభజన హామీలపై కేంద్ర ప్రభుత్వం తీరు సరిగా లేదని అభిప్రాయపడుతూ మొత్తంగా నేతలంతా బీజేపీ తీరును తప్పు పట్టారు. హోదా అడిగితే ప్రత్యేక ప్యాకేజీ అన్నారు. అది సరిగా ఇవ్వలేదన్న ఆగ్రహం ఆంధ్రప్రదేశ్ అంతటా కనిపిస్తోంది. ఇప్పటికే నాలుగేళ్లు అయింది. విభజనలో పేర్కొన్నట్లు రాజధానికి నిధులు, పోలవరం ఇతర అంశాలపై నిధులు లేకుండా మాటల గారడీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై మరోమారు పోరాటానికి తెలుగుదేశం సిద్ధమవుతోందని సమాచారం. ఇది కేంద్ర ప్రభుత్వ ఆఖరి బడ్జెట్ అయినా కేవలం స్థానిక బిజెపి పార్టీ నేతల చెప్పుడు మాటలు, జగన్ చేసిన మంతనాలే రాష్ట్రానికి నిధులు రాకుండా చేసిందన్నది టీడీపీ నేతల వాదన.

అయితే బడ్జెట్‌లో రాష్ట్రానికి న్యాయం జరిగేలా కేంద్రం వ్యవహరించదనేది నిజం. కేంద్రానికి ఈ సమస్య అర్థమయ్యేలా చెప్పాలని చంద్రబాబు నేతలకు చెప్పారన్నది సమాచారం. ప్రస్తుత పరిస్థితిలో కేంద్రంపై ఒత్తిడి ఎలా పెంచాలనే అంశంపై పార్టీలోనూ అంతర్గతంగా చర్చ జరుగుతోంది. మరోవైపు మంత్రివర్గ భేటీలోను సుదీర్ఘంగా దీనిపై చర్చించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఆదివారం నాటికి పార్లమెంటరీ పార్టీ సమావేశంలోను చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించే దిశగా కదులుతోంది టీడీపీ.

రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర సర్కారు నిధులు కేటాయింపులు జరిపినట్లు కనిపిస్తోంది. ఇప్పటికే కర్ణాటకలో తిరిగి అధికారంలోకి రావాలని తెగ ఆరాట పడుతున్న బిజెపి ఆమేరకు భారీగా నిధులు ఇచ్చి, అక్కడి ఓటర్లని ప్రసన్నం చేసుకునేందుకు సిద్ధమైందన్నదీ వాస్తవం. విభజన సమయంలో అమరావతి నుంచి మెట్రో రైలుకు శ్రీకారం చుడతామని భారీగా నిధులు కేటాయించబోతున్నట్లు చేసిన ప్రకటనలు, నాలుగేళ్లయినా పట్టాలెక్కలేదు. సరికదా, కనీసం అంచనాలకు కూడా బడ్జెట్‌లో చోటివ్వక పోవటం చూస్తుంటే బిజెపి నేతలు సైతం కిమ్మనలేని పరిస్థితి. తాజా బడ్జెట్‌లో కర్ణాటక, మహారాష్ట్రకు అధిక ప్రాధాన్యమిచ్చి మెట్రో రైలు ఆయా ప్రాంతాలకు కేటాయించడంపైనా ఆంధ్రప్రదేశ్‌లో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. అన్ని రాష్ట్రాలకు సమానంగా నిధులు కేటాయిస్తే ఏ బాధ ఉండేదికాదని చంద్రబాబు మాటలు వాస్తవం కూడా. విభజన అనంతరం తమతో పెట్టుకుని రాష్ట్రంలో బలం లేకున్నా పలుస్థానాలలో గెలచిన బిజెపి రాష్ట్రానికి ఇచ్చిందేమీ లేదని, తూతూ మంత్రంగా రూ.10 కోట్లు, రూ.20 కోట్లు ఇస్తే అది అభివృద్ధా అని సామాజిక మీడియాలో అప్పుడే బిజెపి నేతల్ని నిలదీసే పని జరుగుతోంది. గత బడ్జెట్ సమావేశాల్లోనూ అన్యా యం జరిగినా బిజెపిపై ఒత్తిడి తేలేకపోయామని, అందువల్లే ఈ సారి పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఓ మంత్రి వ్యాఖ్యానించినట్లు తెలిసింది. మిత్రపక్షం గా ఉన్నం దున బహిరంగంగా అభ్యంతరాలు వ్యక్తం చేయడం పద్ధతి కాదని, అయితే కేటాయింపులపై కొంత ఆవేదనతో ఉన్నామని కేంద్రానికి తెలిసే విధంగా వ్యవహరించాల్సిన వ్యూహంపై తెలుగుదేశంలో చర్చలు జరుగుతున్నాయి. కాగా రాష్ట్రానికి బిజెపి చేసిన అన్యాయాన్ని నిలదీయటంతో పాటు అవసరమైతే కేంద్ర మంత్రులతో రాజీనామా చేయించేందుకు సిద్ధం కావాలన్నది తెలుగు దేశం వర్గాలలో వినిపిస్తోంది.

విభజన హామీలపై ఈ బడ్జెట్లో కనీస ప్రస్తావన లేకపోవటం ఆశ్చర్యకంగా ఉందని, రాష్ట్రానికి ఇస్తానన్న ప్రాజెక్టులకూ నిధులివ్వలేదని ప్రచారం చేసేందుకు దేశం శ్రేణులు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం కేంద్రం కేటాయించిన నిధులూ కేంద్రసంస్థల ప్రహరీలు కట్టడానికి సరిపోవని, రూ.11 వేల కోట్ల విలువైన స్థలాలు కేంద్రానికిస్తే రూ.400 కోట్లను మాత్రమే విడుదల చేశారని వారంతా తీవ్రాగ్రహం వ్యక్తం చేస్తుండటం గమనార్హం. బిజెపి ఉద్దేశ పూర్వకంగానే ఇలా చేస్తోందనే అభిప్రాయం అగ్ర నాయకత్వంలో కూడా ఉంద ని ఈ క్రమంలో ఎన్నికల ముందే బిజెపికి గుడ్‌బైచెప్పడమే సమంజసమని, అధినేత చంద్రబాబుపై అంతా వత్తి తెస్తున్నట్లు సమాచారం. కాగా కేంద్రం నుండి రావాల్సిన ప్రాజెక్టులు రాకపోతే ఎన్నికల్లో ప్రభావం తమపైనే పడుతుందని తెలుగుదేశం ఎంపిలు ఆందోళనతో ఉన్నట్లు కనిపిస్తోంది. బడ్జెట్ సమావేశం అనంతరం పలువురు ఎంపిలు అదే రీతిలో పరస్పరం చర్చించుకోవటం మీడియా కంటపడింది కూడా.

ఇక నియోజకవర్గాల పునర్విభజన విషయమై చర్చించేందుకు ఇరు తెలుగు రాష్ట్రాలకు చెందిన కీలకనేతలు సమావేశమైన బీజేపీ జాతీయ అధినేత అమిత్ షా కూడా ప్రస్తుత పరిస్థితిలో విభజన హామీలు అమలు చేయలేమని, తెలంగాణాలోని అన్ని స్థానాలలో పోటీచేందుకు వీలుగా బూత్ కమిటీలు నియమించుకోవాలని తేల్చి చెప్పడంతో తెలంగాణలో తెలుగుదేశంతో పొత్తు ఉండదన్నది తేలిపోయింది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పార్టీనేతలు చేసిన ఫిర్యాదులను అందుకుంటునే సీట్లు పెంపుపై తమ పార్టీ నేతలకు సర్ది చెప్పి పంపారు. అలాగే ఎపిలో టీడీపీని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారంటే చివరి ఫలితం టీడీపీ–బీజేపీ బంధం తెగే అవకాశమే ఎక్కువగా కనిపిస్తోంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతున్న రాష్ట్ర బిజెపి నేతలు కొత్త మిత్రుడితో సహవాసానికి సిద్ధమైపోతున్నట్లే కనిపిస్తోంది. క్రిష్ణపట్నం పోర్ట్ యాజమన్యం లాభం కోసం కొందరు బిజెపి ఎపి పెద్దలు దుగరాజపట్నం పోర్టును నాశనం చేశారని ఆరోపణలు చేస్తునే, ఎపిలో ఇక అధికార టిడిపి కి వ్యతిరేకంగా ధర్నాలు, ఉద్యమలు చేయడంలో, ప్రజల తరవున పోరాడటంలో హుషారుగ పనిచేయాలన్ని ఢిల్లీ నుండి సపోర్ట్ ఉంటుందని తెలుస్తోంది. కన్నా, పురంధరేశ్వరి, సోము వీర్రాజులు చంద్రబాబు పైవిమర్శలను మరింతగా పెంచాలని మద్దతు ఫుల్‌గ ఉందని ఖచ్చితమైన సమాచారం ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

కాగా సాధారణ ఎన్నికల్లో తాము ఒంటరిగానే పోటీ చేస్తామని బిజెపితో పొత్తు పెట్టుకోబోమని శివసనే స్పష్టం చేసిన నేపథ్యంలో తాము కూడా అదే దిశగా పయనించేందుకు తెలుగుదేశం అధినేత మానసికంగా సిద్ధమైనట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్, బిజెపిలకు వ్యతిరేకంగా మరోమారు తృతీయ ఫ్రంట్‌ని తెరపైకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నా యి. ఇప్పటికే గుజరాత్‌లో చావుతప్పి అధికారంలోకి రావటం, రాజస్థాన్‌లో బిజెపి అదికారంలో ఉన్నప్పటికీ రెండు సిటింగ్ స్థానాల లో భారీ మెజార్టీతో గెలవటంతో బిజెపి ప్రభతగ్గుతోందని, రాష్ట్రంలోనూ జగన్‌తో కలసి నడవాలనుకుంటున్న బిజెపి నేతలు నేరుగా ఎన్నికలలో నిలబడినా గెలిచే సత్తా లేనివారే కనుక వారిని వదిలించుకునేలా బిజెపితో స్నేహానికి మంగళం పాడాలన్నది మరోవ్యూహంగా కనిపస్తోంది. ఈ క్రమంలోనే బాబు కొంత కాలం వేచి చూసి తన వ్యూహానికి మరింత పదును పెట్టే అవకాశాలున్నట్లుతెలియవచ్చింది.

చరిత్రలో ఈరోజు

ఫిబ్రవరి 3

1923: నిజాం విమోచనోద్యమకారుడు తమ్మర గణపతిశాస్త్రి జననం.
1924: అమెరికా మాజీ అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్ మరణం.
1975: విలియం డి.కూలిడ్జ్, అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త మరణం. విద్యుత్ బల్బుల్లో టంగ్‌స్టన్ వాడకంపై పరిశోధన
2002: కె. చక్రవర్తి ప్రఖ్యాత సంగీత దర్శకుడు మరణం. ఆయన దాదాపు 960 చలన చిత్రాలకు సంగీతాన్ని అందించారు.
2016:: బలరామ్ జక్కర్ ప్రముఖ రాజకీయనాయకులు, పార్లమెంటు సభ్యులు మరియు మధ్యప్రదేశ్ మాజీ గవర్నర్ మరణం. 1980–89 వరకు లోక్‌సభ స్పీకర్‌గా పనిచేశారు.

బలరామ్ జక్కర్

బకరాం జక్కర్ పంజాబ్‌లో 23 ఆగష్టు 1923న జన్మించి, 3 ఫిబ్రవరి 2016న మరణించారు. పార్లమెంటు సభ్యులు మరియు మధ్యప్రదేశ్ గవర్నర్‌గా తన సేవలనందించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 1972లో తొలిసారిగా పంజాబ్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1980లో ఫిరోజ్‌పూర్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొంది స్పీకర్ పదవిని అలంకరించారు. ఏడు, ఎనిమిదవ లోక్‌సభకు స్పీకర్‌గా వ్యవహరించిన జక్కర్ అన్నేళ్లు ఆ పదవిలో కొనసాగిన తొలివ్యక్తి. ఆయన 1980 నుండి 1989 వరకు స్పీకర్‌గా తన సేవలను అందించారు. ఆయన పార్లమెంటు మ్యూజియాన్ని కూడా స్థాపించారు. ఆయనను కామన్‌వెల్త్ పార్లమెంటేరియన్ ఎక్జిక్యూటివ్ ఫోరంనకు ఆసియా నుండి మొదటి ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఆయన పి.వి.నరసింహారావు మంత్రివర్గంలో వ్యవసాయ మంత్రిగా ఉన్నారు.

విలియం డి. కూలిడ్జ్



విలియం డి.కూలిడ్జ్ అక్టోబరు 23 1873న జన్మించి, ఫిబ్రవరి 3 1975న మరణించారు. ఆయన ప్రఖ్యాత అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త. ఆయన ఎక్స్–కిరణం యంత్రాలపై అనేక ప్రయోగాలు చేశారు. ఆయన జనరల్ ఎలక్ట్రిక్ రీసెర్చ్ లాబొరేటరీకి డైరెక్టర్‌గా పనిచేశారు, కార్పొరేషన్‌కు ఉపాధ్యక్షునిగా కూడా ఉన్నారు. ఆయన సాగేగుణం గల టంగ్‌స్టన్‌ను అభివృద్ధి చేయడంలో ప్రసిద్ధి పొందాడు. ఈ టంగ్‌స్టన్ విద్యుత్ బల్బులలో ముఖమైన భాగం. ఆయన 1899 నుండి 1905 వరకు ఎం.ఐ.టి వద్ద రసాయన శాస్త్ర విభాగంలో గల ఆర్థర్ ఎ నోయ్స్‌వద్ద రీసెర్చ్ అసిస్టెంట్‌గా పనిచేశారు. 1913లో కూలిడ్జ్ నాళాన్ని ఆవిష్కరణ చేసాడు. 1914లో అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ఆయనను రమ్‌ఫోర్డ్ ప్రైజ్‌తో సత్క రించింది. 1939 లో ఫారడే పతకం, 1944లో ఫ్రాంక్లిన్ పతకాలను పొందాడు.

సంగీత స్వర చక్రవర్తి



సంగీత చక్రవర్తి 1936 సెప్టెంబరు 8వ తేదీన జన్మించి, 2002 ఫిబ్రవరి 2న మరణంచారు. స్వస్థలం గుంటూరు జిల్లా. ఆయన అసలు పేరు కొమ్మినేని అప్పారావు. ఆయన దాదావు 960 చలనచిత్రాలకు సంగీతాన్ని అందించారు. చక్రవర్తి తెలుగు చలనచిత్రరంగంలో ప్రముఖ స్వరకర్త. ఆయన 1971 నుంచి 1989 వరకు తెలుగు చలన చిత్ర రంగంలో మకుటంలేని మహారాజుగా వెలిగారు. అతని కంఠం, చెప్పే విధానం బాగా ఉండడంతో హీరో పాత్రలకు గాత్రదానం చేసే స్థాయికి ఎదిగాడు. ఆయన ఎం.జి.రామచంద్రన్, జయశంకర్, జెమిని గణేశన్ లకు గాత్రం అందించాడు. హాస్యనటులైన నగేష్, కులదైవం రాజగోపాల్‌లకూ ఆయన గాత్రదానం చేసారు. అప్పారావు సినిమాలలో 200లకు పైగా పాటలు పాడాడు. మూగ ప్రేమలో పాటలు బాగున్నాయి అని పేరు వచ్చిన తరువాత, భలే గూఢచారి, తల్లీ కూతురులకు సంగీత దర్శకత్వం వహించారు. శారదచిత్రంతో సినీరంగంలో స్థిరపడ్డారు. అక్కినేని నాగేశ్వరరావుతో ప్రేమాభిషేకం, ఎన్.టి. రామారావుతో కొండవీటి సింహం వంటి విజయవంతమైన చిత్రాలకు సంగీత దర్శకులుగా వ్యవహరించారు.

ఆత్మవిమర్శ చేసుకోండి

వీరిభొట్ల పేరయ్య శాస్త్రి, విజయవాడ

సామ్యవాదులు యధాశక్తి తమ హిందూ జాతీయ వాద వ్యతిరేకతని నిర్లజ్జగా ప్రదర్శించుకుంటున్నారు. ప్రభుత్వాన్ని మోహన్ భగవత్ నియంత్రిస్తున్నారని, న్యాయస్థానం మాటకంటే ఆయన మాటలకే విలువనిస్తున్నారని చేస్తున్న ఆరోపణలు ఆ కోవలోవే. ఒక సంస్థని విమర్శించే ముందు ఆత్మ విమర్శ మేలు. అసలు హిందూ జాతీయ వాదాన్ని ఎందుకు ద్వేషిస్తున్నారు? ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? జాతికి తెలియచెప్పాలి. హిందూత్వమంటే కేవలం సంఘ పరివార్ సంస్థలే కాదు. వాటితో సంపర్కంలేని కోది భారతీయులున్నారు. వారు ఇప్పికీ బాధితులుగానే మిగిలిపోతున్నారు. బ్రిటీష్ వారి విభజన రాజకీయాల కంటే ఎక్కువగా స్వాతంత్ర్యానంతరం హిందూ ముస్లిం ప్రాతిపదికన జరిగిన దేశ విభజనానంతరం కూడా బాధితులుగానే మిగిలిపోతున్నారు. లౌకిక వాదం అనే పేరుతో దేశంలోని హిందువులకు తీరని అన్యాయం జరుగుతోంది. కులాల ముసుగు కప్పుకున్న దేశ– సమాజ విద్రోహులవల్ల ప్రజల్ని విభజించే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రత్యేకీకరణల ముసుగులోకొన్ని కులాల, ప్రయోజనాలకే పెద్ద పీట వేస్తుంటే మీ రెందుకు ఖండించలేకపోతున్నారు? ప్రభుత్వ ప్రయోజనాలు పొందలేని పేదప్రజలు ఎందుకు నిర్లక్ష్యా నికి గురవుతున్నారు? ఇక మెనార్టీ వాదం పేరుతో ముస్లిం, క్రైస్తవ మతాలు వీర విహారం చేస్తూ ఇబ్బడి ముబ్బడిగా మత మార్పిడులుచేస్తుంటే నోరెత్తని లౌకిక వాదులా? ముస్లిం మతంలోని స్త్రీలకు జరుగుతున్న దారుణాల విషయంలో నోరెత్తే ధైర్యం మీకు లేదు. స్త్రీలకు సమున్నత స్థానమిచ్చి గౌరవించే హిందూ ధర్మంలో స్త్రీలు అన్యాయం జరిగిపోతోందని పెడబొబ్బలెందుకు? ప్రపంచంలోనే అత్యున్నతమెన అర్థిక వ్యవస్థ నిర్మాణమెన భారతదేశాన్ని కులాల ముసుగులో విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలు ఎందుకు జరుగుతున్నాయి? కుల, మత, వర్గ, వర్ణ, లింగ,ప్రాంత, భాషా భేదాల కతీతంగా దేశ ప్రజలందర్నీ సమానంగా ఆదరించడంలో మీరు ఎందుకు విఫలమవుతున్నారు? ముస్లిం మతం ముసుగులో విదేశీ ప్రేరిత ఉగ్రవాద శక్తులకు ఎందుకు రక్షణ కల్పిస్తున్నారు? న్యాయస్థానంలో శిక్షించబడ్డ నరహంతక ద్రోహులకు ఎందుకు సంస్మరణ సభలు జరువుతున్నారు? ఇది మీ దేశ భక్తి అనుకోవాలి? ఇలా మీరు చేస్తున్న తప్పులో, పొరపాట్లో, కావాలని చేస్తున్నారో కానీ వాటిపై ఆత్మ విమర్శ చేసుకోండి. మీరు ప్రత్యర్థిగా భావిస్తున్న సంస్థ దేశంలో ప్రజాదరణ పొందుతోందనే బాధతో మీ అక్కసుని ప్రదర్శిస్తే ఇంకా క్రిందికి దిగజారి పోతారే తప్ప మెజారిటీ దేశ ప్రజల అభిమానాన్ని, ఆదరణని మాత్రం పొందలేరు. అగ్రవర్ణాలని ముద్రవేసి, వారికి రాజ్యంగ హక్కులు దక్కకుండా చేస్తూ దళితవాదం పేరుతో వారిపై దాడులు చేయిస్తున్న మీకు ఏ విధంగా, ఎందుకు మద్దతివ్వాలి?

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha,
Plot.No.185, MCH no. 258/1/185,
Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: e d i t p a g e @ s u r y

బిసి బిల్లు చర్చకు వచ్చేనా?

- లోక్‌సభలో విజయసాయి ప్రయివేటు బిల్లు
- జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండాలని డిమాండ్
- 50% మించి రిజర్వేషన్లు కూడవంటున్న న్యాయస్థానం
- సుప్రీం తీర్పుకు కొత్త భాష్యం చెప్పొదంటూ వ్యాఖ్యలు
- గ్యాస్‌లా రిజర్వేషన్లు వదులుకోవాలని కొందరి సూచన



బీసీలకు జనాభా ప్రాతిపదికన చట్టసభలు, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఎంపీ విజయసాయి రెడ్డి రాజ్యసభలో గురువారం ప్రవేశ పెట్టిన బిల్లు చర్చకు ఎంత వరకు వస్తుందో తెలియదు కానీ దేశంలో ఇప్పుడిది జరుగుతున్న చర్చనీయాంశమే. ఆయనే చెప్పినట్లు దేశ వ్యాప్తంగా 55% మంది బీసీలు ఉన్నారు, కానీ చట్టసభల్లో 20% కూడా ప్రాతినిధ్యం దక్కట్లేదన్నదీ వాస్తవమే. ఇందుకోసమే జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పించాలని ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టారు విజయసాయిరెడ్డి. ఆ పార్టీకి సంబంధించినంత వరకు రానున్న ఎన్నికలలో బిసి ఓట్లపై దృష్టి పెట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ క్రమంలోనే గతంలో హోదా, ఇప్పుడు లో 143 బీసీ కులాలున్నాయని, రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు ఉన్నారని తెలిపారు. ఇప్పుడున్న రిజర్వేషన్లు ప్రస్తుత జనాభాకు సరిపోవు కాబట్టే రిజర్వేషన్లు పెంచాలని ఆయన బిల్లులో పేర్కొన్నారు.

అయితే ఇప్పటికే తెలంగాణాలో బీసీలు రాజకీయ శక్తిగా ఎదగేందుకు స్థానిక సంస్థల్లో వారికి కల్పిస్తున్న రిజర్వేషన్లను 34 శాతం నుంచి బీసీల జనాభా ప్రాతిపదికన పెంచాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది, మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్లు, చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించే దిశగా తీర్మానంకూడా చేసింది. రాజకీయ రిజర్వేషన్ల విషయంపై అఖిలపక్షాన్ని ప్రధాని వద్దకు తీసుకెళ్లాలని నిర్ణ యించినా అది ఇంకా కార్యరూపం దాల్చలేదు. అయితే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో రిజర్వేషన్ల కల్పనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలిన విషయం ఇక్కడ గమనించాలి. .1994 నుంచి బీసీలకు 34% రిజర్వేషన్లు వర్తింప చేస్తున్నామని, 2006 ఎన్నికలను సైతం ఇదే విధంగా నిర్వహించామని, అందువల్ల బీసీలకు ప్రస్తుతం 34% రిజర్వేషన్లు కల్పిస్తున్నా మన్న తెలంగాణప్రభుత్వ వాదనను ధర్మాసనం నిర్ద్వంద్వంగా తోసివుచ్చింది. ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కలిపి మొత్తం 60.5% రిజర్వేషన్లు కల్పిం చడాన్ని సమర్థించుకుంటూ ప్రభుత్వం చేసిన వాదనలను హైకోర్టు తోసివు చ్చింది. రిజర్వేషన్లు 50% దాటడానికి వీల్లేదని తేల్చి చెప్పింది కూడా. దీనికి లోబడే ఎన్నికలు నిర్వహించడంతో పాటుజనాభాలో వెనుకబాటుతనాన్ని గుర్తించేందుకు పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని సూచించింది. అవసరమైన సమాచారాన్ని సేకరించి, ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి వాటిని విశ్లేషించిన తర్వాత బీసీల రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించింది.

అంతేకాక రిజర్వేషన్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండాలని చెప్పింది. రాజ్యాంగం నిర్దేశించిన విధానాలకు లోబడి రిజర్వేషన్లను ఖరారు చేయాలని ఆదేశిస్తూనే ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించిన విధంగానే బీసీలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగంలో ఎక్కడా లేదని తెలిపింది. అసాధారణ సందర్భాల్లోనే రిజర్వేషన్లు 50 శాతం దాటవచ్చునని సుప్రీంకోర్టు చెప్పిన దానిని, ఇక్కడ బీసీ రిజర్వేషన్ల పెంపునకు అన్వయించడం ఎంతమాత్రం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. రాజ్యాంగంలోని అధికరణం 243 డి(6) ప్రకారం ఆమోద యోగ్యమైన రిజర్వేషన్లు కల్పించే విషయంలో ప్రభుత్వం ఎటువంటి శాస్త్రీయ అధ్యయనం గానీ, సమాచార సేకరణ గానీ చేయలేదని వ్యాఖ్యానించింది. అలాగే విద్యా, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లను, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను ఒకే గాటన కట్టడానికి వీల్లేదని, స్థానిక సంస్థల్లో రిజర్వే షన్ల ఉద్దేశాలు వేరని ధర్మాసనం తేల్చింది. సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనాన్ని రాజకీయ వెనుక బాటుతనంగా చూడలేమని పేర్కొంది.

రిజర్వేషన్లు ఎక్కువ ఉన్నాయా..? తక్కు వ ఉన్నాయా..? అన్న విష యాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండాలని ధర్మాసనం సూచించింది. ఈ నేపధ్యంలో రాజకీయంగా వైసిపి ఏ ఉద్దేశంలో ఉన్నప్పటికీ రాజ్యాంగం ద్వారా బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలన్న వాదన సహేతుకం. మోదీ ప్రధాని అయిన తర్వాత ధనవంతులు గ్యాస్ సిలండర్ల సబ్సిడీ వదులు కోవాలని చెప్పగానే, లక్షల సంఖ్యలో స్పందించి స్వచ్ఛందంగా వదులు కున్నా రు. అదేవిధంగా రిజర్వేషన్ల వల్ల దశాబ్దాల నుంచి ఫలితాలు అనుభవి స్తున్న కుటుంబాలు కూడా వాటిని వదులుకుని, అర్హులైన అదే వర్గాలకు ఆ ఫలాలు అందించాలన్న సూచన అప్పట్లో భాజపేయుల నుంచే వచ్చినా, రిజర్వేషన్ తేనె తుట్టె కదిలి తేనెటీగలు తమనెక్కడ కుడతాయోనన్న భయంతో ఆ చర్చల్లోకి వారు మళ్లీ వెళ్లలేదన్నది వాస్తవం. మరి ఈ విషయంలో ఈ విషయమై పార్ల మెంటులో ఏ మేరకు చర్చ జరుగుతుందని అన్ని వర్గాలు ఎదురు చూస్తు న్నాయి. ●

ఎం.వి.ఎస్. సత్య, హైదరాబాద్
8333011972



ఇక ప్రపంచవ్యాప్తంగా థమ్స్ అప్

కోలకతా : ప్రముఖ శీతలపానీయాల సంస్థ కోకా కోలా దేశీయ బ్రాండ్ అయిన థమ్స్ అప్ కూల్ డ్రింక్‌ను ప్రపంచవ్యాప్తంగా ప్రవేశపెట్టబోతున్నట్లు ప్రకటించింది. ముందుగా ఆగ్నేయాసియా దేశాల్లో ప్రవేశపెడతామని సంస్థ వెల్లడించింది. 2018 మార్చి నాటికి దక్షిణాసియాలోని పలు ప్రాంతాల్లో థమ్స్ అప్‌ను ప్రవేశపెడతామని కోకా కోలా భారత్, నైరుతి ఆసియా విభాగం ప్రెసిడెంట్ టి. కృష్ణకుమార్ తెలిపారు. బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువకు చేరుకున్న తొలి దేశీయ బ్రాండ్ థమ్స్ అప్ అని, 2020 సంవత్సరం నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం కంటే చాలా ముందుగానే థమ్స్ అప్ లక్ష్యాన్ని చేరుకుందని కోకా కోలా తెలియజేసింది. భారత్‌లో కోకా కోలా కంపెనీకి థమ్స్ అప్‌తో పాటు 20 బ్రాండ్‌లు ఉన్నాయి. థమ్స్ అప్ 40 ఏళ్ల క్రితం బ్రాండ్. అమెరికాకు చెందిన పార్లే బిస్లరీ నుంచి 1993లో థమ్స్ అప్‌ను కోకా కోలా కొనుగోలు చేసింది.

ఎల్టీసీజీ ట్యాక్స్ దెబ్బకు కుప్పకూలిన మార్కెట్లు

- సెన్సెక్స్ 839 పాయింట్ల పతనం
- ఎల్టీసీజీ ట్యాక్స్ విధించాలని ప్రతిపాదించిన జైట్లీ
- ఇన్వెస్టర్లపై తీవ్ర ప్రభావం
- నిఫ్టీ 256 పాయింట్లు పతనం



ముంబయి : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్ దెబ్బకు భారతీయ స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. బడ్జెట్ ప్రవేశపెట్టిన మరుసటి రోజే పాతాళానికి పడిపోయాయి. ఈక్విటీల్లో దీర్ఘ కాలిక పెట్టుబడులపై వచ్చే లాభాలు రూ. 1 లక్ష దాటితే 10 శాతం ఎల్టీసీజీ ట్యాక్స్ విధించాలన్న జైట్లీ ప్రతిపాదన మార్కెట్లపై నెగటివ్ ప్రభావాన్ని చూపింది. ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బ తీసింది. దీనితో, పెట్టుబడిదారులు అమ్మకాలకు మొగ్గు చూపారు. పర్యవసానంగా శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ ఏకంగా 839 పాయింట్లు పతనమై 35,067 వద్ద ముగిసింది. నిఫ్టీ 256 పాయింట్లు కోల్పోయి 10,761కి పడిపోయింది. ఈ ఏడాదిలో అత్యధిక పతనం ఇదే కావడం గమనార్హం. దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టపోయాయి. ఒక్క ఐటి షేర్లు మాత్రం కాస్త ఫర్వాలేదనిపించాయి.

బిఎస్ఇ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:
కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (1.87%), షాపర్స్ స్టాప్ (1.84%), గుజరాత్ పిపావావ్ పోర్ట్ (1.48%), ఇన్ఫో ఎడ్జ్ (1.20%), టెక్ మహీంద్రా (1.05%).

టాప్ లూజర్స్ :
పిసి జ్యుయెలర్స్ (–24.40%), జీఎంఆర్ ఇన్‌ఫ్రా (–15.38%), బాంబే డయింగ్ (–13.41%), జిందాల్ సా లిమిటెడ్ (–13.23%), రిలయన్స్ నావల్ అండ్ ఇంజనీరింగ్ లిమిటెడ్ (–12.59%).

మార్కెట్ పతనానికి కారణాలివే

దీర్ఘ కాలిక మూలధన లాభం రూ. లక్ష మించితే 10 శాతం పన్ను విధించాలని బడ్జెట్‌లో ప్రతిపాదించడంపై మదుపరుల అసంతృప్తి.

ద్రవ్య లోటు అంచనాలు పెరగడంతో వృద్ధి రేటు కష్టమేనని కొన్ని రేటింగ్ సంస్థలు అభిప్రాయాలు వ్యక్తం చేయడం.

ఈక్విటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్‌ల నుంచి వచ్చే ఆదాయం పైనా 10 శాతం పన్ను కట్టవలసి రావడం.

అంతర్జాతీయ మార్కెట్లు సైతం ప్రతికూలంగా ఉండడం.



నోకియా8 స్మార్ట్ ఫోన్‌పై భారీ తగ్గింపు



న్యూఢిల్లీ : హెచ్ఎండి గ్లోబల్ సంస్థ తన నోకియా8 స్మార్ట్‌ఫోన్‌ను గత డాది సెప్టెంబర్ నెలలో విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈ సంస్థ నోకియా8 ఫోన్‌పై రూ. 8,000 వరకు ధరను తగ్గించింది. ఈ ఫోన్ ధర ఇంతకు ముందు రూ. 36, 999గా ఉండేది. దీనితో ఇప్పుడు ఈ ఫోన్‌ను వినియోగదారులు రూ. 28,999 ధరకే కొనుగోలు చేయవచ్చు. అదే విధంగా నోకియా 5కు చెందిన 3జిబి ర్యామ్ రియెంట్ ధరను కూడా రూ. 1000కి తగ్గించారు. దీనితో ఈ ఫోన్‌ను యూజర్లు రూ. 12,499 ధరకే కొనుగోలు చేయవచ్చు. ప్రస్తుతం నోకియా8 ఆండ్రాయిడ్ 7.0 నౌగాట్‌పై నడుస్తుంది. అయితే, ఇటీవలే ఆండ్రాయిడ్ 8.1 ఓరియో బీటా అప్‌డేట్‌ను విడుదల చేశారు.

ఐఫోన్ల అమ్మకాలు తగ్గినా లాభాల్లో రికార్డులు తిరగరాసిన యాపిల్

- డిసెంబర్ త్రైమాసికంలో రూ.1.28 లక్షల కోట్ల లాభం
- ఒక త్రైమాసికంలో అత్యధిక లాభంగా రికార్డు
- ఆదాయం రూ. 5.65 లక్షల కోట్లు
- అమ్మకాలు మాత్రం ఒక శాతం తగ్గుదల



కాలిఫోర్నియా : యాపిల్ లాభాల్లో సరికొత్త రికార్డు సృష్టించింది. ఒక త్రైమాసిక కాలంలో (క్వార్టర్) భారీ లాభాలను నమోదు చేసింది. 2017 ఏడాది చివరి క్వార్టర్ (అక్టోబర్ – డిసెంబర్)లో 20.1 బిలియన్ డాలర్ల లాభాన్ని ఆర్జించింది. దీనితో రెండు సంవత్సరాల క్రితం లాభాల పరంగా తాను నమోదు చేసిన రికార్డును సంస్థ మరొకసారి తిరగరాసింది. మన కరెన్సీలో చెప్పుకోవాలంటే రూ. 1.28 లక్షల కోట్ల లాభాలు వచ్చినట్లు. లాభాలకు ప్రధానంగా గత నవంబర్‌లో విడుదల చేసిన ఐఫోన్ ఎక్స్ తోడ్పడింది. అదే విధంగా, గత సెప్టెంబర్‌లో విడుదల చేసిన ఐఫోన్ 8 కూడా లాభాలకు కారణమైంది. అయితే, అమ్మకాలు మాత్రం స్వల్పంగా తగ్గాయి. అంతకు ముందు ఏడాది ఇదే కాలంతో పోలిస్తే గడిచిన డిసెంబర్ క్వార్టర్‌లో ఒక శాతం మేర అమ్మకాలు తగ్గాయి. 7.7 కోట్ల ఐఫోన్లను సంస్థ విక్రయించింది. కొత్తగా విడుదల చేసిన ఫోన్ల ధరలు అధిక స్థాయిలో ఉండడంతో లాభాల యాత్ర కొనసాగింది. అమ్మకాల ద్వారా ఆదాయం మాత్రం 13 శాతం అధికంగా 88.3 బిలియన్ డాలర్లు (రూ. 5.65 లక్షల కోట్లు)గా నమోదైంది. ఐఫోన్ ఎక్స్ తమ అంచనాలను అధిగమించిందని, నవంబర్ నుంచి ఇది ప్రతి వారం అత్యధికంగా విక్రయమవుతున్న మోడల్‌గా ఉందని యాపిల్ సిఇఒ టిమ్ కుక్ తెలియజేశారు.

ఫ్లిప్‌కార్ట్‌లో రూ. 55 వేల ఐఫోన్ బుక్ చేస్తే పది రూపాయల సబ్బు బిళ్ల వచ్చింది

- లబోదిబోమంటున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్
- పార్శిల్ విప్పి విస్తుపోయిన యువకుడు
- పోలీసులకు ఫిర్యాదు
- దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పిన ఫ్లిప్‌కార్ట్



ముంబయి : ఐఫోన్ బుక్ చేస్తే డిటర్జెంట్ సోప్ పంపిన ఫ్లిప్‌కార్టుపై కేసు నమోదైంది. ముంబయికి చెందిన 26 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తబ్రేజ్ మెహబూబ్ నగ్రాలి ఇ–కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌లో ఐఫోన్–8 బుక్ చేశాడు. ఫోన్ ఖరీదు రూ. 55 వేలను ముందుగానే చెల్లించాడు. జనవరి 22న ఫ్లిప్‌కార్ట్ నుంచి పార్సిల్ రాగా, ఆనందంతో విప్పి చూసిన అతడికి లోపల సబ్బు బిళ్ల కనిపించింది. విస్తుపోయిన తబ్రేజ్ లబోదిబోమంటూ సెంట్రల్ ముంబయిలోని బైకుల్లా పోలీసులను ఆశ్రయించాడు. జరిగిన మోసంపై అతను ఫిర్యాదు చేశాడు. అతరి ఫిర్యాదు మేరకు ఫ్లిప్‌కార్ట్‌పై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు బైకుల్లా పోలీస్ స్టేషన్ సీనియర్ సిఐ అవినాష్ షింగ్టే తెలిపారు. ఈ ఘటనపై స్పందించిన ఫ్లిప్‌కార్ట్ అధికార ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నట్లు తెలియజేశారు.

అధిక రుణ భారంతో వృద్ధి కష్టమే

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వంపై అధిక రుణ భారం దేశ వృద్ధి రేటును నిరోధించే అవకాశం ఉందని ఫిచ్ రేటింగ్స్ అభిప్రాయపడింది. 2018 –19 ఆర్థిక సంవత్సరానికి గానూ కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ద్రవ్య లోటు 3.5 శాతంగా ఉండే అవకాశం ఉందని మంత్రి అంచనా వేశారు. దీనిపై ఫిచ్ శుక్రవారం స్పందించింది. ఈ బడ్జెట్‌తో ప్రభుత్వానికి ఎదురయ్యే రుణ భారం దేశ వృద్ధి రేటును నిరోధించే అవకాశాలు కనిపిస్తున్నాయి అని ఫిచ్ రేటింగ్స్ డైరెక్టర్, భారత ప్రైమరీ సావరీన్ అనలిస్ట్ థామస్ రూక్మేకర్ అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గానూ ద్రవ్య లోటు 3.2 శాతంగా ఉండే అవకాశం ఉందని అంచనా వేయగా తాజాగా బడ్జెట్ సమయంలో అది 3.5 శాతానికి పెరిగే అవకాశం ఉందని జైట్లీ సూచించారు. ఇక వచ్చే ఆర్థిక సంవత్సరానికి లోటు 3.3 శాతంగా అంచనా వేశారు.

భారీగా పెరిగిన బజాజ్ అమ్మకాలు



న్యూఢిల్లీ : ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ బజాజ్ అమ్మకాలు భారీగా పెరిగాయి. గత ఏడాది జనవరితో పోలిస్తే ఈ జనవరిలో 46 శాతం అమ్మకాలు పెరిగినట్లు బజాజ్ వెల్లడించింది. గతంలో 2,41,917 యూనిట్ల అమ్మకాలు జరగగా, ఈసారి అదే సమయంలో 3,53,147 వాహనాల అమ్మకాలు జరిగినట్లు సంస్థ తెలిపింది. దేశీయంగా మొత్తం అమ్మకాలు 50 శాతం పెరిగాయని సంస్థ తెలియజేసింది. దేశీయ మార్కెట్‌లో గత ఏడాది జనవరిలో 1,35,188 యూనిట్లు అమ్ముడుపోగా, ఈ ఏడాది జనవరిలో 2,02,193 యూనిట్లు అమ్ముడుపోయినట్లు బజాజ్ ఒక ప్రకటనలో తెలిపింది. దేశీయంగా మోటార్‌సైకిళ్ల అమ్మకాల్లోనూ 36 శాతం పెరుగుదల కనిపించినట్లు, గత జనవరిలో 1,19,803 యూనిట్ల అమ్మకాలు జరగగా, ఇప్పుడు 1,63,111 వాహనాలు అమ్మినట్లు సంస్థ తెలియజేసింది. అదే విధంగా దేశీయ మార్కెట్‌లో కమర్షియల్ వాహనాల అమ్మకాలు భారీగా 154 శాతం పెరిగినట్లు బజాజ్ వెల్లడించింది. గతంలో 15,385 వాహనాలు అమ్ముడుపోగా, ఈ జనవరిలో 39,082 వాహనాలు అమ్ముడైనట్లు సంస్థ తెలిపింది. తమ ఎగుమతులు కూడా 41 శాతం పెరిగాయని సంస్థ తెలిపింది. గత ఏడాది జనవరిలో 1,06,729 వాహనాలు ఎగుమతి చేయగా ఇప్పుడు 1,50,954 వాహనాలు ఎగుమతి చేసినట్లు బజాజ్ వెల్లడించింది.

మరోమారు తెరపైకి బోఫోర్స్

న్యూఢిల్లీ : బోఫోర్స్ ముడుపుల కేసులో నిందితులపై నమోదైన అభియోగాలను తోసివుచ్చుతూ 2005లో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీబీఐ శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ కేసులో హిందుజా సోదరులు సహా నిందితులందరినీ నిర్దోషులుగా పేర్కొంటూ 2005, మే 31న ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీబీఐ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే 12 ఏళ్ల జాప్యం తర్వాత బోఫోర్స్ కేసుపై అప్పీల్‌కు వెళ్లడానికి అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ విముఖత చూపుతూ చేసిన సూచనల నేపథ్యంలో సీబీఐ ఈ పిటిషన్ దాఖలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. సీబీఐ తన వాదనకు మద్దతుగా చూపిన కీలక పత్రాలు, ఆధారాలతో న్యాయనిపుణులు సంతృప్తి వ్యక్తం చేయడంతో హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేసేందుకు దర్యాప్తు సంస్థ సుప్రీంను ఆశ్రయించిందని సమాచారం. ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీబీఐ సుప్రీం తలువుతడితే న్యాయస్థానం పిటిషన్‌ను తోసివుచ్చవచ్చంటూ అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి నివేదించారు. బోఫోర్స్ కేసులో అవినీతి నిరోధక చట్టం, మోసం, నేరపూరిత కుట్ర వంటి అభియోగాలతో ఏబీ బోఫోర్స్ అప్పటి అధ్యక్షుడు మార్టిన్ అర్డ్బో, దళారీ విన్‌చద్దా, యూరప్‌కు చెందిన పారిశ్రామికవేత్తలు హిందుజా సోదరులపై 1990, జనవరి 22న సీబీఐ ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది.



కొత్తగా రెండు ప్రభుత్వ సంస్థల ఏర్పాటు

● ఒకటి కంటెంట్ కార్పొరేషన్ ● మరొకటి డ్రోన్స్ కార్పొరేషన్

ఎపి మంత్రి మండలి ఆమోదం

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ ఏపీ కంటెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర మంత్రిమండలి శుక్రవారం సమావేశంలో ఆమోదించింది. ఎపిఎస్ఎఫ్ఎల్‌కు సబ్సిడరీగా ఇది పని చేస్తుంది. విజ్ఞానశాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం, పరిపాలన, విద్య, రాజ్యాంగం, ప్రసారం, సాంఘిక సంస్కరణలు, ఆర్థిక శాస్త్రం, రాజకీయాలు మొదలైన వాటికి సంబంధించిన అనేక అంశాలలో నిరంతర పరిశోధన అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. కంటెంట్ కార్పొరేషన్ ఈ బాధ్యతలు నిర్వహించనున్నది. ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు కూడా రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించింది. ప్రస్తుతం విస్తృతంగా పెరిగిన ప్రభుత్వావసరాలు, ప్రైవేట్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రోన్లకు ప్రత్యేకంగా కార్పొరేషన్ అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. పోలీస్, మైనింగ్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, అగ్రికల్చర్, జల వనరులు, అర్బన్ డెవలప్‌మెంట్, సర్వేలు, టూరిజం, ఎస్సెట్ మానిటరింగ్ తదితర సేవలకు వీటిని వినియోగించనున్నారు. టూడీ, త్రిడీ మోడల్స్‌లో హై రిజల్యూషన్ వీడియోలు తీసేందుకు, ఫోటోలు క్యాప్చర్ చేసేందుకు డ్రోన్లను విస్తృతంగా ఉపయోగిస్తారు.

ఈ వ్యవహారాలన్నీ డ్రోన్ కార్పొరేషన్ పర్యవేక్షిస్తుంది. ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా దీన్ని ఏర్పాటు చేస్తారు. గుంటూరు జనరల్ ఆసుపత్రిలో 597 పడకలతో మాతా శిశు ఆరోగ్య కేంద్రం 'మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్' ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రూ. 65 కోట్ల వ్యయంతో నెలకొల్పే 'ఎంసీహెచ్'ను 'గుంటూరు మెడికల్ కాలేజ్ అలుమ్నీ ఆఫ్ నార్త్ అమెరికా' ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేస్తారు. ఇందులో జీఎంసిఎఎన్ఎ రూ. 30 కోట్లు అందిస్తుంది. జి ప్లస్ 5లో భవనాన్ని నిర్మిస్తారు. ప్రసూతి కోసం 300 పడకలు, చిన్నారుల కోసం 200, పిఐసియు కోసం 27, ఎస్ఐసియు కోసం 30, ఎన్ఐసియు కోసం 40 పడకలు వంతున ఏర్పాటు చేస్తారు. 30 ఫ్యాకల్టీ రూములు, 300 మందికి సరిపడా కాన్ఫరెన్స్ హాలు నిర్మిస్తారు. 2,34,420 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆసుపత్రి నిర్మితం కానున్నది. ప్రపంచ బ్యాంక్ సహకారంతో రాష్ట్ర ఆరోగ్య రంగాన్ని పటిష్ఠం చేయాలన్న ప్రతిపాదనను మంత్రి మండలి ఆమోదించింది. రాష్ట్రంలో వైద్య మౌలిక వసతులను కల్పించేందుకు ప్రపంచ బ్యాంక్ నుంచి రుణం తీసుకునేందుకు మంత్రి మండలి అనుమతి ఇచ్చింది. రాష్ట్రంలో వైద్య మౌలిక వసతుల కల్పనకు రూ. 4,807 కోట్లు అవసరం అని ప్రతిపాదించగా, ఇందులో ప్రపంచ బ్యాంక్ నుంచి 70 శాతం (రూ. 3,365 కోట్లు) రుణంగా తీసుకోవాలని, మిగిలిన 30 శాతం (రూ. 1,442 కోట్లు) రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టాలని నిర్ణయించారు. ఈ నిధులతో రాష్ట్ర వైద్య రంగంలో మౌలిక వసతులను కల్పిస్తారు.

ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లుగా అభివృద్ధి



చేయడం, ఆసుపత్రులలో నాణ్యత ప్రమాణాలు పెంపొందించడం, పేషెంట్ సేఫ్టీ తదితర అంశాలపై దృష్టి పెడతారు. వైద్య సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిస్తారు. పట్టణ ప్రాంతాలలో ప్రభుత్వం చేపడుతున్న 5 లక్షల ఇళ్ల నిర్మాణానికి ఏపీటీడ్కో నిధులు సమకూర్చునేందుకు బ్యాంకులకు ప్రభుత్వం హామీగా ఉండేందుకు మంత్రి మండలి అంగీకారం తెలిపింది. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో రూ. 38,265 కోట్ల వ్యయమయ్యే 5 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని చేపడుతోంది. ఈ హౌసింగ్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 13,035 కోట్లు, కేంద్రం రూ. 7,500 కోట్లు భరిస్తాయి. మిగిలిన మొత్తాన్ని లబ్ధిదారుడు సమకూర్చుకుంటాడు. రాష్ట్రంలోని పార్లమెంట్ నియోజకవర్గాలలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టుల రూపకల్పనకు ఏర్పాటు చేసిన 'మెంబర్స్ ఆఫ్ పార్లమెంట్ అలయెన్స్ ఫర్ కలెక్టివ్ ట్రాన్స్‌ఫర్మేషన్' ట్రస్టుకు రూ. కోటీ 20 లక్షలు విడుదల చేయాలని మంత్రిమండలి నిర్ణయం. బాపట్ల ఎంపీ మాల్యాద్రి శ్రీరామ్ అభ్యర్థన మేరకు ఈ ట్రస్టుకు నిధులు అందిస్తున్నారు. ఈ పనులకు సంబంధించిన పురోగతిని ఎప్పటికప్పుడు ప్రణాళిక శాఖకు అందించాలని నిబంధన విధించింది. 'బాలామృతం' వంటి పౌష్టికాహారం తయారు చేసే కర్మాగారం కోసం టాటా ట్రస్టుతో ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ (ఎస్‌పీవీ) ఏర్పాటు చేయడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మహిళలకు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని ఈ ట్రస్టు ఎటువంటి లాభాపేక్ష లేకుండా తయారు చేసి అందిస్తుంది. టీటీడీ పరిధిలోని అప్పలాయగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో 8 పోస్టుల ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. హైకోర్టు ఆదేశానుసారం ఆలయంలో పని చేస్తున్న 8 మంది పోస్టులను రెగ్యులర్ చేయడానికి ఈ పోస్టులకు అనుమతి ఇచ్చింది. ఈ పోస్టుల వల్ల ఏటా రూ. 22,53,672 ఖర్చు కానున్నది.

ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ (రిఫామ్స్) (అమెండ్‌మెంట్) ఆర్డినెన్స్, 2017 స్థానంలో బిల్లు ప్రవేశపెట్టడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రానున్న శాసనసభ సమావేశాలలో ఈ బిల్లు ప్రవేశపెడతారు. పోలవరం ప్రాజెక్టు పనులకు సంబంధించి ప్రత్యేక ముందస్తు నిధులను (స్పెషల్ ఇంప్రెస్ట్ అమౌంట్) పెంచుతూ మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ మొత్తాన్ని రూ. 150 కోట్ల నుంచి రూ. 160 కోట్లకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. గోరకల్లు బైపాస్ కెనాల్ పనులకు చేపట్టిన కాంట్రాక్టర్‌కు ఫుల్ అండ్ ఫైనల్ సెటిల్మెంట్ అమౌంటు కింద రూ. 4,78,77,638లను చెల్లించడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం దేవునిపాలవలస గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు 13.58 ఎకరాల ప్రభుత్వ భూమిని విశాఖ ఏపిఐఐసి జోనల్ మేనేజర్‌కు ఉచితగా అప్పగించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. విశాఖ జిల్లాలోని అనకాపల్లి, పూడిమడక, విజయరాంపుర, అగ్రమారం, గుర్రంపాలెం గ్రామాలలో 90.72 ఎకరాల ఎ.డబ్ల్యు.డి., పోరంబోకుగా వర్గీకరించిన భూమిని ఇండస్ట్రియల్ సెజ్ విస్తరణకు, ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు ఉచితంగా కేటాయించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం గ్రామంలో ఎ.డబ్ల్యు.డి.గా వర్గీకరించిన 3.43 ఎకరాల భూమిని ఇండస్ట్రియల్ యూనిట్ల ఏర్పాట్లకు గాను ఏపీఐఐసికి అప్పగించే ప్రతిపాదనను మంత్రి మండలి ఆమోదించింది. చిత్తూరు జిల్లా పలమనేరు మండలం నాగమంగళం గ్రామంలో 7.44 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండ స్ట్రియల్ పార్కు నెలకొల్పేందుకు ఉచితంగా కేటాయించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది.

చిత్తూరు జిల్లా మదనపల్లి మండలం, మొలకలదిన్నె గ్రామంలో 24.13 ఎకరాల భూమిని ఇండస్ట్రియల్ పార్కు నెలకొల్పేందుకు ఏపీఐఐసీకి అప్పగించే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. చిత్తూరు జిల్లా బి. కొత్తకోట మండలం కోటవూరు గ్రామంలో3.74 ఎకరాల ప్రభుత్వ భూమిని హార్సిలీ హిల్స్‌లో హై ఆల్టిట్యూడ్ క్రీడా శిక్షణ కేంద్రం ఏర్పాటు కోసం విజయవాడలోని స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్, ఎండీకి ఉచితంగా అప్పగించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. అనంతపురం జిల్లా కుదేరు మండలం కుదేరు గ్రామంలో ఏపీఐఐసికి ఇప్పటికే అప్పగించిన 421.37 ఎకరాల భూమిలో 16.50 సెంట్ల భూమిని వెనక్కి తీసుకుని ఎన్.ఆర్.ఇ.డి. క్యాప్ వైస్ చైర్మన్, ఎండీకి ముందస్తుగా స్వాధీనం చేసే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు దఖలు పరిచే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరు గ్రామంలో 25 ఎకరాల ప్రభుత్వ భూమిని సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా అండ్ నాచురోపతీ స్థాపనకు విజయవాడలో ఉన్న ఆయుష్ ఎక్స్ అఫీషియో కార్యదర్శికి అప్పగించే ప్రతిపాదనను రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించింది.

మొదటి పేజీ తరువాయి

జాగ్రత్తగా ఉండండి

తప్ప బహిరంగంగా పని చేయలేదని గుర్తుచేసుకున్నారు. మోదుగుల, నామా లాంటి వారిపై దాడులకు తెగబడ్డారన్నారు. పెద్దమ్మనే కాదు చిన్నమ్మను కూడా గుర్తుంచుకోవాలి అన్నారే తప్ప ఏపీకి జరుగుతున్న అన్యాయంపై చర్చించలేదని విమర్శించారు. రాజ్యసభలో మాత్రం ప్రత్యేకహోదా కోసం వెంకయ్య పట్టుబట్టి వదిలేశారని, ఆనాడు టీడీపీ ఎంపీల నిరసనను పట్టించుకోలేదని చంద్రబాబు అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమన్వయ కమిటీ సమావేశంలో చర్చించారు. బడ్జెట్‌లో కర్ణాటక, మహారాష్ట్రకు అధిక ప్రాధాన్యమిచ్చారని, కొత్తగా ఏర్పాటైన ఏపీకి ఎలాంటి కేటాయింపులు లేవన్నారు. బడ్జెట్ కేటాయింపులపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని తెలిపారు. బడ్జెట్ చూసిన తర్వాత ఎంపీలందరూ బాధపడ్డారని సీఎం అన్నారు. అన్ని రాష్ట్రాలకు సమానంగా ఇస్తే ఏ బాధ ఉండేదికాదు అని అభిప్రాయపడ్డారు. కేంద్రం నుంచి అన్ని రాష్ట్రాలకు వస్తున్నట్లు మనకు వస్తున్నాయని, ఏపీని ఆదుకోవడానికి మీరు ప్రత్యేకంగా ఏం ఇచ్చారని చంద్రబాబు ప్రశ్నించారు. బీజేపీ నేతలు కొత్తగా ఏం తెచ్చారో చెప్పాలన్నారు. తాము బయటకు వస్తే కావాల్సినవి అడిగే వారెవరన్నారు. మమ్మల్ని విమర్శించే ప్రతిపక్షం ఏం చేస్తుందో చెప్పాలని చంద్రబాబు నిలదీశారు. సొంత మీడియాలో ఇష్టానుసారంగా తప్పుడు కథనాలు వేస్తున్నారని మండిపడ్డారు. మీడియా అంతా ఏపీకి అన్యాయం జరిగిందని ప్రస్తావిస్తే సాక్షి పత్రిక మాత్రం టిడిపి వల్లే ఏపీకి అన్యాయమని రాసిందని చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

ఏపీపై కేంద్రానికి చిన్నచూపెందుకు

ఎరిపాలన బాగోలేకపోతే ఏ ప్రభుత్వాన్నీ ప్రజలు ఉపేక్షించరనడానికి రాజస్థాన్ ఉపఎన్నికలే ఉదాహరణ అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. తన నివాసంలోని ప్రజాదర్బారు హాలులో నిర్వహించిన తెదేపా సమన్వ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయమే ప్రధానాంశంగా ఈ సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర విభజన నాటి పరిస్థితులు నేతలకు గుర్తు చంద్రబాబు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసింది కాబట్టే 125ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ రాష్ట్రంలో నామరూపాల్లేకుండా పోయిందని చంద్రబాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో కేసీఆర్‌తో, ఏపీలో జగన్‌తో లాలూచీ పడి రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించిందన్నారు. రెండు రాష్ట్రాల్లోనూ తెలుగుదేశం పార్టీని దెబ్బ తీసేందుకే రాష్ట్ర విభజనకు ప్రణాళికలు రచించిందని ఆరోపించారు. తాను మాత్రం రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు న్యాయం చేయాలని పట్టుబట్టినట్లు తెలిపారు. విభజన వల్ల అన్యాయం జరిగినా కేంద్రంతో సంబంధాలు ఉంటేనే రాష్ట్రానికి ఉపయోగమని భావించి ఎన్నికల ముందు బీజేపీతో పొత్తు పెట్టుకున్నట్లు చంద్రబాబు వివరించారు.

కేంద్ర బడ్జెట్ దారుణంగా ఉందని చంద్రబాబు అన్నారు. కర్ణాటక, ముంబై, అహ్మదాబాద్‌లకు బాగానే కేటాయింపులు చేసినప్పుడు ఏపీ పట్ల ఎందుకు చిన్నచూపు చూశారని ప్రశ్నించారు. ఇలాగైతే ప్రజల్లోకి ఎలా పోతాం అని పార్టీ ఎంపీలు, నేతలు అభిప్రాయపడ్డారని సీఎం తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సంబరాలు కూడా జరుపుకోలేని పరిస్థితుల్లో తాము ఉన్నామన్నారు. ఈ సమావేశంలో పలువురు మంత్రులు స్పందిస్తూ రాష్ట్రానికి సంబంధించి హామీలన్నీ నెరవేర్చామనే భావనలో బీజేపీ వాళ్లు ఉన్నారని అన్నారు. అమిత్‌షాతో జరిగిన సమావేశంలోనూ ఇదే విషయం వ్యక్తమైందని వారు ముఖ్యమంత్రికి స్పష్టం చేశారు.

సకల జన శ్రేయస్సే బడ్జెట్ లక్ష్యం

ప్రయోజనం కలుగుతుంది. ఆయుష్మాన్‌భవ భారత్ కింద రెండు పథకాలను ప్రకటించారు. జాతీయ ఆరోగ్య పరిరక్షణ పథకం కింద చికిత్స పొందడానికి చేరిన కుటుంబానికి రూ.5లక్షల వరకూ కవరేజీ లభిస్తుంది. 50కోట్ల మంది లబ్ధి పొందనున్నారు. ప్రపంచంలో ప్రభుత్వ నిధులతో నడిచే ఆరోగ్య పథకాల్లో ఇదే అతి పెద్దది. ప్రస్తుతం రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన కింద పేద కుటుంబాలకు వార్షిక కవరేజీ రూ. 30వేల మేర మాత్రమే లభిస్తోంది. కాగా రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని.. దళితులు, గిరిజనులు, వయోధికులు, చిన్నతరహా పారిశ్రామికవేత్తలు... ఇలా భిన్నవర్గాల వారికి ప్రయోజనం కలిగేలా మోడీ సర్కారు కొత్త బడ్జెట్‌లో నిర్ణయాలు తీసుకుంది. అయితే నోట్ల రద్దు, డిజిటల్ పేమెంట్ సిస్టం, జీఎస్టీ తదితర విప్లవాత్మక మార్పుల నేపథ్యంలో ఇన్నాళ్లూ బీజేపీకి, మోడీ నాయకత్వానికి వెన్నుదన్నుగా నిలిచిన మధ్య తరగతి వర్గానికే ఈ బడ్జెట్‌లో ఎటువంటి ఉపశమనాన్నీ ఇవ్వకపోవడం ఆశ్చర్యకరమని విశ్లేషకులు అంటున్నారు. తమకూ ఎంతోకొంత ప్రయోజనం కలిగించే పథకాలు ఉండొచ్చని ఎంతో ఆశగా ఎదురుచూసిన సగటు వేతన జీవులకు జైట్లీ బడ్జెట్ షాక్ ఇచ్చిందనే చెప్పాలి. రూ.40 వేల స్టాండర్డ్ డిడక్షన్ నిబంధనను తిరిగి ప్రవేశపెట్టడం మినహా ఉద్యోగులకు కొత్త బడ్జెట్ ద్వారా ఒరిగిందేమీ లేదు. వ్యవసాయంలో ఖర్చు తగ్గి, రాబడి పెరగాలనే సంకల్పంతో ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్‌లో వివిధ చర్యలను ప్రకటించారు. రైతులకు పంటల బీమా, మద్దతు ధరలు, వ్యవసాయ మార్కెట్లు, రుణాలు, అందరికీ ఆరోగ్య బీమా వంటివాటిపై ఈసారి బడ్జెట్‌లో దృష్టిసారించారు. ఎందుకంటే, మన దేశ జనాభా దాదావు 130 కోట్లు ఉంటే.. అందులో 68 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్నవారే. గ్రామీణ ప్రాంత ప్రజల్లో వ్యతిరేకత ప్రభావాన్ని ఇప్పటికే మోడీ ప్రభుత్వం గతంలో జరిగిన గుజరాత్ సహా పలు రాష్ట్రాల్లో చవిచూసింది. అందుకే ఇప్పుడు



ముందు జాగ్రత్త తీసుకుందనే విమర్శలు తలెత్తుతున్నాయి.

పునర్విభజన హుళక్కే!



తెలుగుదేశం పార్టీ, ఇటు టీఆర్ఎస్ పార్టీలు నమ్మకంగా ఎదురుచూస్తున్నాయి. తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రులు ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడల్లా నియోజకవర్గాల పునర్విభజన అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది.

చాలాకాలం తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా తెలుగు రాష్ట్రాల బీజేపీ పార్టీ కోర్ కమిటీతో ఈ అంశం స్పష్టం చేసినట్లు సమాచారం. . ఈ భేటీలో ప్రధానంగా రెండు తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు గత రెండేళ్ల నుంచి డిమాండ్ చేస్తున్న, నియోజకవర్గ పునర్విభన చర్చకు వచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పునర్విభజన వల్ల రాజకీయంగా పార్టీకి వచ్చే లాభనష్టాలపై అమిత్షా ఆరా తీయగా నియోకవర్గాల పునర్విభజన వల్ల తెలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలకే మేలు జరుగుతుందని పార్టీ నేతలు ఆయన దృష్టికి తీసుకవచ్చినట్లు సమాచారం. అయితే ఈ అంశాన్ని ఇంతకే వదిలివేయాలని, నియోజకవర్గాల పునర్విభజన ఉండబోదని కుండబద్దలు కొటిట మరీ పార్టీ నేతలకు స్పష్టం చేశారు.

టీఆర్ఎస్, టీడీపీకి ఇబ్బందికర పరిస్థితి

తెలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న టీఆర్ఎస్, టీడీపీ పార్టీకి ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. ఇతర పార్టీల నుంచి భారీ ఎత్తున వలసలు రావడంతో నియోజకవర్గ పునర్విభజన జరగకుంటే ఆ పార్టీ నేతలకు ఎలా బుజ్జగించాలని ఆలోచన చేస్తున్నారు. ఇంత కాలంగా నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని, అప్పుడు నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుందని, దీంతో ఎక్కడో ఒకచోట వారికి అవకాశం కల్పిస్తామంటూ ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం కేసీఆర్ భరోసా ఇస్తూ వస్తున్నారు. అయితే నియోజకవర్గాల పునర్విభజన ప్రస్తుతం ఉండబోదని ఆయన స్పష్టం చేయడంతో ఇద్దరు చంద్రులకు తీవ్ర ఇబ్బందికరపరిస్థితి ఎదురవుతుందని రాజకీయపండితులు అంటున్నారు. తెలంగాణాలో ప్రస్తుతం 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను విభజన జరిగితే 153అసెంబ్లీ నియోజకవర్గాలుగా అవరిస్తాయని భావిస్తూ వస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఉన్న 175 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను 225కు పెరుగుతాయని ఆశించారు.

రెండు దఫాలు యథాతథం

తెలుగు రాష్ట్రాలలో 2019, 2026 నందు రెండు దఫాల ఎన్నికల నియోజకవర్గంలో యథాతథంగా ఉండబోతున్నట్లు సమాచారం. నియోజకవర్గ పునర్విభజన 2026లోనే జరుగుతుందని.. అంతవరకు తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో నియోజకవర్గాల సంఖ్య పెరగదని.. 2019,2024 ఎన్నికలు ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాల ఆధారం జరుగుతున్నాయని అమిత్‌షా స్పష్టం చేసినట్లు సమాచారం.

ఫిరాయింపుదారులు లబోదిబో

అధికారపార్టీలోకి ఫిరాయించిన నేతలు అమిషా షాక్ ఇచ్చారు. భారీ ఎత్తున రెండు రాష్ట్రాల్లోని అధికారపార్టీలలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు తమ పరిస్థితి ఎంటని? తలలు పట్టుకుంటున్నారు. ఫిరాయింపుదారులు ఓ పక్క రాజకీయ భవిష్యత్ గురించి ఆలోచిస్తుంటే మరో పక్క ముఖ్యమంత్రులకు ఈసారి టికెట్ల ఎంపిక తలకుమించిన భారంగా మారనుంది. ఈ మేరకు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో...ఫిరాయింపుదారులకు ఎలా సర్దుబాటు చేస్తారో వేచిచూడాల్సిందే మరీ...!


మేఘాలయ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థుల జాబితా

● 45 మందితో అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన బీజేపీ
● ఇంతకుముందే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా



షిల్లాంగ్: మేఘాలయ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. 45మంది అభ్యర్థులతో అసెంబ్లీ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ జాబితాను ప్రకటించింది. ఇంతకుముందే త్రివుర, మేఘాలయ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. మేఘాలయకు 57 మంది, త్రివురకు 56 మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. కాంగ్రెస్ విడుదల చేసిన జాబితా మేరకు మేఘాలయ ముఖ్యమంత్రి ముకుల్ సంగ్మా సాంగ్సాక్, అంపతి నియోజకవర్గాలు రెండింటిలోనూ పోటీ చేయనున్నారు. త్రివుర అసెంబ్లీకి ఫిబ్రవరి 18న ఎన్నికలు జరగనుండగా, నాగాలాండ్, మేఘాలయ అసెంబ్లీలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు జరగనున్నాయి. ఈ మూడు రాష్ట్రాల్లోనూ మార్చి 3న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

కాస్‌గంజ్ అల్లర్లపై రాజ్యసభలో రభస



న్యూఢిల్లీ: ఉత్తర్‌ప్రదేశ్ కాస్‌గంజ్ ఘర్షణలతో సహా, ఢిల్లీ సీలింగ్ డ్రైవ్‌పై విపక్షాల ఆందోళనలతో రాజ్యసభ వాయిదా పడింది. ఉదయం సభ ప్రారంభమైన వెంటనే కాస్‌గంజ్‌లో కొద్దిరోజులుగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడడంపై ఎస్పీ సభ్యుడు రామ్‌గోపాల్ యాదవ్ ప్రస్తావించారు. గణతంత్ర దినోత్సవం నాడు వీహెచ్‌పీ, ఏబీవీపీ ర్యాలీపై జరిగిన దాడిలో ఒక యువకుడు మృతి చెందిన తరువాత కాస్‌గంజ్‌లో జరిగిన హింసను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం, పోలీసుల సహకారంతోనే అల్పసంఖ్యాక వర్గీయులపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. కాస్‌గంజ్ వ్యవహారంపై నోటీసులు ఇవ్వాలని, అప్పటి వరకు ఆ విషయం గురించి ప్రస్తావించడం జరగదని డిప్యూటీ ఛైర్మన్ కురియన్ తెలిపారు. ఢిల్లీలో జరుగుతున్న సీలింగ్ డ్రైవ్ గురించి ఆప్ సభ్యులు కూడా నిరసనలు తెలపడంతో సభలో కొద్దిసేవు గందరగోళం నెలకొంది. దీంతో సభను కాసేవు వాయిదా వేశారు. ఇదిలావుండగా కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు సరిగా లేవంటూ రాజ్యసభలో కాంగ్రెస్‌పార్టీ నిరసన చేపట్టింది. ఆంధ్రప్రదేశ్‌ను రక్షించండి అంటూ కేవీపీ రామచంద్రరావు ప్లకార్డులను ప్రదర్శించారు. రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ కురియన్ కుర్చీ వద్ద కాంగ్రెస్ సభ్యులు నిలబడ్డారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయంపై నినాదాలు చేశారు. చాలాసేవు వారిని వారించిన కురియన్ చివరికి సభను వాయిదా వేశారు. బయటకు వచ్చిన తరువాత కేవీపీ ప్లకార్డులను పట్టుకుని నిరసన కొనసాగించారు.

మొదటి పేజీ తరువాయి

దేశం దృష్టి మేడారంపై పడాలి




త్యాగమయమైన జీవితాన్ని సూచిస్తుందన్నారు. వనదేవతల మార్గంలో నడుచుకుందామన్నారు. గతంలో ఓ సారి సాధారణ పౌరుడిగా జాతరకు వచ్చినట్లు వెంకయ్య గుర్తు చేశారు. అయితే ఈ సారి జాతరలో అద్భుత దృశ్యం కనిపించిందన్నారు. జాతర దేశవ్యాప్తం కావాలని, మరింత గుర్తింపు రావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉత్సవాలు, పండుగలు అంటే తనకు ఇష్టమని, ఎందుకంటే అవి మన పూర్వీకులు అందించారని, దేశ సమైక్యతను, విశిష్టతను అవి చాటిచెబుతాయన్నారు. తెలంగాణలో జరుగుతున్న మేడారం ఆధ్మాతిక సంపదకు గుర్తింపుగా మిగులుతుందన్నారు. దేవతల ఆరాధనతో జీవితాలు సుఖమయం కావాలన్నారు.

ఏపీలో శాంసంగ్ గ్లోబల్ ఈ కామర్స్



ఆయన ఎన్నారై తెదేపా నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ గడిచిన మూడు ఏళ్లలో రాష్టం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గ్రామీణాభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, ఎల్ఈడీ లైట్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పంచాయతీ రాజ్ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పారిశ్రామిక అభివృద్ధి పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు. కియా లాంటి కార్ల కంపెనీ రాష్ట్రానికి వచ్చిందని, ఐటీ రంగం అభివృద్ధికీ అనేక చర్యలు తీసుకుంటున్నట్లు లోకేశ్ వివరించారు. ఫ్రాంక్లిన్, ఎఎన్ఎస్ఆర్, కాన్స్యూయెంట్, జోహో లాంటి కంపెనీలు రాష్టానికి వచ్చాయన్నారు. ఎన్ఆర్ఐలకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇస్తామని, దీనికి అందరూ సహకరించాలని లోకేశ్ కోరారు.



నేడు గుంటూరు జిల్లాలో పర్యటించనున్న ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

సూర్య జనరల్ బ్యూరో అమరావతి: భారత దేశ ఉప రాష్ట్రపతి యం. వెంకయ్య నాయుడు ఈనెల 3న గుంటూరు జిల్లాలో జరుగనున్న పలు కార్యక్రమాలలో పాల్గొం టారు. ముందుగా 3న ఉదయం 8-గంటలకు గన్నవరం విమానా శ్రయం నుం డి హెలికాప్టర్‌లో బయలుదేరి ఉద యం 8-30 గంటలకు పెదనందిపాడుకు చేరుకు ంటారు. ఉదయం 9-30 నుండి 10-00 గంటల వరకు పెదనం దిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలల స్వర్ణోత్సవాల కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొం టారు. కార్యక్రమం అనంతరం 10-15 కి పెదనందిపాడు నుండి హెలిప్యాడ్ల లో బయలుదేరి కు 10-45 కి గుంటూరు నగరంలోని ఒమేగా ఆసుపత్రికి చేరుకుం టారు. ఉదయం 11-00 గంటల నుండి 11-45 వరకు ఒమేగా ఆసుపత్రిలో ఆంకా లజీ విభాగం మరియు 150 పడకల సూపర్ స్పెషాలిటి కేంద్రానికి ప్రారంభోత్స వం నిర్వహిస్తారు. అనంతరం జె.కె.సి కళా శాలకు చేరుకొని మ. 12-00 గంటల నుండి 01.15 వరకు జె.కె.సి కళాశాల స్వర్ణోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరౌతారు. అనంతరం మ. 01.15 నుండి 02.15 గంటల వరకు భోజన విరామం అనంతరం. మ. 02.15 కు జె.కె.సి కళాశాల నుండి రోడు మార్గాన బయలుదేరి 02.30 కి ఒమేగా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరు కొని, హెలికాప్టర్‌లో గన్నవరం విమానా శ్రయానికి బయలుదేరి వెళ తారు. ముందుగా ఉదయం 10-15 గం.లకు ముఖ్యమంత్రి గారి నివాసం నుండి హెలి కాప్టర్‌లో బయ లుదేరి 10-30 కి గుంటూరు నగరంలోని ఒమేగా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకొని, 10-45కి భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ని హెలిప్యాడ్ వద్ద రిసీవ్ చేసుకున్న అనంతరం, ఇరువురు కలసి 10-50 కి రోడ్డు మార్గాన బయలుదేరి 11- గంట లకు ఒమేగా ఆసుపత్రికి చేరుకుంటారు.

ప్రాజెక్టులకు ఆటంకాలు కలగరాదని వేడుకున్నా


- మేడారం శాశ్వత అభివృద్ధికి మరో 200 కోట్లు
- జాతీయ పండుగ హెూదా కోసం ప్రధానిని కోరుతా
- కోటి యాభై లక్షల మంది తల్లుల దర్శనం
- నిలువెత్తు బంగారంతో మొక్కులు చెల్లించుకున్న సిఎం
- కుటుంబ సమేతంగా కుంభమేళాకి హాజరైన సీఎం కేసీఆర్



వరంగల్ రూరల్ – మేడారం సూర్య ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో చేపడు తున్న సాగునీటి ప్రాజెక్టులకు ఎలాంటి ఆటంకాలు కలగొద్దని సమ్మక్క సారల మ్మలను వేడుకున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వరంగల్ ఉమ్మడి జిల్లాలోని మేడారం జాతర మరో కుంభమేళగా సాగుతున్న గిరిజన వన దేవతల జాతర గురువారం నాటికి సమ్మక్క సారలమ్మలు గద్దలపైకి చేరుకోగా శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, సతీమణి శోభ, కూతురు ఎంపి కవితతోపాటు మనుమడు హిమా న్షులు కుటుంబ సమేతంగా హాజరై సమ్మక్క సారలమ్మలకు సారెతోపాటు 52 కిలోల బంగారాన్ని తల్లులకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే పగిడిద్దరాజు, గోవిందరాజులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, స్పీకర్ మధుసూదనా చారి, మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, చందూలాల్, మహేందర్‌రెడ్డి శాసన సభ్యులు, పార్ల మెంటు సభ్యులు, ప్రజాప్రతినిధులు, పూజారులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మేడారం జాతర రాబోయే రోజుల్లో శాశ్వత ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉన్నందున అభివృద్ధి కోసం 200 కోట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. నియంతృత్వ దిక్కార పోరాటానికి ప్రతిరూపం, తెలంగాణ పోరాట పటిమకు నిధర్శనం సమ్మక్క సారక్కలని అన్నారు. రాష్ట్రంలో చేబడుతున్న సాగునీటి ప్రాజెక్టులు త్వరగా పూర్తయేలా చూడాలని అమ్మవార్లను మొక్కుకున్నట్లు తెలిపారు. మేడారం జాతరలో సదుపా యాల కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, శాశ్వత అభివృద్ధి పనలు చేపట్టాల్సిన అవసరం ఉన్నందున 200 కోట్లు మంజూరి చేయనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో జాతరను 100 ఎకరాలల్లో విస్తరించనున్నట్లు, 15 రోజుల్లో భూసేకరణపై మళ్ళీ చర్చిస్తామని పేర్కొన్నారు. జాతరను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని, వన దేవతల గద్దెల స్థలాన్ని వెడల్పు చేస్తామని సిఎం అన్నారు. అలాగే జంపన్న వాగు వద్ద మరో బ్రిడ్జి నిర్మాణం చేయాల్సిన అవశ్యకత ఉం దన్నారు. మేడారం జాతర ను మరో కుంభ మేళా తరహాలో జాతీయ పండుగ గా గుర్తించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదిని కోరుతానన్నారు.


ఆనాడు ప్రత్యేక తెలం గాణ సిద్దించాలని కోరుకు న్నానని తెలిపారు. భవిష్య త్‌లో మేడారం జాతరను చూసి అబ్బుర పడేల ఘనం గా ఏర్పాట్లు చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడిం చారు. తల్లుల దర్శనానికి ఇప్పటికే ఆరు రాష్ట్రాల నుండి సుమారుగా 1 కోటి 50 లక్షల మంది భక్తులు వచ్చినట్లు సమాచారం అంది నట్లు తెలిపారు. భక్తులు సంయమనం పాటించి జిల్లా అదికార యంత్రాం గానికి సహకరించాలని సిఎం కెసిఆర్ కోరారు.

100 మంది మెట్రో ఉద్యోగుల తొలగింపు



హైదరాబాద్, సూర్యప్రతినిధి : నగరంలోని మెట్రో స్టేషన్లలో అసిస్టెంట్లుగా పనిచేస్తున్న 100 మంది ఉద్యోగులను యాజమాన్యం తొలగిం చింది. దీంతో వారు మియాపూర్ మెట్రో స్టేషన్ ఎదుట ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. హైదరా బాద్‌లో మెట్రో రైలు ప్రారంభమై రెండు నెలలు దాటింది. అప్పుడే 100 మంది ఉద్యోగులను తొలగించడంపై సర్వత్రా నిరసన లు వ్యక్తమవుతున్నాయి. మెట్రో తొలి దృ రైల్వే స్రీస్ నాగోల్ నుంచి మియా పూర్ వనరే 30 కిలోమీటర్ల దూరం న్వంబ్ర్ 28న ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభమయింది. రూ.15 వేల కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు.. దేశంలోనే అతి పెద్ద పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ (పిపిపి) ప్రాజెక్టు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు మూడు కారిడార్లలో మొత్తం 72 కిలోమీటర్ల మేర నిర్మాణం జరుతోంది. మొదటి దశలో మియాపూర్– అమీర్ పేట మార్గం 13 కిలోమీటర్లు, అమీర్ పేట– నాగోల్ మార్గం 17 కిలోమీటర్లు పూర్తయింది. ప్రస్తుతం నాగోల్ నుంచి మియాపూర్ వరకు మెట్రో రైళ్లు నడుస్తున్నాయి.

అమ్మవార్ల దీవెనలు అందుకుంటున్న భక్తులు



మేడారం, మేజర్‌న్యూస్ : మేడారం జనసంద్రమైంది. సమ్మక్క–సారమ్మలు గద్దెలపై కొలువయ్యారు. రెండు రోజులపాటు భక్తులు ఇద్దరు తల్లుల దీవెనలు అందుకుం టారు. మొన్న సారలమ్మ గద్దెకు చేరుకోగా.. బుధ,గురువారం సమ్మక్క,సారమ్మ గద్దెలపై కొలువుదీరారు. దీనితో కీలకఘట్టం ఆవిష్కృత మైంది. గిరిజన పూజారులు అమ్మవార్లకు ఘనస్వాగతం పలికితే..పోలీసులు గాల్లోకి రెండు రౌండ్ల కాల్పులు జరిపి అమ్మవారిని స్వాగతించారు. సమ్మక్క – సారలమ్మ గద్దెలపై కొలువు దీరడంతో వనదేవతలను దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. దీనితో మేడారం కిటకిటలాడుతోంది. సుదూర ప్రాంతాలతో పాటు సమీప గ్రామాల ప్రజలు అమ్మవార్ల దర్శనం కోసం అడవిబాట పట్టారు. భారీగా వస్తున్న భక్తులకోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. మంచినీరు, వైద్యం అందుబాటులో ఉంచారు.

ఈటెలకు సరైన ప్రత్యర్థి వచ్చేశాడా!

- ఏకమవుతున్న రెడ్డి సామాజికవర్గం
- కాంగ్రెస్ గూటికి పెద్దిరెడ్డి?
- హుజూరాబాద్ నియోజకవర్గంలో మారుతున్న రాజకీయ పరిణామాలు
- కాంగ్రెస్ నుంచి పెద్దిరెడ్డి పోటీ చేస్తే ఈటెల గెలుపు కష్టమే



కరీంనగర్ – సూర్య ప్రతినిధి : వచ్చే ఎన్నికల్లో మంత్రి ఈటెల రాజేంధర్ గెలుపు కష్టమేనా... టిడిపినేత మాజి మంత్రి పెద్దిరెడ్డి నుంచి గట్టిపోటి ఎదుర్కొనున్నారా.. బీసి సామాజిక వర్గానికి చెందిన ఈటెలను ఓడించేందుకు ఈసారి రెడ్డి సామాజికవర్గం పార్టీలకతీతంగా ఏకమవుతున్నారా. అంటే కరీం నగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ఇటివల చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు నిజమేనని చెబుతున్నాయి. ప్రస్తుత టీడిపినేత, మాజి మంత్రి పెద్దిరెడ్డి ఈటెలకు చెక్‌పెట్టెందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు టీఆర్ఎస్, టీడిపి, కాంగ్రెస్ ఇలా ముక్కోణ పోటి ఉన్న నియోజక వర్గంలో ఇప్పుడు మంత్రి ఈటెల వర్సెస్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి అన్నట్లు పరిస్థితి మారిపోయింది. రానున్న 2019 ఎన్నికల్లో ఈ ఇద్దరి మధ్యే పోటి ఉంటుందన్న చర్చ నియోజకవర్గంలో సాగుతుంది. మంత్రి ఈటెల టార్గెట్‌గా పెద్దిరెడ్డి ఈ మధ్య బహిరంగ సభ నియోజకవర్గంలో నిర్వహించారు. ఈ సభకు జనం భారీ సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో పెద్దిరెడ్డి మరోసారి ఇక్కడి నుంచే పోటిచేయా లని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడంతో పెద్దిరెడ్డి కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు తెలుస్తుంది. అందుకే ఇటీవల తన అనుచరులు, ముఖ్యనేతలు, కార్యకర్తలతో పెద్దిరెడ్డి సమావేశం నిర్వహించి, అభిప్రాయాలను సేకరించినట్లు తెలుస్తోంది. పెద్దిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటి చేస్తే మాత్రం మంత్రి ఈటెలకు గెలుపు కష్టమేనన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయి క్యాడర్ అంతా ఆయనతో నడిచే అవకాశముంది. అంతేకాదు, అటు టీటిడిపి కార్యకర్తలు సైతం పెద్దిరెడ్డికి అండగా ఉండనున్నారు. దీంతోరానున్న ఎన్నికల్లో హుజురాబాద్‌లో ద్విముఖ పోటి తప్పదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. హుజురాబాద్ నియోజక వర్గంలో రెడ్డి సామాజిక వర్గం బలంగా ఉంది. ప్రతి ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గం ఓట్లే నేతల భవిష్యత్తును నిర్ణయిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వారంతా పెద్దిరెడ్డికి మద్దతిచ్చే అవకాశం ఉందని సమాచారం. ఈటెల బీసినేత కావడం కూడా మైనస్ పాయింట్‌గానే భావించవచ్చు. మంత్రిగా ఈటెల రాజేంధర్ నియోజకవర్గ పరిధిలో ప్రత్యేకంగా ఆయన చేసింది ఏమి లేదన్న ఆరోపణలు ఉన్నాయి. అటు ప్రజలు, ఇటు క్యాడర్ నుంచి కూడా విమర్శలు వచ్చిపడు తున్నాయి. ఈ నేపథ్యంలోనే జమ్మికుంట జడ్పిటిసి టీఆర్ఎస్‌కు రాజీనామా కూడా చేశారు.

నేటి నుంచి పరిశ్రమల శాఖ మంత్రి విదేశీపర్యటన



వెలగపూడి, సూర్య బ్యూరో : పరిశ్రమల శాఖ మంత్రి ఎన్ అమరనాథ రెడ్డి ఫిబ్రవరి 3 నుంచి 10 వరకు 7 రోజుల పాటు విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. విశాఖపట్నం వేదికగా ఫిబ్రవరి నెల 24, 25, 26 తేదీల్లో సీఐఐ భాగస్వామ్య ఒప్పంద సదస్సు (పార్టనర్‌షిప్ సమ్మిట్) జరుగుతున్న విష యం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పరిశ్రమల శాఖ మంత్రి ఎన్ అమరనాథ రెడ్డి అభివృద్ధి చెందిన దేశాల్లో పర్యటించి రోడ్ల షోలు నిర్వహించనున్నారు. యుకే, జర్మనీ, స్వీడన్ దేశాలలో పర్యటించనున్న మంత్రి, పలువురి పారిశ్రామిక వేత్తలను కలిసి ఏపీలో పరిశ్రలమ ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న పాలసీలను వివరించడంతో పాటు విశాఖలో జరిగే భాగస్వామ్య ఒప్పంద సదస్సుకు హాజరు కావాలని వ్యక్తిగతంగా ఆహ్వానించనున్నారు. విదేశీ పర్యటనకు మంత్రితో పాటు ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఆర్ ప్రీతమ్ రెడ్డి, పరిశ్రమల శాఖ కమిషనర్ సిద్ధార్థ జైన్, ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు(ఈడిబి) అధికారులు వెళ్లనున్నారు.

మొండెం లేని చిన్నారి తల ఘటనపై దర్యాప్తు



హైదరాబాద్, సూర్యప్రతినిధి : మొండెం లేని చిన్నారి తల ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే పోలీసులకు ఇప్పటికీ ఆచూకీ చిక్కలేదు. డాగ్ స్క్వాడ్ క్లూస్ ఆధారంగా నరహరి, రంజిత్‌ను పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. చంద్రగ్రహణం రోజు రాత్రి భవనం సమీపంలో వ్యక్తి తచ్చాడినట్టు సీసీ కెమెరాలో రికార్డయిన దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశా రు. మొండెం ఎక్కడ ఉందనే దానిపై పోలీసుల ఆరా తీస్తు న్నారు. భవనంపై రక్తపు మడుగులో పసిగుడ్డు తల కనిపిం చడం ఉప్పల్‌లోని చిలుకానగర్‌లో గురువారం కలకలం సృష్టించిన విషయం తెలిసిందే.

చిలుకానగర్‌లోని క్యాబ్ డ్రైవర్‌గా పనిచేసే రాజశేఖర్ అత్త బుధవారం 5 గంటల ప్రాంతంలో దుస్తులను ఆరవేసేందుకు భవనంపైకి వెళ్లిం ది. ఆ సమయంలో అక్కడ అంతా మామూలుగానే ఉంది. గురువారం తెల్లవారు జామున ఆరేసిన బట్టలు తెచ్చేం దుకు మరోసారి భవనంపైకి వెళ్లింది. దుస్తులు తీస్తుండగా పక్కనే రెండు నెలల వయస్సున్న చిన్నారి తల రక్తపు మడు గులో కనిపించడంతో భయభ్రాంతులకు గురై కుటుంబ సభ్యులకు చెప్పింది.

పోలీసులకు సమాచారం అందిం చగా, డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీమ్‌తో విచారణ చేపట్టారు.


10న సి.పి.ఎస్. ఉద్యోగుల ధర్నా : ఎన్.జి.ఓ.



విజయవాడ, సూర్య బ్యూరో : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగు లకు అమలు చేస్తున్న నూతన పెన్షన్ విధానం (సి.పి. ఎస్)ను రద్దుచేసే వరకు ఆందోళనను తీవ్రతరం చేయాలని 10న జిల్లా కేంద్రాలలో నిర్వహించ నున్న ఉద్యోగుల మహాధర్నాను జయ ప్రదం చేసేందుకు కృషి చేయాలని ఏ.పి.ఎన్.జి.వో ఆసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ. విద్యా సాగర్ కోరారు. కార్యవర్గ సమావేశంలో ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ సి.పి. ఎస్ విధానాన్ని రద్దు పరచి పాత విధానాన్ని అమలు పరచే వరకు దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని పెన్షన్ సాధన సమితి ఇచ్చిన పిలుపును జయప్రదం చేయాలని కోరారు. పశ్చిమ కృష్ణ కార్యదర్శి ఎం.డీ ఇక్బాల్ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 201819 బడ్జెట్ పై ఉద్యోగులలో తీవ్ర నిరసన వ్యక్తం అవుతుందన్నారు. కార్యవర్గ సమావేశంలో కోశాధికారి బి.ఆనంద్, ఉపాధ్యక్షులు జి.ఏసురత్నం, ఎన్. శివకుమర్, ఎస్.ఆలెగ్జాండర్, ఎం.రాజుబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.రమేష్, మహిళా కార్యదర్శి ఎం. సుజాత, సంయుక్త కార్యదర్శులు డి. ప్రసాద రాజు, సి.హెచ్ దిలీప్‌కుమార్, నగర, తాలూకా కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మెట్రో ఇక డౌటే!

- బడ్జెట్‌లో కేంద్రం కేటాయింపులు నిల్
- విభజన చట్టం హామీకే ఎసరు
- గతంలో కేటాయించిన రూ.300 కోట్లు హుష్ కాకి
- రాష్ట్ర ప్రభుత్వంపై మోయలేని భారం
- ఇక పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ దిశగా అడుగులు
- అమరావతికి రైల్వే ట్రాక్ ఊసే లేదు
- సర్క్యూట్ రైళ్లు ఎటుపోయాయో
- ఎయిర్‌పోర్టు శాశ్వత టెర్మినల్‌కు విదల్చని నిధులు





(అమరావతి–సూర్య ప్రత్యేక ప్రతినిధి) : మెట్రో రైలు ప్రాజెక్టు ఇక అనుమానమే అనిపిస్తోంది. రాష్ట్ర విభజన చట్టంలో నిర్దేశించిన విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు కేంద్రం పూర్తిగా మంగళం పాడింది. బడ్జెట్‌లో కేటాయిం పులు చేస్తారని ఎన్నో ఆశలతో ఎదురుచూసిన వారికి నిరుత్సాహమే ఎదురైంది. నూతన మెట్రో పాలసీ పేరుతో విభజన హక్కు చట్టం ప్రకారం విజయవాడకు ఇచ్చిన మెట్రో హామీని కూడా ఒకే గాడిన కట్టేసింది. గతంలో మూడు బడ్జెట్లలో కేటాయించిన రూ.300 కోట్లను కూడా రద్దు చేసుకోవటం గమనార్హం. విభజన చట్టం ప్రకారం విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు నూరు శాతం నిధులు ఇవ్వా ల్సిన కేంద్ర ప్రభుత్వం దేశంలోని సాధారణ మెట్రో ప్రాజెక్టుల తరహాలో కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యాలతో కొంత, మరికొంత రుణంతోనూ చేపట్టే విధంగా నిం ర్ణయిం చటం జరిగింది. విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు డీపీఆర్‌ను తయారు చేసి కేంద్రానికి పంపించిన తర్వాత దానికి ఆమోదముద్ర వేయనేలేదు. మౌఖి కంగా ముందుకు వెళ్లమని చెబుతూ వస్తున్న కేంద్రం బడ్జెట్‌లో మాత్రం ప్రతి ఏటా రూ.100 కోట్ల చొప్పున మొక్కుబడిగా కేటాయింపులు చేస్తోంది. నూతన మెట్రో పాలసీ ప్రకారం పీపీపీ పద్ధతిలోనే కేంద్రం పెద్దపీట వేయాలని నిర్ణ యించింది. రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా విజయవాడ మెట్రో ప్రాజెక్టును ప్రత్యేకంగా పరిగణించాల్సిన కేంద్రం ఇతర నగరాల మెట్రో ప్రాజెక్టులగానే పరిగణించడం గమనార్హం. నూతన మెట్రో పాలసీ ప్రకారం గతంలో విజయ వాడ మెట్రో ప్రాజెక్టుకు కేటాయించిన రూ.300 కోట్లు కూడా రద్దయ్యాయి. ప్రత్యేక హోదాలో భాగంగా మెట్రో ప్రాజెక్టుకు కేంద్రం నిధులు భరించాల్సి ఉంది. ప్రత్యేక హోదా కాకుండా ప్రత్యేక ప్యాకేజీ కల్పిస్తామని కేంద్రం చెప్పింది. ప్రత్యేక ప్యాకేజీ కింద ఎక్స్‌టర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్టుల కింద విదేశీ సంస్థల నుంచి రుణం తీసుకునే ప్రాజెక్టులు కాదు. ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని చెప్పిన క్రమంలో కూడా విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు నూరు శాతం లబ్ది కలిగే అవకాశం ఉంది. మెట్రో ప్రాజెక్టుకు అయ్యే వ్యయంలో 60 శాతం నిధులను విదేశీ ఆర్థిక సంస్థల నుంచి తీసుకుంటున్న నేపథ్యంలో, వీటిని కూడా కేంద్రం భరించాల్సి ఉంటుంది. నూతన మెట్రో పాలసీ రావటంతో ప్రత్యేక ప్యాకేజీ ప్రయోజనాలను కూడా మెట్రో ప్రాజెక్టు అందుకోలేని పరిస్థితి ఏర్పడింది. దేశ వ్యాప్తంగా చూస్తే ఢిల్లీ 118 కిలోమీటర్లు, చెన్నై 115 కిలోమీటర్లు, బెంగళూరు 12.8 కిలోమీటర్లు, అహ్మదాబాద్ 6.3 కిలోమీటర్లు, నాగపూర్ 11.7 కిలో మీటర్లు, నోయిడా 29.7 కిలోమీటర్లు చొప్పున మొత్తంగా అదనంగా 190 కిలోమీటర్ల కారిడార్ నిడివి పొడిగించటానికి 15 వేల కోట్లను కేటాయించింది. విజయవాడ మెట్రోకు సంబంధించి ఊసేలేదు. గత మూడేళ్ళుగా మెట్రో ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వటానికి జరుగుతున్న తాత్సారం ఒక వైపు, వేలాది కోట్ల రూపాయలను సొంతంగా భరించే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేకపోవ టంతో ప్రత్యామ్నాయ రవాణా విధానాలను ఆలోచించి చివరికి లైట్ మెట్రో ప్రాజెక్టును ఇన్నోవేటివ్ పీపీపీ విధానంలో చేపట్టాలని నిర్ణయించింది.

రాజధాని నిర్మాణానికి నిధులు ఎలా...

కేంద్ర బడ్జెట్‌లో రాజధాని అమరావతికి ఆర్థిక మంత్రి జైట్లీ మొండిచెయ్యి చూపడంతో నిధులు ఎలా సమీకరించాలన్న దానిపై ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. క్యాపిటల్ నిర్మాణానికి కూడా బడ్జెట్‌లో నయాపైసా కేటాయించ లేదు. విజయవాడ డివిజన్, గుంటూరు డివిజన్లలో రైల్వేస్టేషన్ల అభివృద్ధికి కాని, కొత్త లైన్లకుకాని ఒక్క రూపాయి విదల్చలేదు. కేంద్ర బడ్జెట్ కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పూర్తి నిరాశే మిగిల్చింది. రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేంద్రమంత్రి జైట్లీ ప్రవేశపెట్టిన నాలుగవ బడ్జెట్ ఇది. 2019 మే లోగా ఎన్నికలు కూడా జరగాల్సి ఉండటంతో ప్రజలు ఈ బడ్జెట్ మీద ఎన్నో ఆశలతో ఉన్నారు. అమరావతిలో ప్రస్తుతం మొదలు పెట్టిన భవనాలకు వేల కోట్లు కావలసి ఉంది. పెట్టవలసిన ఖర్చు వేల కోట్లలో ఉండగా బడ్జెట్‌లో అసలు నిధుల ఊసే లేకపోవడం అధికార రాజకీయ పార్టీల నాయకులను కూడా ఉసూరుమనిపించింది. ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాల నిర్మాణాలను పూర్తి చేయాల్సి ఉంది. కాంగ్రెస్ హయాంలో ఈ కళాశాలకు 100 కోట్లు కేటాయించారు. ఇది జరిగి అయిదేళ్లవుతున్నా ఇంత వరకు అందులో సగం కూడా మంజూరు కాలేదు. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీ రాష్ట్రాలలో 95 కిలో మీటర్ల మేరకు మెట్రోల పొడిగింపు కోసం 17 వేల కోట్లు కేటాయించిన కేంద్రం బెజవాడను పూర్తిగా పక్కన పెట్టింది. అమరావతి మీదుగా విజయవాడ, గుంటూరు, తెనాలి పట్టణా లను కలువుతూ సర్క్యూట్ రైళ్లను నడపాలనే ప్రతిపాదన ఏమైందో తెలియదు. అమరావతికి కొత్తగా రైల్వే ట్రాక్ నిర్మాణాన్ని చేపట్టాలన్న ప్రతిపాదనకు టోకెన్ నిధులు కూడా మంజూరు చేయలేదు. బీటెక్ విద్యార్థులకు పిహెచ్‌డి చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించటం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. పంటలకు గిట్టుబాటు ధరలు లేక దుఃఖిస్తున్న రైతులకు మాత్రం బడ్జెట్‌లో కొంత ఊరట కలిగించారు. పంటకు అయ్యే పెట్టుబడి మీద కనీసం ఒకటిన్నర రెట్లు అదనపు ఆదాయం కూడా కనీస మద్దతు ధర ఉండేందుకు కేంద్రం ప్రకటించిన పథకం మంచి పరిణామమని రైతులు భావిస్తున్నారు. ఆదాయ పన్ను మినహాయింపు పెంచుతారని ఆశలు పెట్టుకున్న ప్రభుత్వ ఉద్యోగుల ఆశలపై కేంద్ర మంత్రి నీళ్లు చల్లారని ఉద్యోగ సంఘాలు వ్యాఖ్యానిస్తున్నాయి. అయితే కొంతలో కొంత సీనియర్ సిటిజన్లకు ఆదా యపన్ను చెల్లింపులలో ఇచ్చిన మినహా యింపులు ఆ వర్గాలలో ఆనందాన్ని నింపాయి. పోస్టాఫీసులు, బ్యాంకులలో డిపాజిట్లు వేసే సీనియర్ సిటిజన్లకు వాటి ద్వారా వచ్చే వడ్డీలపై పన్ను మినహాయింపును 10 వేల నుంచి 50 వేలకు పెంచటం మంచి పరిణామమని వయోధిక పౌరుల సంఘు నాయకులు అంటున్నారు. అదే విధం గా వృద్ధులకు అయ్యే మెడికల్ ఖర్చుల మీద పన్నుల మినహాయింపును కూడా 10 వేల నుంచి 50 వేలకు పెంచటాన్ని స్వాగతిస్తున్నారు. ఇక ఆరోగ్య భీమాకు చెల్లించే ప్రీమియంల మీద ఉన్న పన్ను మినహాయింపు 30 వేల నుంచి 50 వేలకు పెంచారు. దీర్ఘకాలిక క్యాపిటల్ గెయిన్స్ పెట్టుబడులపై లక్షకు పది శాతం చొప్పున పన్ను విధించటం రియల్ ఎస్టేట్‌ను దెబ్బతీస్తుందని భావిస్తు న్నారు. స్వయం సహాయక సంఘాలకు కేంద్రం ఏటా ఇచ్చే రుణాలను 42,500 కోట్లను 75 వేల కోట్లకు పెంచడం వల్ల ఈ రంగంలో అగ్రగామిగా ఉన్న కృష్ణా, గుంటూరు జిల్లాలలోని గ్రూపలకు ఎంతో మేలు చేసే అవకాశం ఉంది. విజయ వాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో శాశ్వత ప్రాతిపదికన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నిర్మాణానికి రూ. 700 కోట్లతో ఇక్కడి అధికారులు ప్రతిపాదనలు చేసి కేంద్రానికి పంపారు. ఈ బడ్జెట్‌లో దీనికి సంబంధించి కేటాయింపులు చేస్తారని భావిస్తే కనీస ప్రస్తావన లేకపోవటం గమనార్హం.

సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పారిశ్రామిక వర్గాలకు సంబంధించి కార్పొరేట్ ట్యాక్స్‌ను 30 నుంచి 25 శాతానికి తగ్గించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నా మిగిలిన ప్రోత్సాహకాలు లేకపోవటంతో మిశ్రమ స్పందన వ్యక్తమౌతోంది. వైజాగ్–చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (వీసీఐసీ) లో భాగంగా గన్నవరం, కంకిపాడు ఇండస్ట్రియల్ నోడ్లు ఉన్నాయి. వీసీఐసీలో ఏమైనా కేటాయింపులు చేస్తారని ఆశించిన పారిశ్రామిక వర్గాలకు కూడా నిరుత్సాహమే ఎదురైంది.

బడ్జెట్ కేటాయింపులో తీవ్ర అన్యాయం చేసింది



సూర్య జనరల్ బ్యూరో అమరా వతి : కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో తీవ్ర అన్యాయం చేసిందని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తిం ది. కేంద్రాన్ని బడ్జెట్ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేశారో అడిగే దమ్ము టిడిపి ప్రభుత్వానికి లేదని మండి పడింది. గుంటూరులో ని జిల్లా వైసిపి కార్యా లయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షు డు రావి వెంకట రమణ.అర్బన్ అధ్యక్షుడు లేళ్ళ అప్పిరెడ్డి.రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కిలారి రోశయ్య తో కల్సి బడ్జెట్ కేటా యింపులో కేంద్రం అనుస రించిన విధానాలు టిడిపి వ్యవహరించిన నంపుసకుని పాత్ర పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైల్వే జోన్..రాజధాని నిర్మా ణం.. పోలవరం ప్రాజెక్ట్ పనులకు ఆంబంధించి నిధుల కేటాయింపు లో ఎక్కసా ఏపీ కి న్యాయం చేయలేదని వెంకటరమణ ఆరోపించారు. కడప ఉక్కు కర్మా గారం, ప్రత్యేక హోదా..(పత్యేక ప్యాకేజిల పేరు ఎక్కడ ప్రస్తావన లేద"న్నారు. ఏపీకి తీరని అన్యాయం కేంద్రం చేసిందని అన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం కేంద్రంతో చేతులు కలిపి ప్రజలను మోసం చేసింది. నాలుగేళ్లుగా కేంద్రంతో జత కట్టిన ఈ ప్రభుత్వం ఎలాంటి నిధులను తీసుకుని రావడంలో ఘోరంగా విఫలమైం దన్నారు. ఈ రాష్ట్రాన్ని టిడిపి, బిజెపి లు ద్రోహం చేసాయనడంలో ఎలాంటి సందేహం లేదు. కేంద్ర మత్రులు గా పని చేస్తున్న టీడీపీ కి చెందిన నాయకులు ఈ రాష్ట్ర అభివ ద్ధి కోసం నిధులు తెచ్చారో చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ కి వెళ్లి సీట్ల పెరుగుదల.. ఓటు కు నోటు కేసు ల గురించి మాట్లాడనికే వెళ్లారు తప్ప ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం మ్రాం కాదని అర్థమైందని ఆయన విమర్శించారు. అర్బన్ అధ్యక్షుడు లేళ్ళ అప్పిరెడ్డి ప్రసంగిస్తూ కేంద్రాన్ని నిలదీయడంలో టిడిపి విఫలమైందన్నారు. నాలుగు సార్లు కేంద్రం బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఈ రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. టిడిపి ప్రభుత్వం వల్ల ఇప్పటికే వ్యవసాయం పూర్తిగా దెబ్బతుంది. ప్రజలంతా ఈ ప్రభుత్వ కుట్రలను గమనిస్తున్నారు. ప్రభుత్వానికి ఈ ప్రజలు తగిన బుద్ధి చెవుతారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో వేణిగండ్ల ఎంపిటిసి అల్లావుద్దీన్.. నూనె ఉమ మహేశ్వర రెడ్డి, మాజీ కార్పొరేటర్ పి రాము. మందపాటి శేషగిరి రావు. మంత్రి మహనంది, తదిత రులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధికే కేంద్ర బడ్జెట్ : మంత్రి మాణిక్యాలరావు

అమరావతి, సూర్య బ్యూరో : సమగ్రాభివృద్ధికే కేంద్ర బడ్జెట్ అని దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి పైడి కొండల మాణిక్యాలరావు వెల్లడించారు. సమగ్రాభివృద్ధికే కేంద్ర బడ్జెట్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినట్లు మంత్రి అన్నారు. ఆయన శుక్రవారం వెలగపూడి సచివాలయం తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ అభివద్ధి పై నరేంద్ర మోడీ దష్టి సారించలేదనే అపోహలను విడనాడలని మంత్రి సూచించారు. పోలవరం విషయంలో కేంద్రం చిత్తశుద్ధితోనే పనిచేస్తుందని మంత్రి తెలిపారు. నరేంద్రమోడీ అద్భుతమైన బడ్జెట్ ప్రవేశ పెట్టారని ముఖ్యంగా పేదలకు మంచి అవకాశం కల్పించారని మంత్రి పేర్కొన్నారు. బడ్జెట్ పై రెండు మూడు రోజుల్లో క్లారిటీ వస్తుందని ఆంధ్రప్రదేశ్‌పై ఉన్న అపోహలను విడనాడాలని మంత్రి అన్నారు. రైల్వే జోన్ విషయంలో కూడా కొద్ది రోజుల్లో ప్రత్యామ్నాయాలు కేంద్రం చూపుతుందనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తపరిచారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఏదైనా సాధించు కోగలిగే సత్తా ఉందని అభివద్ధి విషయంలో కేంద్ర తన సహకారాన్ని అందచేస్తుందని మంత్రి తెలిపారు. తొందరలోనే కేంద్రం పై వస్తున్న అపోహలన్ని పటాపంచలవుతాయని మంత్రి పేర్కొన్నారు.



త్వరలో డిజిటల్ డోర్ నంబర్లు

- ఆన్‌లైన్‌లో ఇక ఇంటిగుట్టు
- 59 అంశాలపై ప్రత్యేకంగా సర్వే
- మొదట మునిసిపాలిటీలలో నిర్వహణ
- ప్రభుత్వం వద్ద సమగ్ర సమాచారం
- రాజధాని పరిధిలో ధారాశామ్ సర్వే

(వెలగపూడి – సూర్య ప్రత్యేక ప్రతినిధి) : సాంకేతిక పరిజ్ఞానం దిశగా దూసు కెళ్తున్న ఆంధ్రప్రదేశ్ తాజాగా మరో అడుగు ముందుకేసింది. రాష్ట్రంలోని ఇళ్ల సమాచారాన్ని సేకరించి ఆన్‌లైన్ సర్వర్‌లో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. గతంలో జరిగిన ప్రాధికారిక సర్వేకి భిన్నంగా మరో సర్వే ప్రారంభమైంది. ముందుగా మున్సిపల్ ప్రాంతాల్లో దీన్ని ప్రారంభించారు. సీఎం చంద్రబాబు నాయుడు పర్యవేక్షణలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 120 మున్సిపాల్టీల్లో ప్రస్తుతం ఈ సర్వే జరుగుతోంది. ఆ తరువాత రూరల్ ప్రాంతాల్లో సర్వే నిర్వహించనున్నారు. ఏపీ మున్సిపల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మూడు నెలలుగా ఈ సర్వే సాగుతోంది. రెవెన్యూ డేటా బేస్ అప్‌డేట్ సర్వే, బేస్ మ్యాప్ సర్వే నిర్వహిస్తున్నారు. వీటిని వివిధ సంస్థలకు



అప్పగించారు. దీనిలో భాగంగా ధారాశామ్ అనే సంస్థ గుంటూరు, తాడేపల్లి, మంగళగిరి, తెనాలితో పాటు కృష్ణా జిల్లా నందిగామ, ఉయ్యూరులో సర్వే నిర్వహిస్తోంది. అక్టోబర్‌లో సర్వే ప్రారంభమైనప్పటికీ నవంబరు నుంచి అధికారికంగా ఆయా పట్టణాల్లో సర్వే జరుగుతోంది. ప్రస్తుతం గుంటూరు కార్పొరేషన్ పరిధిలో వంద మంది సభ్యులు బృందాలుగా ఏర్పడి సర్వే చేస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంటి డోర్ నెంబర్, అసెస్‌మెంట్ నంబర్‌తో పాటు యజమాని పేరు, ఆధార్ నంబర్, ఫోన్ నంబర్, ఇంట్లో ఎంతమంది ఉంటారు, ఇంటి విస్తీర్ణం, మంచినీటి కుళాయి ఉందా, డ్రెయినేజీ కనెక్షన్ ఉందా, ఇంట్లో ఎవరైనా అద్దెకు ఉంటున్నారా, భవనం ఎన్ని అంతస్తుల్లో ఉంది వంటి వివరాలతో పాటు ఇంటిని కూడా ఫొటో తీసుకుంటారు. ఖాళీ స్థలం ఉంటే ఆ స్థలం ఫొటోలు కూడా తీసుకుంటారు. ఇదంతా రెవెన్యూ డేటా బేస్ సర్వేగా చెబుతున్నారు. ఇదిలా ఉంటే బేస్ మ్యాప్ సర్వే కింద ఏరియా పేరు, వీధి పేరు, రోడ్డు ఉందా లేదా, డస్ట్‌బిన్ ఉందా, చెరువు ఉందా, డ్రెయినేజీ వంటి సుమారు 59 అంశాలపై వివరాలు సేకరిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వే కు సంబంధించిన వివరాలను సంబంధిత సంస్థ ప్రభుత్వానికి అందజేయ నుంది. ప్రభుత్వం ఆయా వివరాలను ఆన్‌లైన్ సర్వర్‌లో భద్రపరుస్తుంది. సర్వేలో భాగంగా తీసిన ఇళ్ళ ఫొటోలను గూగుల్‌లో ఉంచనుంది. ఒక్కో ఇంటికి డిజిటల్ నెంబర్ కేటాయిస్తారు.

ఒక్కో జిల్లాకు ఒక యూనిక్ కోడ్ కూడా కేటాయిస్తారు. జిల్లాలో పట్టణానికి ఒక యూఎల్‌బి, వీధికి మరో కోడ్ ఇస్తారు. ఆ తరువాత ఇంటికి మరో నెంబర్ ఇస్తారు. ఇప్పటి వరకు డోర్ నంబర్లు 1-5-1/1, 1-5-1/ఏ ఇదే తరహాలో ఉండవు. ముందు పట్టణ కోడ్, దాంతో పాటు వీధి కోడ్, ఆ తరువాత ఇంటి నెంబర్ కలిపి ఒకే నెంబర్‌తో ఇస్తారు. ఉదాహరణకు గుంటూరు కోడ్ 1 అయితే, బ్రాడీపేట కోడ్ రెండు అయితే, బ్రాడీపేటలోని ఓ ఇంటికి నెంబరు 5 ఇచ్చినట్లయితే మొత్తంగా ఆ ఇంటి నెంబర్‌ను 125గా పేర్కొంటారు. ఆధార్ నెంబర్ తరహాలోనే ఒకేసీరియల్‌లో నెంబరు ఉంటుంది. గూగుల్ సెర్చ్‌లోకి వెళ్ళి ఈ నెంబరు కొడితే ఆ ఇంటి లొకేషను రోడ్డుతో సహ చూపిస్తుంది. ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో డిజిటల్ డోర్ నెంబర్ మాత్రం గూగుల్ ద్వారా ప్రతి ఒక్కరు తెలుసుకునే అవకాశం ఉంటుంది. మిగిలిన వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచుతుంది. వీటితో పాటు రోడ్లు, డస్ట్‌బిన్‌లు, షాపింగ్ మాల్స్,



జ్యూయలరీ షాప్‌లు ఇలా ప్రతి భవనాన్ని కూడా గూగుల్ ద్వారా చూసుకునే వీలు ఉంటుంది. మార్చి నాటికి సర్వేను పూర్తి చేయాలని మున్సిపల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు నిర్ణయించింది.

ఇంటి పన్నుకు పచ్చజెండా : పాత విధానంలోనే వసూలు

గ్రామ పంచాయతీలకు ఎట్టకేలకు ఊరట లభించింది. పాత విధానంలోనే ఇంటి పన్నుల వసూలుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మార్చి ఆఖరులోపు పన్నుల వసూలు ప్రక్రియను పూర్తి చేయాలని పంచాయతీరాజ్ కమిషనర్ జిల్లా పంచాయతీరాజ్ అధికారులను (డీపీవోలు) ఆదేశించారు. పంచాయతీల్లో ప్రతి ఏటా అంతకుముందు ఏడాది కంటే 5 శాతం ఎక్కువకు సవరిస్తూ ఇంటి పన్ను వసూలు చేస్తున్నారు. అయితే ఇళ్ల స్థితికి, పన్నుల రేట్లకు వ్యత్యాసముందని, ఎప్పుడో ఉన్న భూమిరేట్ల ఆధారంగా పన్ను విధిస్తుండడంతో పంచాయతీలు పన్ను రాబడి కోల్పోతున్నాయని పంచాయతీరాజ్ శాఖ భావించింది. తాజా మార్కెట్ ఆధారంగా పన్నులు సవరించాలని నిర్ణయించింది. అయితే కొత్త అసెస్ మెంట్ ద్వారా పన్నులు వసూలు చేస్తే గ్రామాల్లో విమర్శలు ఎదుర్కొవాల్సి వస్తుందని ప్రభుత్వం ఆలోచనలో పడింది. దీంతో పన్ను వసూళ్ల ప్రక్రియకు బ్రేక్ పడింది. తాజాగా పాత విధానంలోనే పన్ను వసూలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

మంచి వైద్యాన్ని ప్రజలు బ్రతికి ఉన్నంత కాలం గుర్తించుకుంటారు

- ఆధునిక పద్ధతుల్లో కంటి పరీక్షలు
- బడ్జెట్‌లో 24 వైద్య కాలేజీలు ఏర్పాటు చేస్తాం
- ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : పవిత్రమైన వైద్యాన్ని లాభార్జనతో కాకుండా సేవా దృక్పదంతో చేపట్టి సామాజిక సేవ చేస్తున్నానన్న భావంతో వైద్యాన్ని అందిస్తే వైద్యులకు పేరు ప్రఖ్యాతలతోపాటు వారి జీవితాలకు ఒక సార్ధకత వస్తుందని భారత ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు తెలిపారు. శుక్రవారం బెంజిసర్కిల్ వద్ద గల శంకర నేత్ర చికిత్సాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఆధునిక పద్ధతుల్లో కంటి పరీక్షలు, చికిత్సలు చేసే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం నేడు అందుబాటులోకి వచ్చిందన్నారు. శంకర నేత్ర చికిత్సాలయం ప్రజలకు సేవలు అందించే ఒక పెద్ద శిబిరంగా మారా లని, ఇక్కడ వైద్యులు అంకితభావంతో పనిచేసి ప్రజలకు మెరుగైన కంటి వైద్యం అందించాలని తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఎల్.వి ప్రసాద్, అర బిందో, శంకర్ నేత్రాలయ లాంటి ప్రసిద్ధిచెందిన సంస్థలు మూడు వరకు ఉన్నాయన్నారు. భారతదేశంలో ఆప్తమాలజి డాక్టర్ల కొరత ఉందని తెలిపారు. వైద్యుల కొరతను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం 2017-18 సంవత్సరం బడ్జెట్‌లో 24 వైద్య కాలేజీలు ఏర్పాటు చేస్తామన్నారన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో (పీపీపీ మోడ్‌లో) కంటి ఆసుపత్రి రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని పనులు ప్రభుత్వం ఒక్కటే చేయలేదని, ప్రైవేట్ రంగం నుంచి కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. నేత్ర చికిత్సలు జిల్లా, డివిజన్ స్థాయిలో కూడా ఏర్పాటుచేసే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. మంచి వైద్యం అందించే వారిని బ్రతికి ఉన్నంత కాలం ప్రజలు గుర్తించు కుంటారని తెలిపారు. ప్రజలు దేవుడి తరువాత బాగా ఎక్కువగా గుర్తుపెట్టుకునేది డాక్టర్‌నేనని డబ్బుతో అన్ని సాధ్యం కావన్నారు. ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఆధునిక వైద్యపరికరాలను పరిశీలించారు. తదనంతరం రిమోట్ కంట్రోల్ సాయంతో ఏలూరులోని శంకర నేత్రాలయ ఆసుపత్రిని ప్రారంభించారు. శంకర నేత్ర చికిత్సాలయ ప్రారం భోత్స కార్యక్రమంలో మంత్రులు కామినేని శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ బి.లకీకాంతం, నగర



పోలీస్ కమీషనర్ గౌతం సవాంగ్, జాయింట్ కలెక్టర్2 బాబురావు, శంకర న్రే చికిత్సాలయ వైద్య బృందం నాదెండ్ల విష్ణువర్ధన్, నాదెండ్ల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్ర అభివృద్ధికి పాటుపడదాం

- త్వరలో పరిశ్రమలతో ప్రకాశించనున్న ప్రకాశం
- జిల్లాపై ప్రత్యేక శద్ధ పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఘనంగా 49వ ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవం
- ప్రకాశం పంతులుకు ఘన నివాళులర్పించిన మంత్రి శిద్ధా దామచర్ల, మాగుంట, కలెక్టర్, ఎస్పీ సత్య ఏసుబాబు

జీఈోవి, గోవ్ధిఒరోలికబతి ఏ ప్రకాశం జిల్లాను అన్ని రంగాల్లో అభివద్ధి చేయడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రకాశం భవన్‌లో 49వ ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు, శాసన మండలి సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, జిల్లా ఎస్పీ సత్యయేసుబాబు ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శ్రీ శిద్దా రాఘవరావు మీడియా తో మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖపాత్ర పోషించి బ్రిటిష్ వారిని ఎదిరించిన మహామనిషి ప్రకాశం పంతులు అన్నారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసి పరిపాలనలో అపారమైన అనుభవాన్ని అయన సాధించారన్నారు. వెనుకబడిన జిల్లాలో కర్నూలు, నెల్లూరు, గుంటూరులో భాగాలను కలిపి 1970లో ఒంగోలు జిల్లా ఏర్పాటు చేశారని చెప్పారు. తదుపరి 1972లో ఈ జిల్లాలో వుట్టిన ప్రకాశం పంతులు పేరుతో ప్రకాశం జిల్లాగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లాలో పరిశ్రమలు స్థాపించి జిల్లాను అభివద్ధి కార్యక్రమాలు చేపట్టా



లని ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. జిల్లాలో దొనకొండలో ఇండస్ట్రియల్ పార్కును, కనిగిరిలో పరిశ్రమల కేంద్రాన్ని, రామాయపట్నం ఓడరేవు, ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారన్నారు. సింగపూర్‌లో ఒక్క ఓడరేవు ఉంటే ఇతర దేశాలను శాశించే స్థాయికి వచ్చిందిని మంత్రి తెలిపారు. ప్రకాశం జిల్లాలో ట్రిబుల్ ఐటీ, మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని మంత్రి చెప్పారు. శాసనమండలి సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో అపారమైన సహజవనరులు ఉన్నాయన్నారు. వీటి ద్వారా జిల్లాను అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. ప్రకాశం జిల్లాలో పొగాకు ఉత్పత్తులకు, ఒంగోలు జాతి గిత్తలకు ప్రపంచంలో విపరీతమైన డిమాండ్గ ఉందన్నారు. ప్రపంచంలో గిరాకీ ఉన్న బ్లాక్ గేలాక్సీ గ్రానైట్ వనరులు ఇక్కడే ఉన్నాయ న్నారు. జిల్లా ప్రజలకు తాగు, సాగునీరు అందించడాని గుండ్లకమ్మ నది ఉంద న్నారు. ప్రకాశం జిల్లా అభివృద్ధికి పాలకులు ఎప్పటికీ కట్టుబడి ఉంటామని తెలియజేశారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి చేయడానికి సీఎం అనేక చర్యలు చేపట్టాన్నారు. వెనుకబడిన జిల్లాలో పరిశ్రమలు స్థాపించి ఇతర జిల్లాలతో సమానంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారన్నారు. దొనకొండ, కనిగిరిలో పరిశ్రమలు స్థాపించడాని ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్ మాట్లాడుతూ జిల్లాని వేగంగా అభివృద్ధి చేయా లని ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. జిల్లాలో ప్రజలు వ్యవ సాయ రంగం మీద పూర్తిగా ఆధారపడి ఉన్నారన్నారు. జిల్లాలో రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు, అందజేయడం జరుగుతుందని చెప్పారు. రైతులను తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధంగా ప్రోత్సహించడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జల్లాలో నాగార్జున సాగర్, కొమ్మూరు కాల్వలు 4.42 లక్షల ఎకరాల భూములు సాగు మధ్యతరహానీటి వనరులు రాళ్ళపాడు, పాలేరు, కంభం చెరువుల ద్వారా 48,536 ఎకరాల భూమి సాగవుతుందని చెప్పారు. ఒంగోలు జాతి పశు సంపదను కాపాడుకోవడానికి పశుసంవర్ధక శాఖ ద్వారా అనేక చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో విస్తారమైన కోస్తా తీరం ఉందని ఒంగోలులో 3.26 కోట్లతో ఫిష్ లాండింగ్ సెంటర్‌ను ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీనటుడు కొల్ల ఆశోక్‌కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ప్రభకార్ రెడ్డి, సీపీఓ వెంకయ్య, డీ.ఆర్.డీ.ఏ పిడి మురళీ, స్టెప్ సీఈఓ బి.రవీ, జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ఇది ఆంధ్రా ప్రజలని అవమానించటమే

ఆమ్ ఆద్మీ పార్టీ



విజయవాడ, సూర్య బ్యూరో : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కి చాలా అన్యాయం జరిగిందని ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో నగరంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు, కృష్ణా జిల్లా కన్వీనర్ కంభంపాటి కృష్ణ మాట్లా డుతూ ఇది ప్రజా బడ్జెట్ కాదు.. ఎన్నికల బడ్జెట్ అని అన్నారు. మరోసారి కేంద్రం ఏపి ప్రజలని మోసం చేసిందని కనీసం అమరావతి అభివృద్ధికి కానీ, పోలవరం ప్రాజెక్ట్‌కి కానీ, విశాఖ రైల్వేజోన్ ప్రస్తావించకపోవటం చాలా దారుణమన్నారు. రాష్ట్రానికి మొండి చెయ్యి చూపారన్నారు. మీడియా ముందు ఊకదంపుడు ఉపన్యాసా లిస్తూ మాట్లాడే బిజేపీ నాయకులు ఇప్పుడే ఏమి సమాధానం చెప్తారన్నారు. నోరు తెరిస్తే పచ్చి అబద్దాలు చెప్పే సోమువీర్రాజు, విష్ణుకుమార్‌రాజు, పురంధరేశ్వరి రాష్ట్ర ప్రజలకి ఏమి సమాధానం చెప్తారని కంభంపాటి కృష్ణ ప్రశ్నించారు. మన రాష్ట్ర ఎంపీలు ఇప్పటికైనా పార్లమెంట్‌లో పోరాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పోలు విజయకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల పరమేశ్వరరావు, జిల్లా కోశాధికారి జి. శ్రీనివాస్, విజయవాడ సిటీ కన్వీనర్ మంజుల, ఐటి ఇన్‌ఛార్జి బీజాపూర్ శ్యామ్, కెవిఎ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు నిరూపించుకోవాల్సిన టైమొచ్చింది

సినీ, రాజకీయ విమర్శకుడు కత్తి మహేష్

హైదరాబాద్,సూర్యబ్యూరో: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తెలుగు రాష్ట్రాల నేతలు తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రుల నుంచి ఎమ్మెల్యేల దాకా అంతా కేంద్రాన్ని విమ ర్శిస్తున్నారు. విభజన చట్టంలో పేర్కొన్న హామీలు, పోలవరం నిర్మా ణానికి సంబంధించి కేంద్ర ఆర్థికమంత్రి జైట్లీ తన ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావించకపోవడంతో బీజేపీపై టీడీపీ ఎంపీలు తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏపీ గురించి కేంద్ర ప్రభుత్వ పెద్దలు పట్టించుకోవడంలేదంటూ రాజ్యసభలో బీజేపీకి వ్యతిరేకంగా తెలుగు ఎంపీలు నిరసన చేపట్టారు. రాజ్యసభ సభ్యులు చేసిన ఈ ప్రయత్నాన్ని సినీ, రాజకీయ విమర్శకుడు కత్తి మహేష్ అభినందిం చారు. రాజ్యసభ సభ్యులను అభినందిస్తూనే సీఎం చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, ప్రతిపక్ష నేత జగన్‌మోహన్ రెడ్డిల గురించి కూడా కత్తి మహేష్ ట్వీట్ చేశారు. కనీసం రాజ్యసభలో అయినా మనోళ్లు నోళ్లు విప్పారు. మంచిదే. చంద్రబాబు తాను కేంద్రబాబుని కాదు అని నిరూపించుకోవాల్సిన తరుణం వచ్చింది. బడ్జెట్‌పై జగన్, పవన్‌ల మౌనం ఎందుకు? అంటూ కత్తి మహేష్ ట్వీటారు.

తిరుమలలో మరో మూడు అన్నప్రసాదాల స్టాళ్లు

హోటళ్లు లేని కారణంగా ఏర్పాటుకు టీటీడీ నిర్ణయం

తిరుమల, సూర్యప్రతినిధి: శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులందరికీ కడుపునిండా ఆహారం అందజేయాలనే ఉద్దేశంతో టీటీడీ మరిన్ని అన్నప్రసాదాల స్టాళ్లు పెంచనుంది. ప్రస్తుతమున్న మూడు స్టాళ్లతో పాటు మరో మూడిటిని ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే తిరుమలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్నప్రసాద వితరణ జరుగుతోంది. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ నిత్యాన్నప్రసాద కేంద్రంతో పాటు ఎంప్లాయిస్, వైకుంఠం-2, మాధవనిలయం, పద్మావతి, ఎస్వీ గెస్ట్ హౌస్‌లోని క్యాంటీన్‌లో ఆహారపదార్థాలు తయారు చేస్తుంటారు. ఇక్కడ తయారుచేసిన కొన్ని అన్న ప్రసాదాలను క్యూల వద్ద రద్దీని బట్టి తాత్కాలికంగా భక్తులకు వితరణ చేస్తారు. పెద్ద నోట్ల అనంతరం భక్తులకు ఇబ్బంది ఉండకుండా ఉండేందుకోసం గత ఏడాది ఫిబ్రవరి 21వ తేదిన తిరుమలలో సీఆర్‌వో, రాంబగీచ బస్టాండ్, గోవర్ధన్ సత్రం అన్నప్రసాదం స్టాళ్లు ఏర్పాటు చేశారు. హోటళ్లు మూతపడిన నేపథ్యంలో తిరుమలలోని హోటళ్లలో ఆహారం అధిక ధరలకు విక్రయిస్తుండడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనికి తోడు పెనాల్టీ, అద్దె చెల్లించలేదని డిసెంబరులో తిరుమలలోని రెస్టారెంట్లు, జనతాహోటళ్లను టీటీడీ మూసివేయించింది. ఈ నేపథ్యంలో కొద్ది రోజులుగా తిరుమలకు వచ్చే భక్తులు హోటళ్లు లేక ఇబ్బంది పడుతున్నారు. దీంతో ప్రస్తుతమున్న మూడు స్టాళ్లతోపాటు మరో మూడు స్టాళ్లను ఏర్పాటు చేయాలని టీటీడీ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ఉన్నతాధికారుల నుంచి అన్నప్రసాద విభాగం అధికారులకు ఆదేశాలు అందటంతో శుక్రవారంనుంచి 2 రోజులపాటు తిరుమలలోని పలు ప్రదేశాల్లో పరిశీలనచేసి రద్దీ ఉండే ప్రాంతాల్లో ఈ కౌంటర్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. భక్తులు హెచ్‌వీసీ, ఏఎన్‌సీ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలను విస్మరించారు

ఎఫ్టాప్సీ అధ్యక్షుడు గౌరా శ్రీనివాస్



విజయవాడ, సూర్య బ్యూరో : కేంద్ర ప్రభుత్వంపై పారిశ్రామిక వర్గాలు పెట్టుకున్న ఆశలు నెరవేర్చలేని ఎలక్షన్ బడ్జెట్ 2018-19గా కేంద్ర బడ్జెట్ రూపుదిద్దుకుందని తెలంగాణ, ఏపి రాష్ట్రాల పారిశ్రామిక, ఆర్థిక, వాణిజ్య మండళుల సమాఖ్య (ఎఫ్టాప్సీ) అధ్యక్షులు గౌరా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలను ఈ బడ్జెట్‌లో విస్మరించారని భావించక తప్పదనీ, కొంత వరకు సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు మేలు కలిగించేదిగా ఉన్నా, పారిశ్రామిక వర్గాన్ని విస్మరించారని ఆయన తెలిపారు. రానున్న ఎలక్షన్లను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయం, ఆహారోత్పత్తి సంస్థలు, ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి రంగాలకు ప్రోత్సాహాన్ని అందించిన కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసిందనీ, తద్వారా సంక్షేమ పథకాలకు పెద్దఎత్తున వెచ్చించనున్నట్లు బడ్జెట్ తెలిపిందన్నారు. విద్యారంగంపై సెస్ వేయడం, విద్యకోసం మరికొంత భారాన్ని సామాన్యునిపై వేయనుండగా, 250 కోట్ల రూపాయల లోపు వార్షిక ఉత్పత్తి ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ లకు బడ్జెట్ మద్దతిచ్చేదిగా ఉందన్నారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణా రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా అడిగినా స్పందించకపోవడం, ఏపికి అమరావతి రాజధాని రూపకల్పనకు సహకరించకపోవడం బాధాకరమన్నారు.

ఇది బీసీలకు గుర్తింపు : ఎపి బిసి సంఘం



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్ర ఎపి బిసి సంఘం అధ్యక్షుడు దేరంగుల ఉదయకిరణ్ నేషనల్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ ఆర్గనేషన్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. త్వరలో హైదరాబాద్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సంద ర్భంగా దేరంగుల మాట్లాడుతూ బిసి హక్కుల కోసం పాటుపడుతూ నిరంతరం పోరాడుతూనే వుంటానని ఈ ఎన్నిక ద్వారా అది మరింత బలపడి బాధ్యతను పెంచిందని దీనికి సహకరించినందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. బిసి హక్కుల సాధన కోసం నూతన ప్రకియ విధానం ద్వారా నూతన కార్యాచరణ రూపొందించి ముందుకుపోతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం బిసిలకు ప్రభుత్వానికి వారిధిగా వుంటూ వారికి న్యాయం జరగడం కోసం కృషి చేస్తానన్నారు. ఈ ఎన్నిక నాకు వచ్చిన గుర్తింపు కాదని ఇది బీసీలకు గుర్తింపు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి చక్రవర్తి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అనుకున్నదే అయింది : రైల్వే శ్రామిక్ సంఘ్



విజయవాడ, సూర్య బ్యూరో : రైల్వే శ్రామిక్ సంఘ్ జనరల్ సెక్రటరీ తరుణ కంటి శ్రీనివాస్ బడ్జెట్ 2018 గురించి మాట్లాడుతూ అనుకున్నదే అయింద న్నారు. రైల్వే శ్రామిక్ సంఘ్ కార్యాల యం నుండి జనరల్ సెక్రటరీ తరుణ కంటి శ్రీనివాస్ బడ్జెట్ 2018పై ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేపరంగా రాష్ట్రానికి, రైల్వే కార్మికులకి ఒరిగింది ఏమీలేదన్నారు. ఇన్‌కంటాక్స్ లిమిట్ పెంచకపోవడం నిరాశే అన్నారు. రాజకీయ బలహీనతలు రాష్ట్రానికి, కార్మిక సంఘాల దళారీతనం కార్మికులకి నష్టం చేకూర్చాయన్నారు. ఆదాయానుగుణ కేటాయింపులు జరిగే విధంగా చట్టం చేయ్యక పోతే మన భవిష్యత్ ఇలాగే వుంటుందన్నారు. అయితే 7వ వేతన సంఘం సిఫార్సుల మేర ఉద్యోగులు జీతాలు మరొకసారి పెంచే అవకాశం వుందన్నారు. ఏదిఏమైనా కూడా అను కున్న విధంగా ఉద్యోగులకు సామాన్య ప్రజలకు ఒరిగింది ఏమీలేదన్నారు.

ఎపి ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల యూనియన్ ధర్నా



విజయవాడ, సూర్య బ్యూరో : ఎపి ఎలక్ట్రిసిటీ (ఎపి ట్రాన్స్‌కో, ఎపి ఎస్‌పిడిసిఎల్, ఎపిఇపిడిసిఎల్) డిపార్ట్‌మెంట్ నందు వివిధ హోదాలలో పనిచేయు చున్న సిసిసి డిప్లమా పూర్తిచేసిన ఉద్యోగస్తులపట్ల ప్రభుత్వ వైఖరికి స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ కమీషనర్, టెక్నికల్ ఎడ్యుకేషన్, ఉన్నత విద్యాశాఖ, ఉన్నత విద్యా మండలి వారి వైఖరికి నిరసనగా నగరంలో ఏపి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా జరి గింది. యూనియన్ ప్రెసిడెంట్ పి.చంద్రశేఖర్, జనరల్ సెక్రటరీ వి.ఎస్. ఆర్.కె. గణపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.జగదీశ్వర్‌లు ఈ ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ జీవోఎంఎస్ నెం.108, 27.03.1992 ద్వారా ఏపి ప్రభుత్వం వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగ స్తుల కోసం సిసిసి డిప్లమా కోర్సులను ప్రవేశపెట్టడం జరిగింది. సిసి., డిప్లమా, బిటెక్, సిసిసి కోర్సులకు సంబంధించి కూడా ఉన్నత విద్యాశాఖ, ఉన్నత విద్యా మండలి తదుపరి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల ఉద్యోగులను కలువుకొని పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.శివ, నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల బడ్జెట్ : ఏపిసిసి



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి పిలువు మేరకు కేంద్ర బడ్జెట్ కెటాయింవులో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఏపిసిసి అధ్వర్యం లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏపికి అన్యాయం చేసిన టీడీపీ, బిజెపి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేసి, అనంతరం దిష్టబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్‌ను కాంగ్రెస్ పార్టీ తరువున ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా ఇన్‌చార్జ్, ఏపిసిసి ప్రధాన కార్యదర్శి మస్తాన్ వల్లీ, మీసాల రాజేశ్వరరావు, అధికార ప్రతినిధి వి.గురునాథం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, పిసిసి అధికార ప్రతినిధి నిమ్మల జ్యోతికా, ఏపిసిసి కార్యదర్శులు కొరగంజి భాను, ఏసు దాసు, అల్లం పూర్ణ, బేగ్, మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు కుర్షిదా, మల్లికా, ప్రమీలా గాంధీ, కెంబూరి శ్రీలక్ష్మి, జువేద, రెహానా, సునీత, జిల్లా, నగర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిర్బంధ భాషా బోధన తప్పు

కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి



అమరావతి, సూర్య బ్యూరో : తమిళనాట నిర్బంధ తమిళం బాష బోధన తప్పని తమిళనాడు గవర్నర్ భన్వరీలాల్ వురోహిత్‌కు తమిళనాడు తెలుగు యువశక్తి అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి శుక్రవారం ఒక వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భాషాపరమైన మా సమస్యను తీర్చాలని వినతిపత్రం ద్వారా ఆయనను కోరినట్లు తెలిపారు. సమస్యల పట్ల ఆయన చూపించిన చొరవ, విధానం, సమస్యలు తప్పక తీరుతాయనే భరోసా కలిగిందని కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గవర్నర్‌ను కలిసిన బృందంలో సీనియర్ ప్రాతికేయులు సూర్య ప్రకాష్‌రావు, జనని అసోసియేషన్ నేత గుడిమెట్ల చెన్నయ్య, తమిళనాడు తెలుగు యువశక్తి కార్యదర్శి బి.వర్ధన్‌లు పాల్గొన్నారు.



తిరుమల కన్నా ముందే వెంకన్న కొలువైన ఆలయం

తాళ్లకుంట బాలాజీ



కలియుగదైవం తిరుమల పుణ్య క్షేత్రంను సందర్శించలేని భక్తులు,మరో కలియుగ తిరుమల క్షేత్రంగా శతాబ్దాలుగా నగర శివారు ప్రాంతంలోనే స్వయం భువై, భాసిలుతున్న "తాళ్ళకుంట బాలాజీ శ్రీలక్ష్మి వెంకటరమణ" దేవాలయం మహత్యం తెలియనివారు చాలా మంది ఉన్నారు. ఈ దేవాలయం నగర శివారు ప్రాంతానికి చేరువలోనే ఉన్నా, భక్తులు ఇక్కడి ఆలయ మహత్యాన్నిమాత్రం తెలుసుకోలేకపోవడం ఎంతో శోచనీయం. ప్రతి నిత్యం తిరుమల క్షేత్రంలో తెల్లవారు జామున శ్రీవేంకటేశ్వరుడి స్వామివారి ద్వారాలు తెరుచుకునే సమయంలో మొదట తాళ్లకుంట బాలాజీ శ్రీలక్ష్మి వెంకటరమణ గోవిందా..... అనే నామస్మరణతోనే తిరుమలలో నిత్యం స్వామివారి ద్వారాలు తెరచుకోవడంతో పాటు, స్వామివారి రథం కూడా ఈ నామస్మరణతోనే ముందుకు కదులుతుండడం జగమెరిగిన సత్యం.

తిరుమలలో శ్రీ వెంకటేశ్వరుడు అడుగుపెట్టకముందు, ఘట్‌కేసర్ జోడిమెట్ల సమీపంలోని వెంకటపురంలో వైకుంఠంనుంచి శ్రీమహావిష్ణువు భగవానుడిపట్ల, అలకమాని, మహాలక్ష్మిదేవి ఈ ప్రాంతంకువచ్చి ఘోర తపస్సు చేస్తున్న విషయం తెలుసుకుని, శ్రీ మహా విష్ణువుకూడ ఇక్కడికి వచ్చినట్లు, అందుకు మహాలక్ష్మిదేవి మాత్రం తానుమాత్రం ఏట్టి పరిస్థితుల్లోను వైకుంఠానికి రాన ని, కలియుగాంతంవరకు తాను వైకుంఠానికి వచ్చేదిలేదని చెప్పి, అక్కడినుంచి మహాలక్ష్మిదేవి మహరాష్ట్రలోని కొల్హాపూర్ పుణ్య క్షేత్రంలో కొలువు దీరింది. అనంతరం శ్రీ వేంకటేశ్వరుడుకూడ అక్కడి నుంచి కడప మీదుగా తిరుమల కొండకు వెళ్ళి, అక్కడే స్థిరపడిపోవడం జగమెరిగిన సత్యం. వాస్తవానికి తిరుమల కు వెళ్ళలేని భక్తులు ఇక్కడే ఎంతో నిష్టతో, భక్తితో స్వామివారిని దర్శించుకునే భాగ్యం



ఇక్కడి ఆలయానికి విచ్చేసే భక్తులందరికి లభించడం గొప్ప అదృష్టం. అయితే రాను రాను ఇక్కడి ఆలయ మహాత్యాన్ని స్థానికులు, ఇతర భక్తులు గుర్తించకపోవడం, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సైతం ఆలయంను సరిగ్గా పట్టించుకోకపోయారు. ఇంకేముంది ఎంతో చారిత్రాత్మకఆలయం మాత్రం పూర్తిగా మరుగునపడేశారు. వేంకటేశ్వరుడు ముందుగా ఏక్కడి నుంచి మనస్తాపం చెంది తిరుమలకు వచ్చారన్నది భక్తులకు తెలియకుండ పోయింది. అయితే కొందరు భక్తు లైతే ఇప్పుడిప్పుడే మరో కలియుగ తిరుమల హరి హర పుణ్యక్షేత్రంకి వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వ హించి తమ మ్రొక్కులు తీర్చుకుంటున్నారు.

ఆలయ ప్రత్యేకతలు ఏమిటంటే...

సాక్షాత్తూ తిరుమల కొండలో వెలసిన బాలాజీ శ్రీనివాసులు భక్తుల కోరిన కోర్కేలు తీర్చే కల్పవృక్షమనికూడ పేరుంది. తిరుమల శ్రీవెంకటేశ్వరుడి విగ్రహం వద్ద లక్ష్మిమాత లేదని, అదే ఇక్కడనున్న ఆలయంలోమాత్రం వెంకటేశ్వ రుడి పక్కనే లక్ష్మిమాత ఉండడం గొప్ప విశేషం. ఇదే గాకుండ అన్ని దేవాలయా ల్లో శ్రీవెంకటేశ్వరుడి గర్భ గుడి ఏదురుగా గరుడ ధ్వజ స్తంభం ఉంటుంది, ఇక్క డి ఆలయంవద్దమాత్రం క్షేత్రపాలకుడిగా 'శ్రీ ఆంజనేయస్వామి' కొలువై దర్శనం ఇస్తారు. ఇలాంటి ఆరుదైన దృశ్యం ఏ ఒక్క వేంకటేశ్వరస్వామి ఆలయాల వద్ద లేకపోవడం ఎంతో విశేషం. శ్రీ బాలాజీ వెంకటేశ్వరుడు అక్షరాల మత్స్య వతా రం ఆకారంలో కొలువైకనిపిస్తారు. పెద్ద రాతి గుండు లోనే స్వామివారు స్వయం భూవై వెలిశారని, ఆ గుండు కు అనుకునే ఆలయ నిర్మాణం జరిగిం దని పూర్వికు లు చెబుతారు.

ఆలయాన్ని 1219వ సంవత్సరం శుక్ల నామ సంవత్సరం వైశాఖ శుద్ధ పంచమి శుక్రవారంనాడు బిక్కుమల్ల నర్సయ్య గారిచే ఇక్కడి ఆలయ నిర్మాణం జరిగినట్లు ప్రాకార స్తంభంమీద నున్న శిలా ఫలకంమీద స్పష్టంగా లిఖించబడి ఉంది. ఈ ప్రాంగణంలోనే ఆగ్నేయ దిశలో పుష్కరిణి ఉంది. దీంట్లో నిత్యం శుద్ధ నిత్య ప్రవాహ జలం దర్శనం ఇస్తోంది. ప్రస్తుతం పుష్కరిణి నేటికి భూమికి అనుకునే పుష్కరిణి నీరు పుష్కలంగా దర్శనం ఇస్తుంటుంది. అంతేగాక నిత్యం తిరుమల కొండలోనున్న శ్రీవెంకటేశ్వరుడి సన్నిధికి విచ్చేసే భక్తకోటి జనులు "తాళ్ళకుంట బాలాజీ లక్ష్మి వెంకటరమణ గోవిందా .... అనే నామస్మరణనుకూడ ఇక్కడి ఆలయంకువిచ్చేసే భక్తులు నామాన్ని ఉచ్చరిస్తుంటారు.

తాళ్ళకుంట నామస్మరణకు ప్రత్యేకత.....

తిరుమలలో ప్రతినిత్యం సుప్రభాత సేవ తర్వాత" తాళ్ళకుంట వెంకట రమణస్వామి గోవిందా-గోవిందా"! అన్న తర్వాతనే శ్రీ వెంకటేశ్వరుడి ఏడు ద్వారాలు తెరుచుకోవడం నాటినుంచి నేటివరకు తిరుమలలో ఈ సాంప్రదాయం కొనసాగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు యాదవల్లి వెంకటేశ్వర్లు "మేజర్‌న్యూస్"కు తెలిపారు. ఇక్కడి పురాతన స్వయం భూవై వెలసిన ఈ ఆలయం తిరుమలకన్న ఎంతో శ్రేష్టమైనది, ఎంతో శక్తివంతమైనదని ఆయన పేర్కొన్నారు. ఇక్కడి ఆలయానికి ఏ భక్తుడైన కష్టాలతోవస్తే,వారి కష్టాలన్ని స్వామి వారు తీరుస్తారని, ధీర్ఘకాలిక రోగాలబారిన పడిన రోగులుసైతం తిరిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారిపోతున్నారని, అందుకు తగిన సాక్ష్యంచెప్పేవారుసైతం ఉన్నారని ఆయన తెలిపారు. ఇక్కడి ఆలయం పూర్తిగా హరిహర పుణ్య క్షేత్రమని, ఇక్కడి ఆలయంలో ప్రధా



నంగా గమనించవల్సినదేమిటంటే, అన్ని వేంకటేశ్వరస్వామి దేవాలయ గర్భ గుడికి ఏదురుగా గరుడ స్థంబం ఉంటే, ఇక్కడి ఆలయంలోమాత్రం అందుకు భిన్నంగా స్వామివారికి ఏదురుగా క్షేత్రపాలకుడిగా శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం కొలువై ఉండడం ఇక్కడి ఆలయ ప్రత్యేకత అని ఆయన చెప్పారు. . ఏది ఏమైన ఇక్కడి ఆలయంలోనున్న మహత్యం గురించి ఏంత చెప్పిన తక్కువే. ఇది నిజంగా కలియుగ దైవం సాక్షాత్తూ తాళ్ళకుంట బాలాజీ శ్రీలక్ష్మి వెంకటరమణ కష్టాల్లో,బాధల్లో,రోగాలబారినపడిన తన భక్తులను ఉద్ధరించేందుకు స్వయం వెంకటపురం గ్రామంలోనే శ్రీలక్ష్మి మాతా,శ్రీవేంకటేశ్వరులు ఇక్కడే కొలువె భక్తుల చెంతలోనే ఉంటూ వారి కష్టాలను మటుమాయం చేయడం ఎంతో విశేషం. ఇదంతా కలియుగ దైవం, స్వయం భూవై వెలిసిన " తాళ్ళకుంట బాలాజీ శ్రీలక్ష్మి వెంకటరమణ" మహిమలే కావడం గొప్ప విశేషం.

స్వామివారిమీద పూర్తి విశ్వాసం,భక్తిని పెట్టండి....ఫలితాలు ఏలా ఉంటాయో మీరే ఊహించుకోవచ్చు అని అంటారు ఈ లయ ప్రధాన పూజారి యాదవల్లి వేంకటేశ్వర్లు..... ఇక్కడి ఆలయం ఈ ప్రపంచంలోనే ఎంతో శక్తివంతమైనది. సాక్షాత్తూ ఇక్కడి ఆలయంలో శ్రీలక్ష్మిదేవి, శ్రీమహావిష్ణువు, పరమ శివుడులు కొలువైన అతి పురాతమైన హరిహర పుణ్యక్షేత్రంఅని ఆలయ పూజారి యాదవల్లి వేంకటేశ్వర్లు "మేజర్‌న్యూస్"కు తెలిపారు.

ఏ భక్తుడైతే ఇక్కడి స్వామి వారిని మంచి మనస్సుతో, ఏకాగ్రతతో,పూర్తి విశ్వాసంతో స్వామివారిని కోలుస్తారో, వారి కోర్కేలు, వారి కష్టాలు సునాయాసంగా త్వరగా తీర్చే కలియుగ దైవం,స్వయం భూవై వెలసిన తాళ్ళకుంట బాలాజీ శ్రీలక్ష్మి వెంకటరమణ స్వామివారు వెంకటపురం గ్రామంలో కొలువై ఉండడం మనందరి అదృష్టమన్నారు.

ఏవరైతే స్వామివారిని నిండు మనస్సుతో ఏక్కడినుంచైనా మనసారా నామస్మరణ చేసుకుని,కోర్కేలు,కష్టాలు తీరినప్పుడే ఆలయానికివచ్చి స్వామివారికి తమ మొక్కుబడులు చెల్లించుకోవాలన్నారు. వాస్తవానికి ఇక్కడి ఇక్కడి ఆలయానికివచ్చే భక్తులను ఎంతో అప్యాయంగా పలకరించి, స్వామివారి మహాత్యంను భక్తులకు వివరించి, వారికి తగిన ధైర్యం ఇవ్వడమేగాక, ఏ సమస్యలు ఉన్నా,ఇక్కడ తప్పకుండ పరిష్కారం అవుతాయని కుండబద్దలు కొట్టినట్లు చెప్పి,భక్తులకు పూర్తి భరోసా ఇస్తుండడంతో, గత కొన్ని ఏళ్ళనుంచి ఆలయానికి భక్తుల రాకపోకలు పెరిగిపోతున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ నీరుడి ఆశోక్‌సైతం "మేజర్‌న్యూస్"కి తెలిపారు.



ప్రతి ఏటా అంగరంగ వైభవంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు.....

ప్రతి ఏటా మే,జూన్ నెలలమధ్యలో వైశాఖ శుద్ధ చతుర్దశి తదియ వరకు ఐదు రోజులపాటు ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా స్వామివారి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి కమిటీ చైర్మన్ నీరుడి ఆశోక్, ఆలయ ఏగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎల్. భాగ్యలక్ష్మి,ఆలయ ప్రధాన అర్చకులు యాదవల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. ఇక్కడి బ్రహ్మోత్సవాలకు జంట నగర,శివారు ప్రాంతాలనుంచేగాక ఇతర సుదూర ప్రాంతాలనుంచి కూడ భారీ సంఖ్యలో భక్తులు పాల్గొంటారని వారు పేర్కొన్నారు. ఏది ఏమైన నగరవాసులకు చెంతలోనే మరో కలియుగ తిరుమల క్షేత్రంగా విరాజిల్లుతున్న స్వయం భూవై వెలసిన "తాళ్ళకుంట బాలాజీ శ్రీలక్ష్మి వెంకటరమణ "దేవాలయం సాక్షాత్తూ "నభూతే నభవిష్యత్తు"అనే చందంగా దర్శనం ఇస్తుంది. కష్టాల్లోనున్న భక్తుల కన్నీళ్ళను, తమ మనస్సులోనున్న కోర్కేలను తీర్చే కోనేటి రాయుడు, సాక్షాత్తూ కలియుగ దైవంగా భాసిల్లుతున్న స్వయంభూవై వెలసిన "తాళ్ళకుంట బాలాజీ శ్రీలక్ష్మి వెంకటరమణ" ఆలయాన్ని సందర్శించి, తమ కష్టాలబారినుంచి విముక్తి పొందాలని ఆశిద్దాం!

ఈ ఆలయం భక్తుల నోటినుంచి నిత్యం గోవిందా.... గోవిందా.. .వెంకటరమణ గోవిందా.... అనే నామస్మరణతో వెంకటపురం గ్రామం దద్దరిల్లిపోవాలని కోరుకుందాం.

ఎలా వెళ్లాలంటే...

తాళ్ళకుంట బాలాజీ శ్రీలక్ష్మి వెంకటరమణ ఆలయానికి వెళ్ళేందుకు తగిన మార్గం ఈ విధంగా ఉంది. అది ఉప్పల్ ప్రధాన రోడ్డునుంచి ఘట్‌కేసర్‌కు వెళ్ళే ప్రధాన రోడ్డులో కనిపించే జోడిమెట్ల బస్‌స్టాప్. ఈ బస్టాప్‌నుంచి కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో "వెంకటపురం" అనే గ్రామానికి చివరగా స్వయం భూవై వెలిసి భాసిల్లుతున్న చారిత్రాత్మక, అతి పురాతనమైన "తాళ్ళకుంట బాలాజీ శ్రీలక్ష్మి వెంకటరమణ దేవాలయం" దర్శనం ఇస్తోంది.

(గోగికార్ శ్రీనివాస్‌జీ,సిటీబ్యూరో,హైదరాబాద్)



భృగు మహర్షి అహంకారాన్ని అణిచే క్రమంలో ఆతని కాళ్లు పట్టుకుని ప్రత్యేక కంటిని రెండు చేతులతో గట్టీగా నొక్కేస్తున్న తంతుఅంతరార్థం గ్రహించని మహాలక్ష్మిదేవి స్వామిపై కోపంతో ఆతన్ని వదిలి , భూ లోకానికి వచ్చేసి, తాళ్ళకుంట వద్ద పుష్కరిణీ ప్రాంతంలో కూర్చుండి పోయింది. తనను విడిచివెళ్ళిన లక్ష్మిదేవి జాడను వెతుకుతూ విష్ణువు ఈ ప్రాంతానికి వచ్చి బతిమాలుతాడు. చివరకి, సాక్షాత్తూ శివుడు లక్ష్మిదేవిని సముదాయించే ప్రయత్నం చేసినా అమె మహారాష్ట్రలోని కొల్హాపూర్ ప్రాంతానికి వెళ్ళిపోతుంది.. దీంతో చేసేదిలేక ఇక్కడ నుంచి కడపకు ఆపై తిరుపతికి మహావిష్ణువు వెళ్లి నెల వైపోయాడు,అప్పటి నుంచి స్వయం భూవైగా పేరుగాంచిన ఈ దివ్య క్షేత్రం " హరి హర పుణ్య " క్షేత్రంగా భాసిల్లుతోంది.

– యాదవల్లి, ఆలయ ప్రధాన అర్చకులు





రాజశేఖర్ కొత్త సినిమా



గరుడవేగతో ఫామ్‌లోకి వచ్చిన హీరో రాజశేఖర్ తన తదుపరి చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. మణిరత్నం వద్ద పలు చిత్రాలకు అసోసియేట్‌గా పని చేసిన గోపి అనే వ్యక్తి చెప్పిన కథ రాజశేఖర్‌కి బాగా నచ్చిందని.. ఫిబ్రవరి 4, రాజశేఖర్ బర్త్ డే నాడు దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడికానున్నాయని సమాచారం. మరోవైపు రాజశేఖర్ కుమార్తె శివాని హీరోయిన్ గా అరంగేట్రం చేస్తుండడం తెలిసిందే

బాగున్నదన్న దర్శకేంద్రుడు

సాలగ్రామ్ సినిమా పతాకంపై తెరకెక్కుతున్న చిత్రం 'గున్న'. విప్లవ్.కె దర్శకత్వం వహిస్తున్నారు. నేపథ్యాన్ని, పాత్రల స్వభావాన్ని తెలిపేందుకు



రూపొందించిన ప్రీ పోస్టర్‌ను, లోగోను సీనియర్ దర్శకుడు కె.రాఘవేంద్రరావు శుక్రవారం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "లోగో డిజైన్ బావుంది. సినిమా చక్కని విజయాన్ని అందుకుని టీమ్‌కు మంచి పేరు, నిర్మాతకు లాభాలు రావాలి" అని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ '16 ఏళ్ల వయసులా నిత్యనూతనంగా ఆలోచించే రాఘవేంద్రరావుగారి చేతుల మీదుగా పోస్టర్ విడుదల చేయడం ఆనందంగా ఉంది. పసి వయసుకు, యుక్త వయసుకు మధ్య 'గున్న' ప్రాయంలో ఉన్న కొందరు స్నేహితుల కథతో తెరకెక్కనున్న చిత్రమిది. సినిమాకు సంబంధించి ప్రధాన పాత్రల ఎంపిక ఎనిమిది నెలలుగా జరుగుతోంది. సామ్రాట్, ప్రజ్ఞాత, నిఖిల్, ఆర్మాన్, మెహక్, ఐశ్వర్యలను ఎంపిక చేశాం. త్వరలో మిగిలిన ఇద్దరు ఆర్టిస్ట్‌లను ఎంపిక చేసి మార్చిలో షూటింగ్ ప్రారంభిస్తాం" అని తెలిపారు.

కేఎస్వీ సమర్పిస్తున్న ఈ చిత్రానికి పబ్లిసిటీ డిజైనర్: సుధీర్‌బీ కాస్టింగ్ డైరెక్టర్: హర్ష ఉప్పులూరి, సంగీతం: శ్రీచరణ్ పాకాల, పాటలు: డా.జివాగో, డిఓపి: భరణి.కె.ధరన్, ఎడిటింగ్: ధర్మేంద్ర కాకరాల, నిర్మాణ నిర్వాహణ, లైన్ ప్రొడ్యూసర్: సి.హెచ్.వి.ఎస్.ఎన్.బాబ్జీ, నిర్మాణం సాలగ్రామ్ సినిమా.

కపూర్ ఖాందాన్‌లో పెళ్లి సందడి



విరుష్క వివాహం గురించి రాసి రాసి విసుగొచ్చిన మీడియాలో ఉత్సాహం నింపే వార్త ఇది. గత కొన్ని రోజులుగా 'సహజీవనం' చేస్తూ విదేశాలకి సైతం జంటగా వెళ్తూ.. జంటగా తీసుకున్న ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న సోనమ్ కపూర్-ఆనంద్ అహుజా త్వరలో పెళ్లి పీటలెక్కబోతున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ జంట లండన్‌లో విహరిస్తోంది.

ప్రముఖ వ్యాపార కుటుంబానికి చెందిన ఆనంద్ అహుజాతో సోనమ్ వివాహానికి కపూర్ ఫ్యామిలీ తొలుత సుముఖంగా లేనప్పటికీ.. ఇప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని సమాచారం. 'సావారియా'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన అనిల్ కపూర్ కుమార్తె సోనమ్.. 'ఢిల్లీ-6, రాన్‌జాన్, భాగ్ మిల్కా భాగ్, నీర్జా' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. సోనమ్ నటిసున్న 'ప్యాడ్ మ్యాన్, వీర్ డి వెడ్డింగ్' సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉండగా.. 'సంజు, ఏక్ లడకీ కో దేఖాతో ఐసా లగా' చిత్రాలు షూటింగ్‌లో ఉన్నాయి!

ఇద్దరూ ఇద్దరే కాదు.. ముగ్గురూ ముగ్గురే!?



రాజమౌళి దర్శకత్వంలో ఎన్టీఆర్-రామ్ చరణ్ నటించే సినిమాకి 'ఇద్దరూ ఇద్దరే' అన్న పేరు పరిశీలనలో ఉండడం తెలిసిందే. అయితే తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో మరో హీరోకి కూడా స్థానం ఉందని తెలుస్తోంది. హిందీ మార్కెట్‌ని దృష్టిలో పెట్టుకొని మూడో హీరో పాత్ర కోసం బాలీవుడ్ హీరోని ఎంపిక చేస్తారని మొదట అనుకున్నారు. అయితే.. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ చిత్రంలో మూడో హీరోగా అల్లు అర్జున్ నటించే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే అధికారికంగా ప్రకటన వెలువడే వరకు ఇవ్వన్నీ ఊహాగానాలుగానే పరిగణించాల్సి ఉంటుంది!

ఇదొక సమ్మోహన చిత్రం: మదన్

అసిస్టెంట్ కెమెరామన్ గా కెరీర్ ప్రారంభించి.. తర్వాత సహాయ రైటర్ గా పనిచేసి.. 'ఆ నలుగురు' చిత్రానికి కథ, మాటలు అందించి, 'పెళ్ళైన కొత్తలో' చిత్రంతో దర్శకుడిగా మారిన ప్రతిభాశాలి మదన్. తొలి చిత్రంతోనే దర్శకుడిగా తన ప్రత్యేకతను ఘనంగా ప్రకటించుకున్న మదన్.. ఆపై 'గుండె ఝల్లుమంది, ప్రవరాఖ్యుడు, కాఫీ విత్ మై వైఫ్, గరం' చిత్రాలు రూపొందించారు.

మదన్ దర్శకత్వంలో తాజాగా తెరకెక్కిన చిత్రం 'గాయత్రి'. మోహన్ బాబు నటిస్తూ టైటిల్ రోల్ ప్లే చేస్తున్న ఈ చిత్రంలో మంచు విష్ణు-శ్రీయ జంటగా నటించారు. ట్రైలర్‌తో అమితంగా ఆకట్టుకుంటూ ఆడియన్స్‌లో ఆసక్తి పెంచుతున్న ఈ చిత్రం ఈవారం విడుదలవుతోంది. ఈనేపథ్యంలో మదన్ మీడియాతో మాట్లాడారు...



ఇది తండ్రి, కూతుళ్ళ సినిమా. పూర్తిగా వారి మధ్యన నడిచే కథ ఇది. ఇందులో గాయత్రిగా నిఖిల విమల నటించింది. మోహన్ బాబు చేసిన ఆ పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. ఇప్పుడే దాన్ని రివీల్ చేయకూడదు. ఇంకో పాత్ర పేరు శివాజీ. విష్ణు పాత్ర ఇద్దరు మోహన్ బాబుల్లో ఒకరికి యంగర్ వెర్షన్. అది ఎవరికి అనేది సినిమా చూసే తెలుసుకోవాలి. మోహన్ బాబు మహా నటుడు. అంతటి నటుడ్ని ఎలా హ్యాండిల్ చేయగలనా అనిపించేది. ఎస్వీ రంగారావు, ఎన్టీఆర్, ఏఎన్నార్, శివాజీ గణేశన్ లాంటి మహానటుల జాబితాలో ఆయనుంటారు. ఆయనకు గొప్ప పాత్రలు రాయాలంతే. ఆయనతో వర్క్ చేయడం గర్వంగా ఉంది. ఆయన నాకు పిలిచి అవకాశం ఇచ్చారు. నేను చాలా లక్కీ. నాకు, ఆయనకు ఇంతకుముందు పెద్దగా పరిచయం కూడా లేదు. కేవలం ఒక్క సిట్టింగ్లో ఓకే చేసేశారు. సినిమా చాలా బాగా వచ్చింది. అందరికీ నచ్చుతుందనే నమ్మకముంది!

ఉన్నది లైఫ్ ఒక్కటే.. జర జాగ్రత్త

సూపర్ గుడ్ ఫిలింస్ అధినేత ఆర్.బి.చౌదరి తనయుడు జితన్ రమేష్ హీరోగా లార్డ్ వెంకటేశ్వర ఫిలింస్ పతాకంపై నారాయణ్ రామ్ నిర్మిస్తోన్న చిత్రం 'ఒకటే లైఫ్. హ్యాండిల్ విత్ కేర్ అనేది ఉప శీర్షిక. ఎం.వెంకట్ దర్శకుడు. శృతి యుగల్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో సుమన్ ప్రధాన పాత్రలో కన్పించనున్నారు. త్వరలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు వెంకట్ మాట్లాడుతూ.. టైటిల్ చూడగానె సినిమా కాన్సెప్ట్ ఎంటనేది అందరికీ అర్దమవుతుంది. టెక్నాలజీ పేరుతో పరుగులెడుతొన్న నేటితరం హ్యూమన్ రిలెషన్స్‌కు, ఎమోషన్స్‌కు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్న కాన్సెప్ట్‌తో తెరకెక్కుతోన్న చిత్రమిది. సినిమాలోని ప్రతి పాత్రకు ఓ పర్పస్ ఉంటుంది' అన్నారు.



భళా భాగమతి అన్న బాషా

అమితాబ్ బచ్చన్, రజనీ కాంత్.. ఏదైనా సినిమా తమకి నచ్చితే అది మనసులో ఉంచుకోరు. ఆ విషయాన్ని ఆయా వ్యక్తులకు వెంటనే తెలియజేస్తారు. 'పద్మావత్' సినిమా చూసి రణవీర్ సింగ్‌ని అమితాబ్ మనస్ఫూర్తిగా మెచ్చుకోవడం తెలిసిందే. అమితాబ్ రాసిన లేఖను రణవీర్ ఆస్కార్ అవార్డులా ఫీలై సోషల్ మీడియాలో పంచుకున్నాడు. అమితాబ్‌లా రజనీ లెటర్ రాయలేదు కానీ.. స్వయంగా ఫోన్ చేసి అనుష్కను అభినందించారు. దాంతో అనుష్క ఆనందానికి అంతూ పొంతూ లేకుండా పోయిందని సమాచారం!



దీపికా.. మజాకా?

ఒకవైపు 'పద్మావత్' చిత్రం వసూళ్ల ప్రభంజనం సృష్టిస్తుంటే.. సదరు చిత్ర కథానాయకి దీపిక.. కుర్రోళ్ళ గుండెల్లో వేడి పుట్టించే పనిలో నిమగ్నమైపోయింది. స్పెషల్ కేర్ తీసుకొని రీసెంట్‌గా దీపిక చేయించుకున్న ఫోటోషూట్ దీపిక ఫ్యాన్ ఫాలోయింగ్‌ని ఇబ్బడిముబ్బడిగా పెంచేస్తోంది. ఇప్పటికే 150 కోట్లు వసూలు చేసిన 'పద్మావత్' చిత్రం 200 కోట్లు కొల్లగొట్టే దిశగా స్థిరంగా అడుగులు వేస్తోంది!



ఇంతలో ఎన్నెన్ని ఆఫర్లో



ఓ నూతన దర్శకుడు, నూతన నిర్మాణ సంస్థలో రూపొందిన ఇంతలో ఎన్నెన్ని వింతలో చిత్రం విడుదలకు ముందే బిజినెస్ ఆఫర్స్ దక్కించుకుంటోందని తెలుస్తోంది. ఇప్పటికే ఈ చిత్రం తమిళ రీమేక్ రైట్స్ ఫ్యాన్సీ రేటుకు అమ్ముడైనట్లు తెలుస్తోంది. అంతేకాదు... ఓ పెద్ద ప్రొడ్యూసర్ మరియు డిస్ట్రిబ్యూటర్ ఇటీవల సినిమా చూసి, తామే మూవీని రిలీజ్ చేస్తామని ముందుకొచ్చినట్లు సమాచారం. ఈ డీల్ ఓకే అయితే రిలీజ్‌కు ముందే సెన్సేషన్ క్రియేట్ చేసిన చిత్రాల జాబితాలో 'ఇంతలో ఎన్నెన్ని వింతలో' చేరుతుంది అని చెప్పాలి. ఈ చిత్రం ట్రైలర్ అత్యధిక వ్యూస్‌తో దూసుకెళ్తూ... ఆడియన్స్‌లో క్యూరియాసిటీ క్రియేట్ చేసింది. నందు కెరీర్‌కి 'ఇంతలో ఎన్నెన్ని వింతలో' చిత్రం ఓ టర్నింగ్ పాయింట్ కానుందని చిత్ర బృందం అభిప్రాయపడుతోంది!

లాఫింగ్ గ్యాస్ నింపిన సినిమా

ఎస్.బి క్రియేషన్స్ పతాకంపై చక్రసీద్ సమర్పించు చిత్రం 'సోడా గోలీ సోడా'. అంతా గ్యాస్ అనే ట్యాగ్ లైన్ తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి నిర్మాత భువనగిరి సత్య సింధూజ, దర్శకుడు మల్లూరి హరిబాబు. మానస్, నిత్య నరేష్, కారుణ్య హీరోహీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ చిత్రం అతి త్వరలో విడుదల కానున్న సందర్భంగా మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసింది చిత్ర యూనిట్. నిర్మాత సత్య సింధూజ మాట్లాడుతూ క్లీన్ యూ సర్టిఫికెట్ వచ్చిన సోడా గోలీ సోడా అంతా గ్యాసే.. చిత్రం అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.. పూర్తి స్థాయి వినోదాత్మకంగా ఉండబోతోంది' అని తెలిపారు. దర్శకుడు హరిబాబు మాట్లాడుతూ.. వినోదాత్మక చిత్రాన్ని నిర్మించాలనే ఉద్దేశ్యంతోనే సోడా గోలీ సోడా సినిమాను చేయడం జరిగింది. క్లీన్ యూ సర్టిఫికేట్ వచ్చినందుకు సంతోషంగా ఉంది.. మానస్, నిత్య, కారుణ్య ఇష్టంతో కష్టపడి పనిచేశారు. నాకు సహకరించిన వారందరికీ నా కృతజ్ఞతలను తెలియచేస్తున్నా అన్నారు.





బీజేపీ సవతి కొడుకులా చూస్తోంది

పట్నా : వెటరన్ నటుడు శతృఘ్న సిన్హా సొంత పార్టీ బీజేపీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కన్నతల్లిలాంటి పార్టీ ఇప్పుడు తనపై సవతి ప్రేమను చూపిస్తోందంటూ ఆయన వ్యాఖ్యానించారు. గత కొంతకాలంగా ఆయన పార్టీకి, ప్రధాని మోడీకి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనకు వచ్చే ఎన్నికల్లో సీటు కష్టమేనన్న కథనాలు వెలువడుతున్నాయి. వీటిపై శుక్రవారం ఓ జాతీయ మీడియా ఛానెల్ ఆయన్ని సంప్రదించగా ఈ వ్యాఖ్యలు చేశారు. పార్టీ నాకు అమ్మలాంటిది. కానీ, సొంత పార్టీ నేతలే నాపై సవతి ప్రేమను చూపిస్తూ నన్ను దూరం పెడుతున్నారు. మాట్లాడటం తప్పించి పార్టీ కోసం ఏ పని చేయలేకపోతున్నా. నిజాయితీగా చెప్పాలంటే ఇదంతా చూస్తుంటే నన్ను అణిచివేస్తున్నారేమో అనిపిస్తోంది. గత సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ పార్టీపై ఇంతకన్నా ఎక్కువే విమర్శలే చేశాను. అయినా టికెట్ దక్కింది కదా!. ఇప్పుడు కూడా అంతే అంటూ ఆయన బదులిచ్చారు. ఇక బీజేపీ సీనియర్ నేత యశ్వంత్ సిన్హా రైతులు, నిరుద్యోగుల హక్కుల సాధనకై రాష్ట్ర మంచ్ అనే రాజకీయ వేదికను స్థాపించిన విషయం తెలిసిందే. అందులో తాను కూడా చేరటంపై ఈ బీజేపీ ఎంపీ స్పందించారు. 'రాష్ట్ర మంచ్' రాజకీయ పార్టీ కాదని.. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ఉద్యమించటం.. సమస్యలపై పోరాటం కోసమే ఏర్పాటు చేసిందని చెప్పారు. తానూ, యశ్వంత్ సిన్హా ఇద్దరమూ బీజేపీలోనే ఉన్నామని శతృఘ్న సిన్హా స్పష్టతనిచ్చారు.

ధర్మాసనానికి జల్లికట్టు అంశం

- రాజ్యాంగ ధర్మాసనం ముందు ఐదు ప్రశ్నలు
- మూగ జంతువులకు హాని తలపెడుతున్నారని ఆరోపణలు
- దీనిని పెటా సుప్రీం కోర్టులో సవాలు
- జంతువులను ఇలాంటి క్రీడలకు ఉపయోగించరాదన్న సుప్రీం

న్యూఢిల్లీ: సంప్రదాయ క్రీడ జల్లికట్టుకు సంబంధించిన అంశాన్ని సర్వోన్నత న్యాయస్థానం రాజ్యాంగ ధర్మాసనానికి అప్పగించింది. ఈ వ్యవహారానికి సంబంధించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్ర, జస్టిస్ ఆర్ఎఫ్ నారీమన్ అయిదు ప్రశ్నలను రూపొందించి రాజ్యాంగ ధర్మాసనం ముందు ఉంచారు. గత ఏడాది డిసెంబరులోనే సర్వోన్నత న్యాయస్థానం జల్లికట్టు, ఎడ్లబండి పందేలకు సంబంధించిన అంశాన్ని అయిదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం విచారిస్తుందని వెల్లడించింది. తమిళనాడులో జల్లికట్టు క్రీడ పేరుతో మూగ జంతువులకు హాని తలపెడుతున్నారని కేసులు నమోదవుతున్నాయి. తమిళనాడు, మహారాష్ట్ర ప్రభుత్వాలు జల్లికట్టు తరహా క్రీడలకు వెసులుబాటు కల్పిస్తూ జంతువులపై హింసను అరికట్టే చట్టంలో పలు మార్పులు చేశాయి. దీనిని పెటా సుప్రీంకోర్టులో సవాలు చేసింది. జల్లికట్టు క్రీడను తమిళనాడులో సంక్రాంతి సమయంలో నిర్వహిస్తారు. రాష్ట్ర సంప్రదాయ క్రీడలను కాపాడుకునే హక్కు తమకు ఉందని కొందరు వాదిస్తున్నారు. అయితే ఇవి సాంస్కృతిక పరిరక్షణ హక్కు కిందకు వస్తాయా? లేదా? అనే అంశాన్ని పరిశీలించాలని కోర్టు రాజ్యాంగ ధర్మాసనానికి అప్పగించింది. జల్లికట్టు తరహా క్రీడలతో జంతువులపై హింసకు పాల్పడుతున్నారని, దీన్ని నిషేధించాలని పెటా పోరాడుతోంది. తమిళనాడు, మహారాష్ట్ర సహా దేశవ్యాప్తంగా జంతువులను ఇలాంటి క్రీడలకు ఉపయోగించరాదని సుప్రీంకోర్టు 2014లో తీర్పు చెప్పింది. జల్లికట్టు విషయంలో వెసులుబాటు కల్పించాలని, తీర్పును పునఃపరిశీలించాలని తమిళనాడు ప్రభుత్వం కోరినప్పటికీ సుప్రీంకోర్టు గతంలో అంగీకరించలేదు. ఇదిలావుండగా దేనికైనా ఆధార్ తప్పనిసరి చేశారు. గ్యాస్, బ్యాంక్ ఖాతా, పాన్ కార్డ్ ఇలా ఈ లిస్ట్ చాలా పెద్దదే చివరకు గోవాలో ఎంజాయ్ చేయడానికి వెళ్లిన యువకులను కూడా ఆధార్ వివరాలు చెక్ చేసిన తర్వాతే అమ్మాయిలను పంపించారంటే ఆధార్ అవసరమేంటో అర్థమవుతోంది. అయితే పొంగల్ సందర్భంగా తమిళనాడులో సాంప్రదాయ క్రీడగా చెప్పుకునే జల్లికట్టును కూడా ఆధార్‌తో కట్టేశారు అధికారులు. మదురైలో జల్లికట్టులో పాల్గొనేవారు ముందే ఆధార్ వివరాలు సమర్పించాలని మదురై కలెక్టర్ ఆదేశాలు జారీ



చేశారు. గేమ్‌లో పాల్గొనేవారే కాదు బరిలోకి దిగే ఎద్దుల యజమానులు కూడా ఆధార్ ఇవ్వాలని అధికారుల ఆదేశాలు జారీచేశారు. జల్లికట్టులో పాల్గొనే యువకులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. తమిళన సంస్కృతిని అడుగడునా అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

'ఆ ఘటనలు హృదయవిదారకం'



ఐక్యరాజ్యసమితి: చిన్నారులపై అకృత్యాలకు పాల్పడుతున్నారు కొందరు దుర్మార్గులు. భారత్, పాకిస్థాన్‌లలో చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులు హృదయ విదారకమని ఐరాస సెక్రటరీ జనరల్ అధికార ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ అన్నారు. ఢిల్లీలో గత వారం 8 నెలల చిన్నారిపై వరుసకు బావ అయిన 28ఏళ్ల వ్యక్తి అతి దారుణంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. ప్రస్తుతం ఆ చిన్నారి పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. గత నెల్లో పాకిస్థాన్‌లోనూ ఇలాంటి దారుణమే చోటుచేసుకుంది. ఏడేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి అతి కిరాతకంగా చంపేశారు. ఈ ఘటన పాక్‌ను కుదిపేసింది. ఈ రెండు ఘటనలపై ఐరాస సెక్రటరీ జనరల్ అంటానియో గుటెరస్ అధికార ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ స్పందించారు. ఈ రెండు ఘటనల గురించి విన్నప్పుడు గుండె పగిలిపోయింది అని అన్నారు. వీటి నుంచి తెలిసిందేమిటంటే.. ఈ ప్రపంచంలో ఏ దేశమూ మహిళలు, చిన్నారులపై జరిగే దాడులను ఆపడం లేదు. ప్రతి దేశంలోనూ ఇలాంటి దారుణాలు జరుగుతూనే ఉన్నాయి. మహిళల గౌరవం కాపాడేందుకు ఐరాస చర్యలు చేపడుతోంది. పలు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా బాలికల విద్య, మహిళా సాధికారత కోసం ఐరాస కృషి చేస్తోంది అని దుజారిక్ తెలిపారు.

ఆప్ ఎమ్మెల్యేలపై ఎఫ్ఐఆర్ నమోదు



న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత విజేందర్ గుప్తా, మరో ఇద్దరు భాజపా మేయర్లపై దాడి చేశారనే ఆరోపణలతో వారిపై కేసు నమోదు చేశారు. దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇంట్లో భాజపా నేతలపై ఆప్ ఎమ్మెల్యేలు జర్నైల్ సింగ్, అఖిలేశ్ త్రిపాఠి, జితేందర్ తోమర్, సంజీవ్ ఝాలు దాడికి పాల్పడ్డట్లు అందిన ఫిర్యాదు మేరకు నలుగురు శాసనసభ్యులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఢిల్లీ భాజపా యూనిట్ ప్రధాన కార్యదర్శి రవీందర్ గుప్తా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అక్రమ వాణిజ్య సముదాయాలను సీజ్ కోసం చేపట్టిన డ్రైవ్ వల్ల ఇబ్బందులు పడుతున్న వ్యాపారులకు ఊరట కల్పించే అంశంపై మాట్లాడేందుకు కేజ్రీవాల్ నివాసానికి వెళ్లగా.. ఆప్ ఎమ్మెల్యేలు తమపై దాడి చేశారని, అనుచితంగా ప్రవర్తించారని విజేందర్ గుప్తా వెల్లడించారు. విజేందర్‌తో పాటు ఆయన వ్యక్తిగత కార్యదర్శిపైనా, ఢిల్లీలోని ఉత్తర, తూర్పు మున్సిపాలిటీల మహిళా మేయర్లు ప్రీతి అగర్వాల్, నీమా భగవత్‌లపై కూడా దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నలుగురు ఎమ్మెల్యేలను వెంటనే అరెస్ట్ చేయాలని భాజపా డిమాండ్ చేస్తోంది.



టాయిలెట్‌లో విద్యార్థి మృతదేహం

న్యూఢిల్లీ: సంచలనం సృష్టించిన్ రేయాన్ స్కూల్ ఘటన గురించి జనం అంత తేలికగా మరిచిపోయి ఉండరు. రెండో తరగతి విద్యార్థిని పాఠశాలలోనే సీనియర్ విద్యార్థి హత్యచేశాడు. అలాంటి తరహా ఘటన తాజాగా దేశ రాజధానిలో చోటుచేసుకుంది. ఈశాన్య ఢిల్లీ కర్వాల్‌నగర్‌లో తొమ్మిదో తరగతి విద్యార్థి పాఠశాల టాయిలెట్‌లో శవమై కన్పించాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. కర్వాల్‌నగర్ ప్రాంతానికి చెందిన 16 ఏళ్ల తుషార్ కుమార్ స్థానిక పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఎప్పటిలాగే గురువారం స్కూల్‌కు వచ్చిన తుషార్.. కొద్ది గంటల తర్వాత వాష్‌రూంలో స్పృహ లేకుండా పడి కన్పించాడు. దీనిని గుర్తించిన తోటి విద్యార్థులు వెంటనే యాజమాన్యానికి తెలియజేయడంతో తుషార్‌ను వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు. అయితే తుషార్ అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. తుషార్ తల్లిదండ్రులు మాత్రం తమ కుమారుడిని హత్యచేశారని ఆరోపిస్తున్నారు. సహ-విద్యార్థుల దాడివల్లే చనిపోయి ఉంటాడని వారు అనుమానం వ్యక్తం చేశారు. అయితే అంతకు ముందు తుషార్ కడువునొప్పితో బాధపడినట్లు స్కూల్ యాజమాన్యం పేర్కొంది. కొందరు సీనియర్ విద్యార్థులు తుషార్‌పై దాడిచేసి హతమార్చారని, వారిని రక్షించడానికే యాజమాన్యం ప్రయత్నిస్తోందని, స్థానికులతో కలిసి పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు.. తుషార్ ఒంటిపై ఎలాంటి గాయాలు కనిపించలేదని, పోస్టుమార్టం తర్వాతే అన్ని విషయాలను తెలుస్తాయని వ్యాఖ్యానించారు. పరీక్షలు వాయిదా వేయించేందుకు రేయాన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో రెండో తరగతి చదువుతున్న ప్రద్యుమన్ ఠాకూర్ను అదే పాఠశాలకు చెందిన సీనియర్ విద్యార్థి దారుణంగా హత్యచేసినట్లు సీబీఐ విచారణలో వెల్లడయ్యింది. గతేడాది గురుగ్రామ్ రేయాన్ స్కూల్‌లో జరిగిన ఈ ఘటనలో ముందు బస్సు కండక్టర్‌ను అదుపులోకి తీసుకున్నా, అసలు నిజం సీబీఐ దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది.

అమెరికాలో తల్లీకొడుకుల హత్య



వాషింగ్టన్: వర్జీనియాలోని ఓ ఇంట్లో పోలీసులు తల్లి, కొడుకుల శవాలను గుర్తించారు. భారత సంతతికి చెందిన మాల మన్వాని (65), ఆమె కుమారుడు రిషి మన్వాని(32)ని గుర్తు తెలియని వ్యక్తులు తుపాకీతో కాల్చి చంపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దుండగుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. టామీ కోర్ట్ ప్రాంతంలో ఉండే ఓ వ్యక్తి ఈ వారంలో విధులకు రాలేదని బుధవారం పోలీసులకు అతని సహ ఉద్యోగి ఫోన్ చేయడంతో పోలీసులు ఇంటికి వెళ్లి పరిశీలించగా ఈ ఘటన వెలుగు చూసింది. ఇంట్లో వారిద్దరే ఉంటారని.. దొంగతనం, దోపిడీ జరిగినట్లు కూడా ఎలాంటి ఆధారాలు లేవని పోలీసులు వెల్లడించారు.

మోడీ కేర్ ఖర్చు ఏటా రూ.11,000 కోట్లు



న్యూఢిల్లీ: దేశ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం మోడీ ప్రభుత్వం రెండు వినూత్న పథకాలను ప్రవేశ పెట్టింది. ఈ పథకాల గురించి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ లోక్‌సభలో బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఆరోగ్య రంగానికి రూ.1.38 లక్షల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. భారతదేశ జనాభాలోని 40 శాతం మంది ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా జాతీయ ఆరోగ్య బీమా పథకాన్ని తీసుకొచ్చారు. దీనిని మోడీ కేర్‌గా అభివర్ణిస్తున్నారు. ఈ పథకం కింద సుమారు 50 కోట్ల మంది ప్రజలు లబ్ధిపొందుతారు. అయితే ఈ మోడీ కేర్ పథకాన్ని అమలు చేయడానికి ఏటా అయ్యే ఖర్చు అక్షరాలా రూ.11,000 కోట్లు. అంతకుమించి కూడా ఖర్చులు పెరిగే అవకాశం ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. గత ప్రభుత్వాలు కూడా ఇలాంటి ఆరోగ్య సంరక్షణ పథకాలు ప్రవేశ పెట్టాయి. కానీ అవి చిన్నవే. వాటి అమలు కూడా సరిగ్గా లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. మోదీ కేర్ పథకం ఒబామా కేర్‌ను పోలి ఉందని పలువురు విశ్లేషకులు అంటున్నారు. అమెరికా జనాభాలోని 15శాతం మంది ప్రజలకు ఉపయోగపడే విధంగా 2010 మార్చిలో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా ఈ ఒబామా కేర్‌ను ప్రవేశపెట్టారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండడంతో ఒబామా కేర్ అమల్లో ఎలాంటి సమస్యలు ఎదురుకాలేదు. కానీ ఈ మోదీ కేర్ పథకానికి మాత్రం కేటాయించిన బడ్జెట్ కంటే ఎక్కువగా ఖర్చుకానుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

బాబా చిహ్నంలో మార్పులు



చెన్నై: తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు ఆదిలోనే సమస్యలు వెంటాడుతున్నాయి. తాను ఇప్పటికే పరిచయం చేసిన పార్టీ గుర్తుపై వివాదం రేగుతూనే ఉంది. తనవి ఆధ్యాత్మిక రాజకీయాలని ఇప్పటికే రజనీ ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో ఆయన ఎంపిక చేసిన బాబా చిహ్నంలో కమలం, సర్పం ఉండడంపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. కమలం బీజేపీ ఎన్నికల గుర్తు కావడంతో బాబా చిహ్నంలో ఉన్న కమలాన్ని తొలగించారు. తరువాత సర్పం ఆకారంతో ఉన్న బాబా చిహ్నాన్ని రజనీ పరిచయం చేశారు. దీనిపైనా కొన్నివర్గాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. దీంతో దాంట్లోనూ మార్పులు చేసినట్టు రజనీ మక్కల్ మంద్రం ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం బాబా చిహ్నంలో చేయి మాత్రమే ఉందని, చిహ్నం కింద సత్యం, శ్రమ, అభ్యున్నతి అనే పదాలు ఉన్నాయని తెలిపింది.

హార్వర్డ్‌లో కమల్ ప్రసంగం



చెన్నై: ఈ నెల 10వ తేదీన హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరగనున్న సదస్సులో నటుడు, రాజకీయ నాయకుడు కమల్‌హాసన్ ప్రసంగించనున్నారు. 2016లో కూడా ప్రతిష్ఠాత్మకమైన వర్సిటీ కార్యక్రమంలో ఆయన భావ ప్రకటనా స్వేచ్ఛపై ప్రసంగించారు. ఈసారి రాష్ట్రంలోని పరిస్థితులు, సమస్యలపై మాట్లాడనున్నారు. దీనిపై కమల్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రం ప్రస్తుతం అన్ని విధాలుగా పీకల్లోతు కష్టాల్లో ఉందని అందులో పేర్కొన్నారు. అందుకే ఈసారి వాటిని ప్రసంగ అంశాలుగా ఎంచుకున్నానని తెలిపారు. తాను హిందూ విరోధిని కానని కమల్‌హాసన్ పేర్కొన్నారు. తమిళనాడు ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఈ నెల 21వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆయన పర్యటించనున్నారు. దీనికి నాళై నమదే (రేపు మనదే) అనే పేరు పెట్టారు. అదే రోజున తన పార్టీ పేరును కూడా ప్రకటించనున్నారు. ఈ నేపథ్యంలో తమిళ వార పత్రికకు ఆయన రాసిన కాలమ్‌లో తాను హిందూ విరోధిని కానని తెలిపారు. అన్ని మతాలు తనకు సమానమని పేర్కొన్నారు. కొంత మందికి తాను కావాల్సిన వాడినని చెప్పారు. తనను చెడ్డగా చిత్రీకరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిపారు. తన ఇంట్లోనే చంద్రహాసన్, శృతిహాసన్‌లు అనే హిందూ భక్తులను పెట్టుకుని తాను ఎలా వారిని ద్వేషిస్తానని ఆయన పేర్కొన్నారు. గాంధీ, అంబేడ్కర్, పెరియార్ వంటి నాయకులను తన గురువులుగా భావించి ప్రయాణిస్తున్నానని వివరించారు. పర్యటనలో భాగంగా నిర్వహించబోయే సమావేశాలను చర్చా వేదికలుగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించామని ఆయన పేర్కొన్నారు.

గనిలో చిక్కుకున్న 900 మంది కూలీలు



ఫ్రీస్టేట్ ప్రావిన్స్: 900 మందికి పైగా కూలీలు ఓ బంగారం గనిలో చిక్కుకుపోయారు. విద్యుత్ లేకపోవడంతో 30 గంటల పాటు భూగర్భంలో విలవిల్లాడారు. అయితే అదృష్టవశాత్తు ఎలాంటి ప్రమాదం జరగకుండా సహాయ సిబ్బంది సాయంతో వారంతా బయటపడ్డారు. దక్షిణాఫ్రికాలోని ఫ్రీస్టేట్ ప్రావిన్స్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..ఫ్రీ స్టేట్ ప్రావిన్స్‌లోని థియునిస్సెన్ నగరంలో గల బీట్రీ బంగారం గనుల్లో బుధవారం 955 కూలీలు చిక్కుకుపోయారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గనుల నుంచి పైకి వచ్చే లిఫ్ట్‌లు పనిచేయలేదు. దీంతో వారంతా గనుల నుంచి బయటకు రాలేకపోయారు. అలా 30 గంటల పాటు వారు గనుల్లోనే ఉండిపోయారు. సమాచారమందుకున్న దక్షిణాఫ్రికా ఖనిజ వనరుల శాఖ వెంటనే సహాయకచర్యలు చేపట్టింది. గురువారం రాత్రి నుంచి శ్రమించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించింది. శుక్రవారం ఉదయం వరకూ సహాయక చర్యలు చేపట్టి అందరు కూలీలను సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. ఘటన గురించి తెలుసుకున్న కూలీల కుటుంబ సభ్యులు గనుల వద్దకు చేరి ఆందోళన చేపట్టారు. ఘటనపై బీట్రీ గనుల యాజమాన్యం స్పందించింది. కూలీల గురించి తెలియగానే సహాయక చర్యలు చేపట్టామని తెలిపింది. వారి కోసం ఎప్పటి కప్పుడు ఆహారం, నీరు కూడా పంపించినట్లు పేర్కొంది.

2019లో సినిమా చూపిస్తాం:శివసేన



ముంబై: మిత్రపక్షాలైన శివసేన-బీజేపీ మధ్య దూరం పెరిగింది. కమల దళంతో పొత్తు ఉండదని కుండ బద్దలు కొట్టిన తర్వాత... ఛాన్సొస్తే చాలు పవర్ పంచ్‌లు పేలుస్తోంది శివసేన. తాజాగా రాజస్థాన్ ఉప ఎన్నికల ఫలితాలపై ఆ పార్టీ ఎంపీ రావత్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గుజరాత్ ఎన్నికలు ట్రైలర్ లాంటివైతే... రాజస్థాన్ ఉప ఎన్నికలను ఇంటర్వెల్‌తో పోల్చారు. ఇక 2019 ఎన్నికల్లో మనం పూర్తి సినిమా చూడబోతున్నామన్నారు. బీజేపీకి ముందుంది ముసళ్ల పండగ అని చెప్పకనే చెప్పేశారు రావత్. పొత్తుపై కూడా రావత్ వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగుతామని చెప్పారు. బీజేపీతో కలిసి పోటీ చేసే ప్రసక్తే లేదన్నారు. ఒక్కసారి విల్లు ఎక్కుపెట్టి బాణం వదిలాక మళ్లీ అది వెనక్కు రాదన్నారు. బడ్జెట్‌పై స్పందించిన శివసేన ఎంపీ... పేపర్లపై మంచి విషయాలే ఉన్నాయన్నారు. క్షేత్రస్థాయిలో వాటి అమలు జరిగితేనే విజయవంతమైనట్టు భావించాలన్నారు. గుజరాత్‌లో ఎదురు దెబ్బ తగలడంతోనే బడ్జెట్‌లో గ్రామీణ ప్రాంతాలపై ఫోకస్ పెట్టారని అభిప్రాయపడ్డారు.

లాటరీ వీసా విధానం భయంకరం

- ప్రతిభ ఆధారిత వలసలకే మద్దతు : ట్రంప్
- భారత్-అమెరికా సంబంధాలు బలోపేతం: నిక్కీ హేలీ
- తీవ్రవాదులపై పాక్ చర్యలు తీసుకోవాల్సిందే
- మరోసారి స్పష్టం చేసిన అమెరికా

వాషింగ్టన్: ప్రతిభ ఆధారిత వలస విధానానికే తన మద్దతు ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వునరుద్ఘాటించారు. లాటరీ వీసా విధానాన్ని భయంకరమైనదిగా అభివర్ణించారు. వెస్ట్ వర్జీనియాలో హౌస్, సెనేట్ రిపబ్లికన్ మెంబర్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ట్రంప్ మరోసారి వలసవిధానంపై వ్యాఖ్యలు చేశారు. న్యాయమైన, అందరికీ సమాన అవకాశాలు కల్పించే వలస విధానాన్ని తాము కోరుకుంటున్నామని, అది అమెరికన్లకు రక్షణ కలిగించే విధంగా ఉండాలన్నారు. తమ దేశానికి వచ్చే వాళ్లు ప్రతిభ ఆధారంగా రావాలని కోరుకుంటున్నామని... అలాగే తమ దేశం, తమ ప్రజల పట్ల ప్రేమ, గౌరవం ఉండాలని అన్నారు. తమకు వీసా లాటరీ విధానం అస్సలు వద్దని, లాటరీ టికెట్ తీసుకున్నట్లు ఉండే విధానం తమకు అవసరం లేదని వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలకు రిపబ్లికన్ నేతల నుంచి మంచి స్పందన వచ్చింది. ట్రంప్ ప్రతిపాదిస్తున్న ప్రతిభ ఆధారిత వలస విధానంతో భారతీయ టెకీలకు లాభం చేకూరనుంది. డాకా చట్టానికి శాశ్వత పరిష్కారం చూపే వలస విధానాలకు పది మంది అమెరికన్లలో ఏడుగురు మద్దతిస్తారని ట్రంప్ పేర్కొన్నారు. సరైన పత్రాలు లేకుండా చిన్నపిల్లలుగా ఉన్నప్పుడు తల్లిదండ్రుల వెంట అమెరికాకు వలస వచ్చిన వారిని డ్రీమర్లుగా పిలుస్తున్నారు. వీరికి అమెరికాలో చదువుకునేందుకు, ఉద్యోగాలు చేసుకునేందుకు తాత్కాలిక హక్కులు కల్పించడం కోసం డిఫర్డ్ యాక్షన్ ఫర్ చైల్డ్ హుడ్ అరైవల్స్ (డాకా) చట్టం అమలులో ఉంది. వలసదారులు మాత్రమే డ్రీమర్లు కాదని, ఇక్కడ కూడా ఎంతో మంది డ్రీమర్లు ఉన్నారని, అమెరికా ఇక్కడి డ్రీమర్లను మర్చిపోకూదని ట్రంప్ చెప్పుకొచ్చారు. డెమోక్రాట్లు మన డ్రీమర్లకు సహకరించడం లేదని ఆరోపించారు. డాకా చట్టాన్ని కూడా కాపాడాలని అనుకుంటున్నామని ట్రంప్ వెల్లడించారు. కాగా భారత్‌తో అమెరికా సంబంధాలు బాగా పెరుగుతుండడాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చాలా ఇష్టపడుతున్నారని ఐరాసలో అమెరికా రాయబారి నిక్కీ హేలీ స్పష్టంచేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలకు ఆకాశమే హద్దు అని ఆమె వ్యాఖ్యానించారు. భారత్‌లో తీసుకొస్తున్న శక్తిమంతమైన ఆర్థిక, సంస్థాగత సంస్కరణల పట్ల ప్రధాని నరేంద్ర మోడీపై ప్రశంసలు కురిపించారు. అమెరికాలో భారత రాయబారి నవ్‌తేజ్ సింగ్ సర్నా తన నివాసంలో ఏర్పాటు చేసిన విందులో ఆమె పాల్గొన్నారు. కొందరు ప్రముఖ భారతీయ అమెరికన్లతో జరిగిన ఈ విందు సమావేశంలో హేలీ భారత్‌తో సత్సంబంధాల గురించి మాట్లాడారు. ఇరు ప్రజాస్వామ్య దేశాలకు చాలా విషయాల్లో ఒకేరకమైన విలువలున్నాయని.. ఇవి రెండు దేశాలు కలిసి పనిచేయడానికి సహకరిస్తున్నాయన్నారు. భారత మూలాలున్న నిక్కీ హేలీ.. ఈ విషయంలో గర్వపడతారని, అమెరికా రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్న హేలీ ఇండో అమెరికన్ సంబంధాలకు అధిక ప్రాధాన్యమిస్తారని భారత రాయబారి నవ్‌తేజ్ తెలిపారు. ట్రంప్ యంత్రాంగంలో నిక్కీ స్టార్ అని వ్యాఖ్యానించారు. తాను ట్రంప్ యంత్రాంగంలోకి అడుగుపెట్టగానే అమెరికా-భారత్‌ల మధ్య సంబంధాలు చాలా బలంగా ఉండాలని కోరుకున్నానని హేలీ వెల్లడించారు. విలువలు, పని విధానం, కార్పొరేట్ విధానంలో ఇరు దేశాలు ఒకే విధంగా ఆలోచిస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఈ కారణాలతో ఇరు దేశాల మధ్య స్నేహం మరింత పెరుగుతోందన్నారు. ఇరు దేశాల సత్సంబంధాలు పెరుగుతుండడం పట్ల ట్రంప్‌కు సంతోషంగా ఉందని చెప్పారు. అలాగే ట్రంప్-మోడీలది చాలా మంచి కాంబినేషన్ అని చెప్పుకొచ్చారు. పాకిస్తాన్‌లోని తీవ్రవాదులపై పాక్



ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తాము కోరుకుంటున్నట్లు అమెరికా స్పష్టం చేసింది. ఇటీవలే ఆఫ్ఘనిస్తాన్‌లో పర్యటించి వచ్చిన డిప్యూటీ విదేశాంగ మంత్రి జాన్ సుల్లివన్ మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో శాశ్వత శాంతి నెలకొనేందుకు పాకిస్తాన్ తన వంతు కృషి చేయాలని కూడా భావిస్తున్నట్లు తెలిపారు. ఆఫ్ఘన్ నాయకత్వంతో జరిపిన చర్చల్లో ఈ విషయాలు ప్రస్తావనకు వచ్చాయని ఇక్కడ విలేకర్లతో మాట్లాడుతూ చెప్పారు. ఆఫ్ఘనిస్తాన్‌లో హింసాకాండ పెచ్చరిల్లకుండా వుండాలంటే పాకిస్తాన్‌లో ఆశ్రయం పొందుతున్న తీవ్రవాదులపై చర్యలు తీసుకోవడం తప్పనిసరని అన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌తో తమ భాగస్వామ్యాన్ని పటిష్టపరుచుకునేందుకు అమెరికాకు గల నిబద్ధతను వునరుద్ఘాటించడానికి ఈ పర్యటన తమకు మంచి అవకాశాన్ని కల్పించిందని చెప్పారు. ఈ పర్యటన సందర్భంగా ఆఫ్ఘన్ ముఖ్య నాయకులందరితో ఆయన సమావేశాలు జరిపారు. తాలిబన్‌ను చర్చల వేదిక వద్దకు తీసుకురావడానికి ప్రభుత్వ పరంగా తాము చేస్తున్న కృషిని నాయకత్వం తమకు తెలియచేసిందని సుల్లివన్ చెప్పారు.

ఆఫ్ఘన్ శరణార్థులకు 60 రోజులే గడువు



ఇస్లామాబాద్ : ఆఫ్ఘన్ శరణార్థుల కాలపరిమితిని పాకిస్తాన్ ప్రభుత్వం 60రోజులకు పొడిగించింది. అయితే సిఫార్సు చేసిన దానికన్నా తక్కువ కాలాన్నే పొడిగించడంతో వేలాదిమంది శరణార్థులను హింసాకాండతో అట్టుడుకుతున్న ఆఫ్ఘన్‌కు తిప్పి పంపేందుకు పాక్ ప్రభుత్వం సమాయత్తమవుతుందనే భయాందోళనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం పాకిస్తాన్‌లో 25లక్షలమంది ఆఫ్ఘన్ శరణార్థులు నివసిస్తున్నారు. వీరిలో కొంతమంది అయితే 1979లో ఆఫ్ఘనిస్తాన్‌పై సోవియట్ యూనియన్ దాడి చేసినప్పటి వున్నవారు. వారికి రిజిస్ట్రేషన్ కార్డులు జారీ చేశారు. అంటే చట్టబద్ధమైన హోదా వచ్చినట్లే. అయితే ఇటీవల కాలంలో పాక్, ఆఫ్ఘన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొనడంతో ఆఫ్ఘన్ శరణార్థులను తిప్పి పంపేయాలనే ఆలోచన చేస్తోంది. ఈ పరిణామాల పట్ల ఆందోళనలు కూడా నెలకొన్నాయి. కొత్త ఏడాది ప్రారంభంలో తొలుత 30 రోజులే కాలపరిమితిని నిర్ణయించినప్పటికీ ఇప్పుడు దాన్ని 60రోజులకు పొడిగించారు. ఐదు నెలల పాటు కాలపరిమితిని పొడిగించాలని పాక్ విదేశాంగ శాఖ సిఫార్సు చేసినా కేబినెట్ దానితో ఏకీభవించలేదు.

ఫిడేల్ క్యాస్ట్రో పెద్ద కుమారుని ఆత్మహత్య

హవానా: క్యూబా దివంగత అధ్యక్షుడు, కమ్యూనిస్టు నేత ఫిడేల్ క్యాస్ట్రో పెద్ద కుమారుడు ఫిడేల్ క్యాస్ట్రో డియాజ్ బలార్ట్(68) ఆత్మహత్య చేసుకున్నారు. గత కొంతకాలంగా డిప్రెషన్‌తో బాధపడుతున్న డియాజ్ ఈ ఉదయం బలవన్మరణానికి పాల్పడినట్లు క్యూబా అధికారిక మీడియా గ్రాన్మా పేర్కొంది. డియాజ్‌ను స్థానికంగా ఫిడెలిటో అని పిలుస్తారు. ఈయన క్యాస్ట్రో మొదటి భార్య మిర్టా డియాజ్ బలార్ట్ కుమారుడు. 1949 సెప్టెంబరు 1న డియాజ్ జన్మించారు. అప్పటి సోవియట్ యూనియన్‌లో శాస్త్రవేత్తగా పనిచేశారు. న్యూక్లియార్ పవర్ ప్రోగ్రామ్‌ను అభివృద్ధి చేయడంలో కీలకంగా పనిచేశారు. ప్రస్తుతం క్యూబా ప్రభుత్వానికి శాస్త్ర సలహాదారుగా పనిచేస్తున్నారు. అంతేగాక.. క్యూబా అకాడమీ ఆఫ్ సైన్సెస్‌కు ఉపాధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. అయితే గత కొంతకాలంగా డియాజ్ డిప్రెషన్‌తో బాధపడుతున్నారు. దీంతో కొంతమంది వైద్యులు బృందం ఆయనకు కొన్ని నెలల నుంచి చికిత్స అందిస్తోంది.

ఇదే నా తొలి సవారీ-ఆరువేలు పెట్టి కొన్న బైక్ ఇది : ధోనీ



రాంఛీ : కాన్ఫెడరేట్ హెల్‌క్యాట్ ఎక్స్ 132 బైక్ ఖరీదు రూ.60లక్షలు.. హర్లే డేవిడ్‌సన్ ఫ్యాట్‌బోయ్ ధర రూ.18లక్షలు. ఫెరారీ కారు రూ.మూడుకోట్లు. క్రికెటర్ ధోనీ గ్యారేజీలో ఉన్న కొన్ని వాహనాలవి. ఇవిగాక మరో తొమ్మిది బైక్‌లు, ఎనిమిది కార్లూ ఉన్నాయ్. ఇంత ఖరీదైనవి ఉన్నా అన్నింటిలో ఏది ఇష్టం అంటే తను ఠక్కున చెప్పేది యమహా ఆర్.ఎక్స్. 100. 2003లో రోహిత్ అనే ఫ్రెండ్ దగ్గర కేవలం ఆరువేల రూపాయలు పెట్టి కొనుక్కున్నాడు. తర్వాత మరో ఇరవైవేలు పెట్టి తన అభిరుచులకు అనుగుణంగా మార్చుకున్నాడు లెండి! ఇది కొన్నాకే తన దశ తిరిగి ఇండియా-ఏ జట్టులో చోటు దక్కిందట. అప్పట్నుంచే ఈ బైక్‌ల సెంటిమెంట్ మొదలైంది. స్కూళ్లో ఉండగానే బైక్‌లపై షికార్లు చేసినా సొంతంగా కొనుక్కొని తొలిసారి సవారీ చేసింది మాత్రం తనెంతో మనసుపడ్డ యమహా ఆర్ఎక్స్ 100.

అప్పుడు వద్దన్న కోహ్లీనే రహానేను ప్రశంసిస్తున్నాడు



దర్బన్ : దక్షిణాఫ్రికాతో గురువారం జరిగిన తొలి వన్డేలో అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్న అజింక్య రహానెపై టీమిండియా సారథి విరాట్ కోహ్లీ ప్రశంసల జల్లు కురిపించాడు. అతనొక అగ్రగామి క్రికెటర్‌నని పేర్కొన్నాడు. డుప్లెసిస్ సేన నిర్దేశించిన 270 పరుగుల లక్ష్య ఛేదనలో కోహ్లీ వన్డేల్లో 33వ శతకం సాధించగా రహానె 79 పరుగులకు ఔటయ్యాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 189 పరుగుల విలువైన భాగస్వామ్యం నెలకొల్పి జట్టుకు భారీ విజయాన్ని అందించారు. మ్యాచ్ ముగిసిన తర్వాత అజింక్యను కోహ్లీ పొగిడాడు. "అజింక్య అగ్రగామి క్రికెటర్. ఈ పర్యటనలో ఫాస్ట్ బౌలింగ్ చాలా కీలకంగా నిలుస్తుందని మాకు తెలుసు. రహానె అద్భుతంగా ఆడాడు. పేసర్లను ధాటిగా ఎదుర్కొన్నాడు అని కోహ్లీ అన్నాడు. సీరీస్‌లో తొలి మ్యాచ్ చాలా ముఖ్యం. మూడో టెస్టులో విజయం సాధించిన ఊపును ఇక్కడా కొనసాగించాలని కోరుకున్నాం. అందుకే దక్షిణాఫ్రికాను ఇలాంటి పిచ్‌పై 269కి పరిమితం చేశాం. అందుకు చాలా సంతోషిస్తున్నా. భువి, బుమ్రాకు మేం మద్దతుగా నిలుస్తాం. టాప్ ఆర్డర్‌లో వికెట్లు తీయడం మాకెంతో అవసరం. ఇక మణికట్టు స్పిన్నర్లు యుజువేంద్ర చాహల్, కుల్‌దీప్ యాదవ్ చాలా బాగా బౌలింగ్ చేశారు. జట్టు కోసం బాగా ఆడుతున్నారు. దక్షిణాఫ్రికాలో ఆడడం వారికిదే తొలిసారి. ఊరించేలా బంతులు వేసి చక్కగా వికెట్లు తీస్తున్నారు అని కోహ్లీ అన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి రెండు టెస్టుల్లో అజింక్య రహానెకు తుది జట్టులో చోటివ్వని విరాట్ కోహ్లీ తీవ్ర విమర్శల పాలయ్యాడు. అతడిని తీసుకున్న చివరి టెస్టులో భారత్ విజయం సాధించింది. రహానె చాలా విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. ఇక స్వదేశంలో జరిగిన వన్డే సిరీసుల్లో అజింక్యను మూడో ఓపెనర్‌గా పరిగణించిన కోహ్లీ, రవిశాస్త్రి ఇప్పుడు రహానెను నాలుగో స్థానంలో కీలకమైన ఆటగాడని అన్నారు. ఈ నేపథ్యంలో ఆడిన తొలి వన్డేలోనే అదరొట్టిన రహానె అందరి ప్రశంసలు అందుకున్నాడు.

అభిమానులతో కోహ్లీ.. సరదాగా కాసేపు



దర్బన్ : భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ అభిమానులతో సరదాగా కాసేపు గడిపాడు. దక్షిణాఫ్రికాతో తొలి మ్యాచ్ అనంతరం కోహ్లీ అభిమానులకు ఆటోగ్రాఫ్‌లు ఇస్తూ కనిపించాడు. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. దర్బన్ వేదికగా భారత్-దక్షిణాఫ్రికా మధ్య గురువారం తొలి వన్డే జరిగిన విషయం తెలిసిందే.

కుర్రాళ్లు... కుమ్మేయండి





- విశ్వవిజేతలుగా నిలిచి స్వదేశానికి రావాలి
- ప్రారంభం నుంచీ ఎదురులేని ఆటతీరు
- ఫైనల్లోనూ మనోళ్లే ఫేవరైట్స్
- అండర్-19 ప్రపంచకప్ టోర్నీలో
- నేడు భారత్, ఆస్ట్రేలియా మధ్య ఫైనల్ పోరు
- ఉ.6 :30 గంటల నుంచి ప్రత్యక్ష ప్రచారం

జట్లు : భారత్ : పృథ్వీషా (సారథి), శుభ్‌మన్ గిల్, మన్‌జోత్ కార్లా, హిమాన్షు రాణా, అభిషేక్ వర్మ, రియాన్ పరాగ్, హర్విక్ దేశాయ్, శివమ్ మావి, కమలేశ్ నాగర్ కోటి, ఇషాన్ పోరెల్, అనుకుల్ రాయ్, శివ సింగ్, ఆర్యన్ జుయల్, అర్షదీప్ సింగ్, పంకజ్ యాదవ్
ఆస్ట్రేలియా : జేసన్ సంఘా (సారథి), విల్ సుథర్‌లాండ్, జేవియర్ బార్ట్‌లెట్, మ్యాక్స్ బ్రయంత్, జాక్ ఎడ్వర్డ్స్, జాక్ ఇవాన్స్, జరాడ్ ఫ్రీమ్యాన్, రేయాన్ హెడ్లీ, బక్సర్, నేథన్ మ్యాక్ స్వీనీ, జొనాథన్ మెర్లో, లాయిడ్ పోప్, పరమ్ ఉప్పల్, ఆస్టిన్ వా.

మౌంట్ మాంగన్యూ (న్యూజిలాండ్) : అండర్-19 క్రికెట్ ప్రపంచ కప్ టోర్నమెంట్ తుది సమరానికి వేళైంది. చరిత్ర పుస్తకాలను తిరగరాసేందుకు కోచ్ మిస్టర్ డిపెండబుల్ రాహుల్ ద్రవిడ్ విద్యార్థులు సిద్ధమయ్యారు. ఐసీసీ అండర్-19 వన్డే ప్రపంచకప్ ట్రోఫీని రికార్డు స్థాయిలో నాలుగోసారి అందుకోవాలని పృథ్వీషా నేతృత్వంలోని యువ భారత్ ఉవ్విళ్లూరుతోంది. ఫైనల్లో ఆస్ట్రేలియాను ఓడించి విశ్వవిజేతలుగా నిలవాలని గట్టి పట్టుదలతో ఉంది. టోర్నీలో వరుస విజయాలతో దూసుకెళ్లిన భారత్ అంతిమ సమరంలో గెలవాలని ఆకాంక్షిస్తోంది. మరోవైపు క్వార్టర్‌లో ఓటమి అంచుల దాకా వెళ్లి పుంజుకొని ఫైనల్‌కు దూసుకొచ్చిన ఆసీస్ టీమిండియాకు గట్టి పోటీ ఇచ్చేందుకు ప్రణాళికలు రచిస్తోంది. గ్రూప్ దశ మ్యాచ్‌లో పరస్పరం తలపడ్డ భారత్-ఆస్ట్రేలియా మ్యాచ్‌లో 100 పరుగుల తేడాతో తమను చిత్తు చేసిన భారత్ దెబ్బకు దెబ్బకొట్టాలని భావిస్తోంది. ఈరోజు (శనివారం) న్యూజిలాండ్‌లో మధ్యాహ్నం 1:30 గంటలకు మ్యాచ్ ఆరంభం కానుంది.. భారత్‌లో ఈ ఉదయం 6:30 గంటలకు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించవచ్చు. ఈ నేపథ్యంలో రెండు జట్ల మధ్య బలాబలాలను పరిశీలిస్తే...



పటిష్ఠంగా భారత్

బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ అన్ని విభాగాల్లో యువ భారత్ తిరుగులేని బలం తో ఉంది. జట్టు సారథి పృథ్వీషా భారత భవిష్యత్ స్టార్‌గా అవతరించేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఇంతకు ముందు ప్రపంచకప్‌లు గెలిచిన మహ్మద్ కైఫ్ (2000), విరాట్ కోహ్లీ (2008), ఉన్ముక్త్ చంద్ (2012) సరసన చేరాలని ఉవ్విళ్లూరుతున్నాడు. ఓపెనర్ మన్‌జోత్ కార్లతో కలిసి జట్టుకు శుభారంభాలు అందించాడు. ఇక వన్‌డౌన్‌లో వస్తున్న శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌లో సత్తా చాటుతున్నాడు. మిడిలార్డర్ కూడా బలంగానే ఉంది. బౌలింగ్‌లో కమలేశ్ నాగర్ కోటి, శివమ్ మావి 140-150 కిలోమీటర్ల వేగంతో బంతులు విసురు తున్నారు. ఆసీస్ స్పిన్‌కు ఇబ్బంది పడుతున్న తరుణంలో స్పిన్నర్లు అభిషేక్ శర్మ, అనుకుల్ రాయ్ కీలకం అవుతారు. మరోవైపు ఆసీస్ సైతం తుదిపోరుకు ఆత్మవిశ్వాసంతోనే సిద్ధమయింది.

శుభమన్ గిల్ స లాయిడ్ పోప్

ఫైనల్ పోరులో ఇద్దరు ఆటగాళ్లపై అందరి దృష్టి ఉంది. టీమిండియా తరఫున అత్యద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన వారిలో శుభ్‌మన్ గిల్ ఒకరు. అండర్-19 ప్రపంచకప్‌లో 170 సగటుతో విజృంభించాడు అతడు. నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 113.28 స్ట్రైక్‌రేట్‌తో 341 పరుగులు చేశాడు. టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రెండు మ్యాచుల్లో అతడు నాటౌట్‌గానే నిలవడం గమనార్హం. ఇక పాక్‌పై ఒకవైపు వికెట్లు పడుతున్నా 94 బంతుల్లోనే 102 పరుగులతో అజేయంగా నిలిచి తనకు తానే సాటి అని నిరూపించుకున్నాడు. మిగతా మ్యాచుల్లో 63, 90, 86తో నిలిచాడు. ఆస్ట్రేలియా జట్టులో లెగ్‌స్పిన్నర్ లాయిడ్ పోప్ ఆట ఆసక్తికరం. ఇంగ్లాండ్‌తో క్వార్టర్‌లో ఆసీస్ 127 పరుగులకే పరిమితమైంది. అయితే బౌలింగ్‌లో పోప్ 35 పరుగులిచ్చి 8 వికెట్లు తీసి ఇంగ్లాండ్‌ను 96కు కుప్పకూల్చాడు. టోర్నీలో ఇప్పటి వరకు 11 వికెట్లు తీశాడు. తుదిపోరులో ఇతడి ఆట కీలకం కానుంది.

ఒకరిని మించిన మరొకరు సమవుజ్జీలు

అండర్-19 ప్రపంచకప్‌లో భారత్, ఆస్ట్రేలియాలు దాదాపు సమవుజ్జీలు! కాస్త భారత్‌దే పైచేయి అనుకోండి! ఈ రెండు జట్లు తలో మూడు సార్లు ప్రపంచకప్‌ను సొంతం చేసుకున్నాయి. 1988, 2002, 2010లో ఆసీస్ విశ్వవిజేతగా ఆవిర్భవించింది. స్టువర్ట్ లా, జార్జ్ బెయిలీ, షాన్ మార్ష్ వంటి ఆటగాళ్లు ఆయా టోర్నీల్లో ఆడారు. భారత్ 2000, 2008, 2012లో టైటిళ్లు ఎగరేసుకుపోయింది. యువరాజ్ సింగ్, శిఖర్ ధావన్, విరాట్ కోహ్లీ ఆ తర్వాత ప్రపంచ క్రికెట్‌లో తమదైన ముద్రవేశారు. 2016లో వెస్టిండీస్ చేతితో త్రుటిలో ఓడిపోయింది కానీ లేదంటే టీమిండియా అప్పుడే నాలుగోసారి విజేతగా నిలిచేది.

భారత్‌దే పైచేయి

ఇప్పటికైతే ఆస్ట్రేలియాపై భారత్‌దే పైచేయిగా ఉంది. ప్రస్తుత ప్రపంచకప్ గ్రూప్-బి తొలి పోరులో ఆస్ట్రేలియాను 100 పరుగుల తేడాతో చిత్తుచేసింది టీమిండియా. సారథి పృథ్వీషా (94), మన్‌జోత్ (86), శుభ్‌మన్ గిల్ (63) విజృంభణతో 328/7 పరుగులు చేసింది. ఆ తర్వాత శుభం మావి, నాగర్ కోటి తలో మూడు వికెట్లతో చెలరేగడం తో ఆసీస్ 228కి కుప్పకూలింది. ఈ రెండు జట్లు 2012 ప్రపంచకప్ ఫైనల్లోనూ తలపడగా 6 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. మ్యాచ్ జరిగే మౌంట్ మాంగన్యూలో వాతావరణం చాలా బాగుందని తెలిసింది. వర్షం పడే అవకాశాలు లేవు.

మా స్పిన్నర్లే గెలిపిస్తారు : కెప్టెన్ పృథ్వీ

అండర్-19 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాతో తుదిపోరులో ఫామ్‌లో ఉన్న పేసర్లే భారత్‌ను గెలిపిస్తారని సారథి పృథ్వీషా అన్నాడు. రాహుల్ ద్రవిడ్ శిక్షణలో రాటుదేలిన యువ భారత్ మూడుసార్లు ఛాంపియన్ ఆసీస్‌తో శనివారం తలపడనుంది. నాలుగో సారి విజేతగా నిలిచి రికార్డు పుస్తకాలను తిరగరాయలన్న సంకల్పంతో ఉంది. ఈ సందర్భంగా పృథ్వీషా మీడియాతో మాట్లాడాడు. జట్టుకు అవసరమైనప్పుడల్లా పేసర్లు గొప్పగా రాణించారు. నేనెప్పుడు అడిగినా, బౌలింగ్ చేసేందుకు సిద్ధంగా ఉంటారు. వారి కచ్చితత్వం, ఆత్మవిశ్వాసం, ఫిట్‌నెస్ అద్భుతం. మైదానంలో కమలేశ్ నాగర్ కోటి, ఇషాన్ పోరెల్, శివమ్ మావి వైఖరి బాగుంటుంది. ఫాస్ట్ బౌలర్లు మంచి ప్రదర్శన చేస్తే మా జట్టు ఆధిపత్యం చెలాయిస్తుంది అని షా అన్నాడు. టీమిండియా బ్యాటింగ్ గురించి పెద్దగా ఇబ్బంది లేదని పేర్కొన్నాడు. మాకు ఒక మంచి భాగస్వామ్యం దొరికినా చాలు స్కోరు 250-300కు తీసుకెళ్లగలమన్న ఆత్మవిశ్వాసం ఉంది. ఆస్ట్రేలియాపై మా తొలి మ్యాచ్ చూసినా మీకు అదే తెలుస్తుంది. మేం వికెట్లు నష్టపోయినా ప్రత్యర్థి ముందు మంచి లక్ష్యాన్నే ఉంచాం. మిడిలార్డర్ సైతం ఇన్నింగ్స్‌ను చక్కగానే నడిపించింది. ఆస్ట్రేలియాతో మ్యాచ్ అంటే సవాలే. అది కఠినమైన జట్టు. వారిప్పుడు బాగున్నారు. అయినా, మేం మా వ్యూహాలు, ప్రాథమిక అంశాలతోనే రంగంలోకి దిగుతాం. ఇప్పటి వరకు నేనైతే చక్కగానే రాణించాను అని పృథ్వీషా అన్నాడు. భారత్‌పై తొలి మ్యాచ్‌లో 100 పరుగులు తేడాతో ఓడిపోయినా అది తమపై ప్రభావం చూపలేదని ఆసీస్ సారథి సంఘా పేర్కొన్నాడు. బాగా ఆడితే టీమిండియాను ఓడించగలమని వెల్లడించాడు.



ఫోన్లు ఆపేయండి : ద్రవిడ్

భారత యువ క్రికెటర్లకు కోచ్ రాహుల్ ద్రవిడ్ కొన్ని కఠినమైన నిబంధనలు పెట్టాడు. అందులో ప్రధానంగా ఆటగాళ్లు తమ ఫోన్లను స్విచ్ఛాఫ్ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశాడు. ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్న ద్రవిడ్... "ఇదంతా వారి కోసమే. ఎందుకంటే నేడు ఐసీసీ అండర్-19 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఫైనల్లో భారత్-ఆస్ట్రేలియా తలపడనున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆటగాళ్ల ఏకాగ్రత దెబ్బతినకుండా ఉండేందుకే ఆటగాళ్లకు ఈ రకమైన ఆదేశా లు జారీ చేశాం"అని అన్నాడు. ద్రవిడ్ ఇలా ఆటగాళ్లకు ఆదేశాలు జారీ చేయ డం ఇదేం తొలిసారి కాదు. మొన్నటికి మొన్న ఐపీఎల్ వేలం సమయంలోనూ వారికి క్లాస్ పీకిన సంగతి తెలిసిందే. "ఐపీఎల్ కోసం వేలం ఏటా నిర్వహిస్తారు. అండర్-19 ప్రపంచకప్‌లో ఆడే అవకాశం మాత్రం రెండేళ్లకు ఒకసారి మాత్రమే వస్తుంది. కాబట్టి ముందుగా ఆటపై దృష్టి పెట్టండి" అని ద్రవిడ్ ఆటగాళ్లను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశాడు. ఆటగాళ్లు ఫోన్లు వాడుతూ ఉంటే వారి ఏకాగ్రత దెబ్బతింటుందని, ఒత్తిడికి గురవుతారని భావించే ద్రవిడ్ ఇలాంటి నిర్ణయం తీసుకున్నాడని పలువురు హర్షం వ్యక్తం చేశారు. పాక్‌తో సెమీఫైనల్ అనంతరం మా కుమారుడు శివమ్ మావితో మాట్లాడదామని ప్రయత్నించాము. కానీ, ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. గత ఆదివారం చివరి సారిగా శివమ్‌తో మాట్లాడాను. ఫోన్లు వాడొద్దని ద్రవిడ్ ఆదేశాలు జారీ చేసినట్టు అప్పుడే శివమ్ మాతో చెప్పాడు అని శివమ్ తండ్రి పంకజ్ మావి తెలిపారు.

రోహిత్ పక్కన నన్ను చూస్తే అసూయగా ఉందా



దర్బన్ : భారత వన్డే క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ రోహిత్ శర్మ, అతని భార్య రితికా, చాహల్ మధ్య ఇన్‌స్టాగ్రాం వేదికగా జరిగిన చర్చ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ కోసం ప్రస్తుతం కోహ్లీ సారథ్యంలోని భారత జట్టు సఫారీ గడ్డపై పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. ఆతిథ్య దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ కోసం భారత జట్టు దక్షిణాఫ్రికా వచ్చినప్పుడు కోహ్లీ, రోహిత్ శర్మ, శిఖర్ ధావన్, షమి, భువనేశ్వర్, అశ్విన్, ఉమేశ్ యాదవ్‌తో పాటు వారి సతీమణులు వచ్చారు. కొద్ది రోజుల తర్వాత వారు తిరిగి భారత్ వెళ్లిపోయారు. దక్షిణాఫ్రికాతో తొలి వన్డేకు ముందు రోహిత్ శర్మ ఒక ఫొటోను తన ఇన్‌స్టాగ్రాం ద్వారా పంచుకున్నాడు. సాధన అనంతరం సేద తీరుతున్నాం. పక్కనే చాహల్, శార్దూల్ ఠాకూర్ ఉన్నారు అని పేర్కొన్నాడు. దీనికి చాహల్ వదినా (రితికా).. రోహిత్ పక్కన నన్ను చూసి అసూయగా ఫీల వుతున్నావా అని కామెంట్ పెట్టాడు. వెంటనే రితిక హ హ హ..చాహల్.. నువ్వు నా మైండ్‌ను బాగా చదివావు అని బదులిచ్చింది. అక్కడితో ఊరుకోని చాహల్.. రితికను ఆటపట్టించేందుకు వదినా.. ఒక నెల రోజుల పాటు అన్నకు నేనే తోడుగా ఉంటాను అని పేర్కొన్నాడు. చాహల్-రితిక మధ్య జరిగిన ఈ సరదా సంభాషణ నెటిజన్లను కోహ్లీ...

జట్టుకు దూకుడు నేర్పాడు



ముంబయి : టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ భారత జట్టుకు దూకుడు నేర్పాడని ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైక్ బ్రెయర్లీ అన్నాడు. కోహ్లీ తన జట్టులో ఆత్మవిశ్వాసాన్ని నింపాడని, గెలుపుపై కసి పెంచాడని మైక్ కొనియాడాడు. "నేను విరాట్‌కు దరిదాపుల్లో కూడా లేను. కానీ అతని ఆటను ఆరాధిస్తున్నా. అతను జట్టులో ఆత్మవిశ్వాసాన్ని నింపడంతో పాటు దూకుడునూ నేర్పాడు. అతనెప్పుడూ అప్రమత్తంగా ఉంటాడు. కోహ్లీ తెలివైన బ్యాట్స్‌మన్. ప్రపంచంలో ఎక్కడైనా అతను పరుగులు చేయగలడు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొనే సత్తా కోహ్లీకుంది. కోహ్లీ జట్టుకు దూకుడు నేర్పాడు" అని మైక్ అన్నాడు. దక్షిణాఫ్రికాతో ముగిసిన మూడు మ్యాచ్‌ల టెస్టు సీరీస్‌లో పాల్గొన్న భారత జట్టులో మార్పులు చేసి విమర్శల పాలైన కోహ్లీని మైక్ వెనకేసుకొచ్చాడు.



ధోనీ వల్లే అలా బౌలింగ్ చేయగలిగా

దర్బన్ : భారత క్రికెట్ జట్టు సారథిగా విరాట్ కోహ్లీ ఉన్నప్పటికీ తెర వెనుక ఉండి అంతా తానై జట్టును ముందుకు నడిపించేది మాత్రం మహేంద్ర సింగ్ ధోనీ అని అందరికీ తెలిసిందే. తాజాగా ఇది మరోసారి రుజువైంది. దర్బన్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డేలో చైనామెన్ బౌలర్ కుల్‌దీప్ యాదవ్ ఎంతో పొదువుగా బౌలింగ్ వేశాడు. 10 ఓవర్లలో మూడు కీలక వికెట్లు తీసి సఫారీ జట్టు నడ్డి విరిచాడు. మ్యాచ్ అనంతరం కుల్‌దీప్ మాట్లాడుతూ.మొదటిసారి దక్షిణాఫ్రికా గడ్డపై ఆడేందుకు వచ్చిన నేను చాలా ఆందోళనకు గురయ్యా. ఇక్కడ బౌలింగ్ ఎలా చేయాలన్న దానిపై నాకు ఏమాత్రం అవగాహన లేదు. అలాంటి సమయంలో నేను మహేంద్ర సింగ్ ధోనీని ఆశ్రయించి నా పరిస్థితి వివరించాను. ఎలా బౌలింగ్ చెయ్యాలో చెప్పమని అడిగా. నువ్వు ఎలా బౌలింగ్ చేస్తావో అలాగే చెయ్యి అని సున్నితంగా చెప్పాడు. దీంతో నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. మ్యాచ్‌లో వికెట్ల వెనుక నుంచి ధోనీ ఎప్పటికప్పుడు సలహాలు ఇస్తూనే ఉన్నాడు. అవి నాకు ఎంతో ఉపయోగపడ్డాయి అని కుల్‌దీప్ తెలిపాడు. ప్రస్తుతం మా జట్టులో ఇద్దరు దిగ్గజాలు ఉన్నారు. వారే కోహ్లీ, ధోనీ. ఒకరు ప్రస్తుతం జట్టును నడిపిస్తున్నారు. మరొకరు ఇప్పటికే జట్టును విజయవంతంగా నడిపించిన వారు. ధోనీ ఇప్పటికే చాలా క్రికెట్ ఆడాడు. బ్యాట్స్‌మెన్ మైండ్‌ను చదివేయగలడు. అందుకే ధోనీ ఎప్పటికప్పుడు మాకు పరిస్థితిని వివరం చి సలహాలు ఇస్తూ ఉంటాడు. దీంతో మాకు బౌలింగ్ వేయడం సులువు అవుతోం ది. జట్టులో చాలా మంది యువకులమే ఉన్నాం. మాకు ఇప్పుడే ధోనీకి ఉన్న అను భవం రాదు అని కోహ్లీ, ధోనీపై కుల్‌దీప్ ప్రశంసల వర్షం కురిపించాడు.

సుందర్‌కు సన్మానం



చెన్నై : టీమిండియా యువ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను మద్రాస్ చెన్నపట్న రోటరీ క్లబ్ యంగ్ అచీవర్ పురస్కారంతో సత్కరించింది. గతేడాది డిసెంబర్‌లో సుందర్ టీమిండియా తరఫున టీ20ల్లో అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. ఇండియన్ ప్రీమియర్ లీగ్ తాజా వేలంలో అతడిని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రూ.3.2 కోట్లకు కొనుగోలు చేసింది. పురస్కారం గ్రహించిన సందర్భంగా సుందర్ భావోద్వేగ పూరితంగా మాట్లాడాడు. తన కెరీర్‌లో సాయం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశాడు. నా చుట్టూ ఉన్నవాళ్లంతా గొప్పవారు. వారెప్పుడూ నేను ఎదగాలనే కోరుకున్నారు. నా జీవితంలోని ప్రతి దశలో నాకు మద్దతుగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. నేను ఎదుగుతున్న క్రమంలో అమిర్ మహల్ మైదానంలో నేను సాధన చేసుకునేందుకు అనుమతి ఇచ్చిన మహ్మద్ అసిఫ్ అలీ (ఆర్కాట్ సంస్థానం రాజకుమారుడు)కి నేనెంతో రుణపడి ఉన్నాను. నా కోసం ఆయన మౌలిక సదుపాయాలు కల్పించారు అని సుందర్ అన్నాడు. టీమిండియా మాజీ స్పిన్నర్ ఎం.వెంకటరమణకు సుందర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన తనకెంతో మద్దతుగా నిలిచారని, విలువైన సలహాలు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాషింగ్టన్ సుందర్‌కు అసలైన పరీక్ష ముున్ముందు మొదలవుతుందని వెంకట రమణ అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·